కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 19 నవంబర్ 2023 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 28
| పేజీలు 10+12 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం



# కర్ణాటక కష్టాలు

పొరుగు రాష్ట్ర కరెంటు గాథలు

## కర్ణాటకలో కాంగ్రెస్‌కి రైతుల షాక్.. విద్యుత్ కోతలపై మొసలితో నిరసన

అక్టోబర్ 21, 2023. తెలుగు న్యూస్ 18

## రైతులకు, ప్రజలకు సినిమా కష్టాలు, కరెంట్ కోతలపై డీకే వేదాంతం, కరువును ఆపలేరు !

అక్టోబర్ 12, 2023. వన్ ఇండియా తెలుగు



## కర్ణాటక రైతుల కరెంట్ కష్టాలు.. కాంగ్రెస్ ను నమ్మొద్దు !

నవంబర్ 02, 2023. న్యూస్ లైన్

కర్ణాటకలో కరెంట్ కష్టాలు కొనసాగుతూనే ఉన్నాయి. అధికారంలో వస్తే 7 గంటల కరెంట్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రోజుకు 4 గంటల నుంచి 5 గంటలు మాత్రమే ఇస్తోందని కర్ణాటక రైతులు ఆందోళన బాటపట్టారు.

## ఉచిత హామీ అమలు .. పదే పదే పవర్ కట్.. పోలీస్ స్టేషన్‌లో ఫోన్ టార్చ్‌తో పనులు

నవంబర్ 07, 2023. టీవీ 9

పోలీస్ స్టేషన్ లో కూడా పవర్ కట్ తో డ్యూటీ చేస్తున్న పోలీసు సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. అంతేకాదు పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన బాధితులు కూడా సెల్ ఫోన్ లోని లైట్ వేసి ఫిర్యాదు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ ఘటన కర్ణాటకలోని విజయపూర్ పోలీస్ స్టేషన్ లో చోటు చేసుకుంది.

## విద్యుత్ కోతలపై రైతన్నల నిరసన

అక్టోబర్ 21, 2023. 10 టీవీ న్యూస్



## కరెంట్ ఇవ్వలేదని మొసలిని తీసుకొచ్చి కరెంట్ ఆఫీసులో వదిలిన రైతులు

అక్టోబర్ 21, 2023. 10 టీవీ

విద్యుత్ కోతలను నిరసిస్తూ రైతులు వినూత్నంగా తమ నిరసనలను వ్యక్తంచేశారు. రైతులు ట్రాక్టర్ పై ఓ మొసలిని తీసుకొచ్చి సబ్ స్టేషన్ లో వదిలారు. కర్ణాటకలో కరెంట్ కోతలు తీవ్రమయ్యాయి. దీంతో రైతులంతా అల్లాడిపోతున్నారు. పంటలు ఎండిపో... ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ ఇవ్వాలని ఆందోళన చేపట్టారు. కరెంట్ కోతలను నిరసిస్తూ రైతులు ధర్నా నిర్వహించారు. ...

## ఆలోచించి ఓటు వేద్దాం. వెలుగులలో జీవిద్దాం.


## కర్ణాటకలో చీకట్లు... కరెంట్ లేక అవస్థలు పడుతున్న జనాలు

నవంబర్ 04, 2023. ఆర్ టీవీ న్యూస్ నెట్ వర్క్

అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఉచితంగా 5గంటలు కరెంట్ ఇస్తామని కర్ణాటకలో కాంగ్రెస్ ప్రచారం చేసింది. దీంతో పాటూ 5 గ్యారంటీలు అంటూ ఊదరగొట్టింది. మరి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ అవన్నీ నెరవేరుస్తోందా అంటే...మాకేమీ కనిపించడం లేదని ఏక కంఠంతో చెబుతున్నారు కర్ణాటక ప్రజలు. కరెంట్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు.

## బెంగళూరులో ఈ మూడు రోజులు కరంటు కట్

సెప్టెంబర్ 19, 2023. హిందూస్తాన్ టైమ్స్ తెలుగు





## కాంగ్రెస్ సర్కార్ పై రైతన్నల కన్నెర్ర

అక్టోబర్ 21, 2023. తెలుగు ఇజం

కర్ణాటక – ఆరు గ్యారెంటీల పేరుతో రాష్ట్రంలో కొలువు తీరింది కాంగ్రెస్ పార్టీ. వీటిని అమలు చేసేందుకు నానా తంటాలు పడుతున్నారు సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్. ఉచితంగా కరెంట్ ఇస్తామన్నారు. నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. తీరా చూస్తే కరెంట్ కోతలు విధిస్తుండడంతో సాధారణ వినియోగదారులతో పాటు రైతులు సైతం రోడ్డెక్కారు. ఆందోళనలు, నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు కొనసాగిస్తున్నారు.

కారు గుర్తుకే ఓటేద్దాం
తెలంగాణని గెలిపిద్దాం

భారత రాష్ట్ర సమితి



## జగన్‌ది పేదల ప్రభుత్వం : ఎంపి విజయసాయిరెడ్డి

విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రతి పేదవాడు ఇది మా ప్రభుత్వమని చెప్పుకునే విధంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతోందని రాజ్యసభ సభ్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయిరెడ్డి అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములపై పేదలకు సర్వహక్కులను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీ పదాలకు అర్థం చెబుతూ 34 లక్షల ఎకరాలకు పైగా పేదలకు హక్కులను కల్పిస్తున్నారని చెప్పారు.
ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం కాకుండా చర్యలు : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) గ్రాఫిక్స్ దుర్వినియోగం ద్వారా దేశంలోని కొంతమంది ప్రముఖ వ్యక్తులు టార్గెట్ అవుతున్నారని అన్నారు.
కేంద్ర ప్రభుత్వం వెంటనే దీనిపై దృష్టి సారించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దుర్వినియోగం కారణంగా దేశంలోని భద్రతా సంస్థల ముందు కొత్త సవాళ్లు తలెత్తాయనడంలో సందేహం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సవాళ్లను ఎదుర్కోవాలంటే మనం సిద్ధంగా ఉండాలన్నారు. ఏఐ ఆధునిక గ్రాఫిక్ టెక్నాలజీలను తప్పుగా, చట్టవిరుద్ధంగా ఉపయోగించడం ద్వారా అనైతిక నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడుతూనే ఉంటారని ఆందోళన వ్యక్తం చేశారు.

# ఫుడ్ డెలివరీలా మద్యం డోర్ డెలివరీ

**● జగన్ 30 శాతం హామీలు కూడా నెరవేర్చలేదు ● మద్య నిషేధం హామీ నవరత్నాల్లో ఒక రత్నమని ప్రజల్ని నమ్మించారు ● కల్తీ మద్యం తాగి రాష్ట్రంలో గత నాలుగేళ్లలో 34 వేల మంది మృతి ● టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు**




గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : మద్యపాన నిషేధం చేస్తానన్న సీఎం జగన్ ఊరూ వాడా నాసిరకం లిక్కర్ తెచ్చి ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. బ్లాక్‌లో సినిమా టికెట్లు అమ్మిన మాదిరి వైసీపీ నేతలు నాసిరకం మద్యాన్ని అమ్ముతున్నారని దుయ్యబట్టారు. మంగళగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అచ్చెన్న మాట్లాడారు. ఫుడ్ డోర్ డెలివరీ చేసినట్లు మద్యం డోర్ డెలివరీ చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం తయారీ నుంచి అమ్మకం వరకూ మొత్తం సీఎం జగనే చేయిస్తున్నారని అచ్చెన్న విమర్శించారు. కల్తీ మద్యం తాగి రాష్ట్రంలో గత నాలుగేళ్లలో 34 వేల మంది చనిపోయారన్నారు. మద్యం ద్వారా ప్రభుత్వ అధికారిక ఆదాయం రూ.1.14 లక్షల కోట్లయితే అనధికారికంగా సీఎం జగన్‌కు రూ.లక్ష కోట్ల సొంత ఆదాయం వచ్చిందని అచ్చెన్న ఆక్షేపించారు. ధరలు పెంచితే మద్యం తాగేవారు తగ్గుతారన్నది ఓ పిచ్చి వాదన అని మండిపడ్డారు. వైసీపీ పాలనలో ఏటా మద్యం ధరలు పెరిగాయే కానీ ఎక్కడా తగ్గలేదన్నారు. మేనిఫెస్టోలో కనీసం 30 శాతం హామీలు కూడా నెరవేర్చకుండా 99 శాతం హామీలు అమలు చేశామని జగన్ చెప్పడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

***కల్తీ మద్యానికి వారే ఎక్కువగా బలి :*** మేనిఫెస్టో బైబిల్ అన్నాడు, మేనిఫెస్టో ఖురాన్ అన్నాడు. మద్యనిషేధ హామీని తుంగలో తొక్కాడు. నవరత్నాల్లో ఒక రత్నమని ప్రజల్ని నమ్మించి ఆ రత్నం ద్వారానే నాలుగేళ్లలో తన ఖజానాకు లక్ష కోట్లు తరలించాడంటూ సీఎం జగన్ పై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏపీలో మరోసారి మద్యం ధరలు పెంచిన నేపథ్యంలో అచ్చెన్నాయుడు మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. అధికారంలోకి వచ్చాక జగన్ 30 శాతం హామీలు కూడా నెరవేర్చలేదని అచ్చెన్నాయుడు విమర్శించారు. నవరత్నాల్లో ఒకటన్న మద్యనిషేధ హామీని జగన్ రెడ్డి రాయిగా మార్చి మహిళల జీవితాలపైకి విసిరాడని మండిపడ్డారు. మద్య నిషేధంలో భాగంగా జగన్ మద్యం ధరలు పెంచడంలేదు. తన దోపిడీ కోసం పెంచుతున్నాడని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో మద్య నిషేధం జరిగితే 2020-21తో పోలిస్తే మద్యం అమ్మకాలు ఎందుకు పెరిగాయో జగన్ చెప్పాలని నిలదీశారు. చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో మద్యం అమ్మకాలపై రూ.50 వేల కోట్లు వస్తే జగన్ నాలుగేళ్ల పాలనలో రూ.2.10 లక్షల కోట్లు వచ్చాయని వివరించారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మద్యంపై వచ్చే ఆదాయాన్ని 15 ఏళ్లు తాకట్టు పెట్టి రూ.30 వేల కోట్లు అప్పు తెచ్చిన అసమర్థుడు జగన్ రెడ్డి అని అచ్చెన్నాయుడు విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న మద్యం తయారీ, సరఫరా, విక్రయాలు అన్నింటికీ కర్త కర్మ క్రియ జగన్ రెడ్డేనని అన్నారు. తన పార్టీ వారితో నాసిరకం మద్యం తయారు చేయిస్తూ, దాన్నే అధిక ధరకు అమ్ముతూ, నాలుగేళ్లలో 35 వేల మంది పేదల ప్రాణాలు తీశాడని మండిపడ్డారు. రాష్ట్రంలో 35 లక్షలకు పైగా మందుబాబులు జగన్ కల్తీమద్యం దెబ్బతో వివిధ అనారోగ్య సమస్యలతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని వెల్లడించారు.

***జగన్ రెడ్డి తన ఖజానా నింపుకుంటున్నారు :*** జగన్ నోరు పెద్ద అబద్ధాల పుట్ట. నోరు తెరిస్తే జగన్ రెడ్డి నా ఎస్సీ... నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలు అంటారు. తన కల్తీ మద్యానికి వారినే ఎక్కువగా బలిచేస్తున్నాడు. జగన్ రెడ్డి కల్తీ మద్యానికి ఎక్కువగా బలైపోతున్న వారిలో దళితులే ముందు వరుసలో ఉన్నారు. నిత్యం రెక్కల కష్టం చేయడం, వచ్చిన అరకొర సొమ్ములో తమ కష్టం తాలూకు బాధను మర్చిపోవడానికి మద్యం సేవించడం అనేది అందరూ చేసేదే. అలా రెక్కాడితే గానీ డొక్కాడని 35 వేల మందిని తన నాలుగేళ్ల పాలనలో జగన్ రెడ్డి కల్తీ మద్యంతో బలి తీసుకున్నాడు. జగన్ రాష్ట్రంలో అమ్ముతున్న మద్యం విషం కంటే ప్రమాదకరమైందని ఇప్పటికే తేలింది. టీడీపీ నేతలు గతంలో పరిశోధనశాలల్లో పరీక్షించి మరీ జే బ్రాండ్ మద్యంలోని హానికారక రసాయనాల గుట్టుమట్లను ప్రజల ముందు ఉంచారు. అలాంటి మద్యం అమ్ముతూ పేదల జీవితాలు తన ధనదాహానికి బలిచేస్తూ జగన్ రెడ్డి తన ఖజానా నింపుకుంటున్నారని తీవ్ర విమర్శలు చేశారు. టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే జగన్ రెడ్డి నాలుగేళ్లలో సాగించిన మద్యం దోపిడీపై న్యాయవిచారణ జరిపిస్తుంది. కల్తీమద్యం అమ్మకాలు నిషేధించి నాణ్యమైన మద్యం తక్కువ ధరకు లభించేలా చూస్తామని స్పష్టం చేశారు. గతంలో జగన్ మద్య నిషేధం అంశంపై చేసిన ప్రసంగాలను అచ్చెన్నాయుడు ఈ మీడియా సమావేశంలో ప్రదర్శించారు.

## మచిలీపట్నం హిందూ కళాశాలకు నిధులు విడుదల చేయాలి



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎంతో ఉదారత...మరెంతో సదాశయంతో ఆవిర్భవించిన మచిలీపట్నం హిందూ కళాశాల దైన్య స్థితిని చూశాక తీవ్రమైన ఆవేదన కలుగుతోందని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అన్నారు. బ్రిటిష్ విద్యతో భారతీయత కనుమరుగైపోతుందన్న ఆందోళనతో దేశ భక్తులు కొందరు కలిసి 1856లో స్థాపించిన ఈ విద్యా పీఠం నేడు వైసీపీ పాలకుల నిర్లక్ష్యానికి మసకబారిపోతోంది. చివరకు అధ్యాపకులు, సిబ్బందికి నెలనెలా జీతాలు ఇవ్వలేని దయనీయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. ఎయిడెడ్ కళాశాలగా రూపాంతరం చెందిన ఈ సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి నిధులు రావాల్సి ఉంది. అయితే నిధులు రావడం ఆగిపోగా, రూ.2 కోట్లకు బకాయిలు చేరుకున్నాయి. జీతాలు లేక అల్లాడిపోతున్న సిబ్బంది చివరకు చేసేది లేక కోర్టు మెట్లు ఎక్కారని తెలిసింది. గత్యంతరం లేని పరిస్థితిలో భవిష్యత్తు అవసరాలకు పనికి వస్తాయని ఏర్పాటు చేసుకున్న భూములను తెగనమ్ముకొవడానికి యాజమాన్యం సిద్ధపడాల్సి వచ్చింది. కళాశాల పేరు మీద 14 ఎకరాల భూమి ఉంది. భవిష్యత్తులో మరెన్నో విద్యాసంస్థల ఏర్పాటుకు ఈ స్థలాన్ని రిజర్వు చేసి.. కళాశాల కమిటీ యాజమాన్యం ఉంచింది. అయితే సిబ్బంది జీతాలు చెల్లించడానికి ఈ భూములను అమ్మకానికి పెట్టిన విషయం తెలిసి చాలా బాధ కలిగిందన్నారు.
జగనన్న విద్యా కానుక పేరిట నాసిరకం బ్యాగులు, బూట్లు విద్యార్థులకు ఇచ్చి కోట్లు కొల్లగొట్టడానికి దారులు వెతికిన ప్రభుత్వ పెద్దలకు ఉన్నతాశయంతో ఏర్పాటైన ఈ కళాశాలకు రూ.2 కోట్లు ఇచ్చేందుకు దారులు కనపడలేదంటే ఆశ్చర్యమే. ఈ ప్రభుత్వ విద్యా విధానం చూస్తుంటే ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందంట! అన్న సామెత గుర్తుకు వస్తోంది. ఉగ్గు పాలతోనే పిల్లలందరికి ఇంగ్లీష్ నేర్పుతామంటున్న ఈ సర్కారు , ఉన్నతమైన ఆశయంతో ఏర్పాటైన మచిలీపట్నం కళాశాలను ఎందుకు రక్షించడం లేదో అర్థం కావడం లేదు. ఈ కళాశాలకు నిధులు ఇస్తే తమకు వచ్చేది ఏమీ ఉండదన్న భావనా? లేదా భారతీయ మూలాలతో ఏర్పాటైన ఈ విద్యాసంస్థ మనకెందుకులే అన్న నిర్లక్ష్యమా? తెలియడం లేదు. ఎంతో చరిత్ర కలిగిన ఈ కళాశాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వైసీపీ సర్కారు ఈ కళాశాల పునర్ వైభవానికి కృషి చేయకపోతే ఎన్నికల అనంతరం జనసేన పార్టీ ఆ బాధ్యతను తీసుకుంటుందని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నానని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

# అవినీతిపై మాట్లాడితే వ్యక్తిగత దూషణలు చేస్తున్నారు

**● బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ● మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన పురంధేశ్వరి**



కాకినాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : కడియం మండలం బుర్రిలంకలో ఇసుక మాఫియాను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు జనసేనతో కలిసి ర్యాంపును పరిశీలించామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతిపై మేము మాట్లాడితే మాపై వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారన్నారు. రుజువులతో మేము మాట్లాడితే ప్రభుత్వం సమాధానం చెప్పటం లేదన్నారు. జేపీ కంపెనీకి అనుమతి పూర్తయిందని పురందేశ్వరి అన్నారు. రూ.48 కోట్లకు ఇక్కడ ఇసుక అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారన్నారు. పర్మిట్లపై ఎవరి సంతకం లేదన్నారు. ఒక్కొక్క లారీకి 30 టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఇసుక అక్రమ తవ్వకాలపై సమాధానం చెప్పానని పురందేశ్వరి తెలిపారు.
మహేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన పురందేశ్వరి : తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో దళిత యువకుడు మహేంద్ర కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి పరామర్శించారు. హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపి నిందితులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు. జాతీయ ఎస్సీ కమిషన్ ఫిర్యాదు చేస్తామని, హోం మంత్రి తానేటి వనిత అనుచరుడికే ఇలా జరిగితే సామాన్య ప్రజలకు భద్రత ఎక్కడి నుంచి వస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనార్టీలు అంటూ సామాజికయాత్రలు చేస్తున్నారని, దళితుడైన మహేందర్ కు అన్యాయం జరిగితే ఈ ప్రభుత్వం ఏం న్యాయం చేస్తుందని పురిందేశ్వరి ఆరోపించారు.

## బీసీ ఓట్లే ముద్దు... రాజ్యాధికారం వద్దు



బాపట్ల, మేజర్‌న్యూస్: బీసీ ఓట్లే ముద్దు అని వారి రాజ్యాధికారం వద్దు అనేది జగన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్దేశ్యమని మాజీ మంత్రి కొనకళ్ల నారాయణ దుయ్యబట్టారు. బాపట్ల పట్టణం పెదనందిపాడు ఆర్‌ఓబి చివర ఎంఎస్‌ఆర్ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బీసీలకు ప్రభుత్వం నమ్మక ద్రోహంపై ఐక్య పోరాటం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మచిలీపట్నం మాజీ మంత్రి కొనకళ్ళ నారాయణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో 140 కులాలు, 50% జనాభాతో ఆంధ్ర రాష్ట్రానికి వెన్నుముకగా నిలిచిన బీసీలున్నారని తెలిపారు. బీసీల ఒక్కమాటతో ప్రభుత్వాన్ని స్థాపించగలదని, తేడా వస్తే కూల్చగలదని స్పష్టం చేశారు. బీసీల మాట ఒక శిలాశాసనమని, ఎన్నికలు అనగానే ప్రతి రాజకీయ పార్టీకు గుర్తొచ్చేదే బీసీలు అన్నారు. మనల్ని వాడుకొని మన ఓట్లతో గెలిచారని, బీసీ సోదరులకు ఈ ప్రభుత్వంలో ఏం న్యాయం జరిగిందో నిలదీయాలని పిలుపునిచ్చారు.
రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ 50 శాతం జనాభా ఉన్న, అసెంబ్లీలో మన స్థానం ఏంటని, రాజకీయంగా మన స్థానం ఏంటని ప్రశ్నించారు. గత ఎన్నికల్లో ఈ వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం బీసీలను మభ్యపెట్టి ప్రభుత్వాన్ని స్థాపించిందని ఎద్దేవా చేశారు. కానీ బీసీలకు ఏం న్యాయం చేశారని, రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలకు అంతే లేదన్నారు. 30కి పైగా సంక్షేమ పథకాలు మనకు అందకుండా చేస్తున్న ఈ రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టాలన్నారు.
బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు మాట్లాడుతూ బీసీ పక్షపాతి అని చెప్పుకుంటూ తిరిగే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థానిక సంస్థల్లో 10% రిజర్వేషన్ ఎత్తేశారని దుయ్యబట్టారు. దీనికిగాను 16,800 పదవులు మన బీసీ సోదరులకు దూరం చేశారన్నారు. బీసీ కార్పొరేషన్ నిధులు ఏమైనట్టు? సబ్ ప్లాన్ నిధులు 75 వేల కోట్లు తినేసారని ఆరోపించారు.
బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జిచార్జ్ వేగేశన నరేంద్రవర్మ మాట్లాడుతూ దామాషా పద్ధతిలో చూసుకుంటే 50 శాతం ఉన్న బీసీలకు అసెంబ్లీలో సముచిత స్థానం కల్పించాలని, కానీ ఈ వైకాపా ప్రభుత్వానికి చేతకాలేదన్నారు. ఆ ఒక్క కులమే రాజ్యాధికారాన్ని అందుకున్నారని, మరి బీసీల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. 'బీసీ ఓట్లు ముద్దు బీసీలకు రాజ్యాధికారం వద్దు' అన్నట్టు జగన్‌రెడ్డి తీరు ఉందన్నారు.
జనసేన కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ బీసీల ఓట్లే ముద్దు, బీసీలు వద్దు అనే ఒంటెద్దు పోకడతో వైకాపా వ్యవహరిస్తోందన్నారు.

# 22న రాష్ట్రపతి పుట్టపర్తి పర్యటన

**ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ జవహర్ రెడ్డి**



విజయవాడ, సూర్య ప్రత్యేక ప్రతినిధి : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 22వ తేదీ శ్రీసత్య సాయి జిల్లా పుట్టపర్తి సందర్శించనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెస్.జవహర్ వీడియో సమావేశం ద్వారా సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 22న మధ్యాహ్నం 12.30 గం.లకు బెంగుళూరు నుండి భారత వాయుసేన విమానంలో శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తికి చేరుకుని అక్కడి నుండి ప్రశాంతి నిలయానికి చేరుకుని అక్కడ జరిగే శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైయర్ లెర్నింగ్ కేంద్రం 42వ స్నాతకోత్సవంలో పాల్గొంటారన్నారు.కావున రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి విస్తృ ఎతమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. ముందుగా వీడియో సమావేశం ద్వారా పాల్గొన్న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు,ఎస్పి మాధవ రెడ్డిలతో సిఎస్ మాట్లాడుతూ రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి ప్రోటోకాల్ నిబంధనల ప్రకారం తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు.అలాగే బందోబస్తు ఇతర ఏర్పాట్లపై వీడియో లింక్ ద్వారా పాల్గొన్న పోలీసు డైరెక్టర్ జనరల్ కెవి.రాజేంద్రనాథ్ రెడ్డితో ఆయన సమీక్షించారు.అదే విధంగా రాష్ట్రపతి పర్యటనపై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృఎత ప్రచారానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమాచార శాఖకు తగు ఆదేశాలు జారీ చేశారు.అంతేగాక రాష్ట్రపతి వచ్చే మార్గంలో రోడ్లకు ఇరువైపులా ఆహ్వానం పలికే ఆర్చ్ లు, హోర్డింగులు ఏర్పాటు అంశాలపై ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రపతి పర్యటనలో వైద్య ఆరోగ్యశాఖ పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై సిఎస్ మాట్లాడుతూ డిఎంఇని స్వయంగా మంగళవారం పుట్టపర్తి వెళ్ళి జిల్లా కలెక్టర్,ఎస్పి తదితర అధికారుల సమన్వయంతో తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.అలాగే ప్రోటోకాల్ విభాగం ద్వారా రాష్ట్రపతి పర్యటనకు సంబంధించిన టూర్ ప్రోగ్రాం సహా ఆహ్వాన కార్డులు సక్రమంగా అందరికీ అందేలా చూడాలని సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రోటోకాల్ డైరెక్టర్ యం.బాలసుబ్రహ్మణ్యం రెడ్డిని ఆయన ఆదేశించారు. ఇంకా సంబంధిత శాఖల పరంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వీడియో సమావేశం ద్వారా పాల్గొన్న ఆయా శాఖల అధికారులను సిఎస్ ఆదేశించారు.ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేని విధంగా రాష్ట్రపతి పర్యటన విజయవంతానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సిఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈవీడియో సమావేశంలో డిజిపి కెవి.రాజేంద్రనాధ్ రెడ్డి,శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్,ఎస్పి సహా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో రాష్ట్ర ప్రోటోకాల్ విభాగం డైరెక్టర్ యం.బాల సుబ్రహ్మణ్యం రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పేద ప్రజల గుండె చప్పుడు జగనన్న




**● బడుగు వర్గాలు బాగుండాలని కోరుకొనే సీఎం జగన్ : మంత్రి మేరుగ నాగార్జున ● లక్షల కుటుంబాల్లో విద్యా దీపాలు వెలిగించిన జగనన్న: మంత్రి తానేటి వనిత ● బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు అగ్రపీఠం : మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ● వివక్షకు గురైన వారిని నా కులాలు అన్న సీఎం జగన్: మంత్రి చెల్లుబోయి వేణు ● పేద వర్గాలపై రామోజీ, రాధాకృష్ణకు ఎందుకంత కడుపుమంట?: మంత్రి జోగి రమేష్ ● హామీలు నెరవేర్చితేనే ప్రజల ముఖం చూడగలమన్న నేత జగన్: ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్**

తణుకు, సూర్య బ్యూరో ప్రతినిధి : సామాజిక సాధికార బస్సు యాత్రతో తణుకు దద్దరిల్లింది. భారీ జనసందోహం నడుమ బస్సుయాత్ర సాగింది. అడుగడుగునా వైయస్సార్‌సీపీ జెండాలతో హోరెత్తగా ఇసకేస్తే రాలనంతగా ప్రజలు తరలి వచ్చారు. ఉరిమే ఉత్సాహంతో నేతలు ప్రసంగించారు. జగనన్న కటౌట్లు, జగన్ నామస్మరణతో పట్టణమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు కారుమూరి వెంకట నాగేశ్వరరావు, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, జోగి రమేష్, మేరుగ నాగార్జున, కొట్టు సత్యనారాయణ, ఎంపీలు పిల్లి సుభాష్ చంద్రబోస్, మార్గాని భరత్, నందిగం సురేష్, మండలి చైర్మన్ మోషేన్ రాజు, సినీ నటుడు ఆలీ తదితరులు పాల్గొన్నారు.
మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ దేశ చరిత్రలో పేద ప్రజల కోసం ఆలోచించిన సీఎం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమం ఆలోచించిన సీఎం బలహీన వర్గాల కుటుంబాలు బాగుండాలని కోరుకొనే సీఎం జగనన్న. ఆయన సీఎం అయిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల స్థితిగతులు మారాయి. ముందెన్నడూ లేని విధంగా ఈ కులాలు బాగుపడ్డాయి. ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలనుకుంటారా అన్న వ్యక్తి, బీసీల తోకలు కత్తిరిస్తానన్న వ్యక్తి, బీసీలు జడ్జిలుగా పనికి రారన్న వ్యక్తి చంద్రబాబు. రూ.2.40 లక్షల కోట్లు పేద ప్రజలకు ఆశ్రీత పక్షపాతం లేకుండా, అర్హతే ప్రామాణికంగా ఇచ్చిన జగనన్న. ఇందులో 80 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అందింది. 2.07 లక్షల ఉద్యోగాల్లో, ఇంటి పట్టాల పంపిణీలో, పేదవాడి చదువుల్లో అగ్ర తాంబూలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకే. చంద్రబాబు, పవన్ కల్యాణ్ 648 వాగ్దానాలిస్తే, ఒక్క వాగ్దానం నెరవేర్చలేదు. మళ్లీ వస్తున్నారు. జగనన్న రాష్ట్రంలో పేద ప్రజల గుండె చప్పుడు. అలాంటి సీఎంను కాపాడుకోవాలన్నారు.
హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల జగనన్న పాలనలో సామాజిక సాధికారత సాధించాం. సామాజిక న్యాయం అనేది కేబినెట్‌లోనే కాదు. కింది స్థాయిలో ఉన్న ప్రతి కుటుంబంలో జరిగింది. జ్యోతిరావు పూలే ఆలోచనలతో, జగ్జీవన్ రామ్ పరిపాలన దక్షతతో జగనన్న చక్కటి పాలన అందిస్తున్నారు. గత ప్రభుత్వాల్లో ఎప్పుడైనా అమ్మ ఒడి పథకం ఉందా?. మన బిడ్డల్ని చదివించేందుకు అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన, విద్యా కానుక, గోరు ముద్ద, నాడునేడు ద్వారా మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నారు. ఓటు హక్కులేని పిల్లల కోసం కూడా వేలాది కోట్లు ఖర్చు చేస్తున్న జగనన్న. అప్పుల భారం ఉన్నా, కరోనా విపత్తుతో అధిక భారం పడినా వెనుకంజ వేయకుండా ప్రతి హామీని నెరవేర్చారు. రాష్ట్రంలో పేదరికాన్ని 12 శాతం నుంచి 6 శాతానికి తగ్గించారన్నారు.
మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల ముందు చెప్పినవి, చెప్పనివి కూడా అమలు చేసిన నాయకుడు మన ముఖ్యమంత్రి. వాలంటీర్లను తెచ్చి సంక్షేమ పథకాలు డోర్ డెలివరీ చేస్తున్నారు. డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా, నాడునేడు స్కూళ్ల ద్వారా రూ.65 వేల కోట్లు ఖర్చు చేసి పిల్లలకు ఇంగ్లీషు మీడియం సహా గొప్ప చదువులు చెప్పిస్తున్నారు. రూ.65 వేల కోట్లు పెద్దవాళ్లకు ఖర్చుపెడితే ఓట్లు వస్తాయని కొందరు అంటే, నాకు ఓట్లు ముఖ్యం కాదన్న జగనన్న. రాష్ట్రమంతా పేదవాళ్ల ఆరోగ్యం గురించి ఆలోచన చేసి జల్లెడ పట్టి ఆరోగ్య సురక్ష తీసుకొచ్చారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్నారు. పక్కరాష్ట్రాలు, భారత దేశమంతా ఏపీవైపు చూసేలా పాలన. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పెద్దపీట వేసిన ఘనత జగనన్నదే. నా నియోజకవర్గంలో రూ.2,800 కోట్లకుపైగా సంక్షేమం, అభివృద్ధి చేసిన ఘనత జగనన్నదే.
మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ చంద్రబాబుకు సామాజిక వర్గం అంటే ఆయన సామాజికవర్గం. జగన్ కి సామాజిక వర్గం అంటే బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు. ఒక అబద్ధం 14 ఏళ్లు పాలించింది. పేదవాడికి జబ్బు చేస్తే ప్రభుత్వం ఆదుకోవాలని చంద్రబాబు అనుకోలేదు. మనపాలిట సంజీవని ఆరోగ్యశ్రీ, డబ్బున్నోడికి జబ్బు చేస్తే డబ్బు కట్టాలి. పేదోడికి జబ్బు చేస్తే గవర్నమెంట్ ఆస్పత్రిలో డబ్బు కట్టక్కర్లేదు. ఆరోగ్యశ్రీని సగానికి తగ్గించేసిన చంద్రబాబు. ఏ బీసీ పిల్లాడైనా పది తర్వాత పెద్ద చదువు చదవాలంటే కష్టమయ్యేది. అలాంటి వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అనే వరం ఇచ్చింది వైయస్సార్. అమరావతిలో పేద వర్గాలుంటే సామాజిక సమతుల్యం దెబ్బతింటుందన్న చంద్రబాబు. ఏ వివక్షతో చంద్రబాబు ఏ కులాలను చూశాడో, అవమాన పరిచాడో ఆ కులాలు నా కులాలన్న జగనన్న అన్నారు.
మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ రామోజీరావు సామాజిక వైఫల్య యాత్ర అని పేపర్లో రాశాడు. ఒక్కసారి తణుకు రా రామోజీ. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలంటే, కావులంటే రామోజీ, రాధాకృష్ణకు ఎందుకంత కడుపుమంట?. జనం లేరని పేపర్లలో రాస్తున్నారు. మా వర్గాల పట్ల మీకున్న బుద్ధిని, మీ పేపర్లో రాసే రాతలే స్పష్టంగా చెబుతున్నాయి. స్వతంత్ర భారత చరిత్రలో 28 రాష్ట్రాల్లో సామాజిక సాధికారతను, సామాజిక ధర్మాన్ని పాటించిన ఏకైక ముఖ్యమంత్రి జగనన్న. 14 సంవత్సరాల చంద్రబాబు పాలనలో ఎప్పుడైనా సామాజిక ధర్మాన్ని పాటించారా? దళిత మహిళను హోంమంత్రిని చేసిన ఘనత జగనన్నది. 2014 మేనిఫెస్టోని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఏం చేశారు? దీనికి సమాధానం చెప్పిన తర్వాత మేనిఫెస్టో రిలీజ్ చేయండి. బీసీలు, మైనార్టీలకు ఏమీ చేయని సన్నాసులు చంద్రబాబు, పవన్. మా విజయాన్ని ఎవరూ ఆపలేరు. 2024లో 175 సీట్లూ గెలవబోతున్నాం.
ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా అందరూ గమనించాలి.



visit us @ http://epaper.suryaa.com



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com








ఆదివారం | 19 నవంబర్ 2023 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 28

| పేజీలు 10+12 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - శరత్ ఋతువు, కార్తీక మాసం శుక్ల షష్ఠి ఉ.7.48, సప్తమి తె.5.37 శ్రవణం రా.11.52 వర్జ్యం. ఉ.6.37 వరకు తిరిగి 3.36 నుంచి 5.06 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు, దుర్ముహూర్తం మ.3.51 నుంచి 4.36 వరకు

# నేడే ప్రపంచ కప్ ఫైనల్



- రోహిత్ శర్మ కెప్టెన్సీ, కోహ్లీతో పాటు ఇతర బ్యాట్స్‌మెన్ల దూకుడు
- షమీ భీకర ఫామ్ టీమ్‌కు కలిసి వచ్చే మరో అంశం
- హార్దిక్ పాండ్యా గైర్హాజరీతో సమస్యకు అవకాశం
- నూతనోత్తేజంతో ఉరకలేస్తున్న ఆస్ట్రేలియా నుంచి పొంచి ఉన్న ప్రమాదం
- ఆస్ట్రేలియా బౌలర్లతో అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు

వరల్డ్ కప్ సాధించి చరిత్ర సృష్టించేందుకు భారత్ అడుగు దూరంలో నిలిచింది. అవతలి వైపు ఉన్నది ఆస్ట్రేలియా! పక్కా ప్రొఫెషనల్ టీమ్! విజయం కోసం చివరి వరకు పోరాడుతుంది. ఇప్పటికే ఐదు సార్లు జగజ్జేతగా నిలిచిన చరిత్ర ఆస్ట్రేలియా సొంతం. ఫైనల్‌లో రెండు జట్ల మధ్య భీకర పోరు తప్పదు. చివరిసారిగా 2003లో భారత్ ఆస్ట్రేలియాతో తలపడి ఓటమి చవి చూసింది. ఏకంగా 125 పరుగుల తేడాతో కప్పు చేజార్చుకుంది. కానీ, భారత్ ఈసారి అద్భుత ఫామ్‌లో ఉంది. ఓటమి మఅన్నదే లేకుండా దూసుకుపోతోంది. కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడుతో ఆడుతూ భారత్‌కు శుభారంభం ఇస్తున్నాడు.

6లో







## పదేళ్ల పాలన జనరంజకం

### గోస పెట్టినోళ్లను తరిమికొట్టండి

- దుష్టపన్నాగాలతో మళ్లీ జనం ముందుకొస్తుండ్రు
- ఓటరులారా తస్మాత్ జాగ్రత్త
- సొంత విచక్షణతో ఓటేయండి
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

తెలంగాణ ఆత్మగౌరవానికి ద్రోహులకు మధ్య జరుగుతున్న భీషణ పోరాటం ఇది అని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలువునిచ్చారు. కలబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టేందుకు వస్తున్న కాంగ్రెస్ వాళ్ళను చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. ఎన్నికల్లో ఆషామాషీగా, అలవోకగా చిన్నాయన చెప్పిండనీ,బామ్మర్ది చెప్పిండని ఓటు వేయొద్దని, సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలని పిలువునిచ్చారు.


9లో

## 3న రాజస్థాన్‌లో కాంగ్రెస్ 'ఛూ మంతర్'

- కాంగ్రెస్ ఎక్కడికి వెళితే అక్కడ నేరాలు, ఘోరాలే
- ప్రధాని నిశిత విమర్శ
- గెహ్లాట్‌ను జాదూగర్‌గా అభివర్ణించిన మోడీ
- రాజస్థాన్ మాంత్రికుడికి వోట్లు పడవని జోస్యం

అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో నరేంద్ర మోడీ మరొక సారి కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ ఏ రాష్ట్రంలో అడుగు పెడుతుందో అక్కడ నేరాలు, అవినీతి రాజ్యం ఏలుతాయని మోడీ ఆరోపించారు. ఒక వైపు భారత్ ఈ ప్రపంచానికి ఒక నాయకుడిలా ఎదిగితే, రాజస్థాన్‌లో మాత్రం అవినీతి, అల్లర్లు, నేరాలు పెచ్చుమీరిపోయాయని ఆయన విమర్శించారు. భరత్‌పూర్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ తమ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకుంటుందని హామీ ఇచ్చారు.

వివరాలు-6లో



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## చంద్రయాన్-4కు ఇస్రో రెడీ

- లూపెక్స్, చంద్రయాన్-4 మిషన్లకు సిద్ధమవుతున్న ఇస్రో
- చంద్రుడిపై నుంచి శాంపిల్స్ తీసుకురావడంపై పని చేస్తున్న ఇస్రో
- వచ్చే 5 - 7 ఏళ్లతో మిషన్ చేపడతామన్న నీలేశ్ దేశాయ్




6లో



## కెసిఆర్ ప్రభుత్వం అవినీతిమయం

- తెలంగాణ భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు
- బీఆర్ఎస్ గుర్తు కారు.. స్టీరింగ్ ఓవైసీ చేతిలో
- బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార్
- లంచగొండి రాష్ట్ర సమితి అని విమర్శలు
- దళిత ముఖ్యమంత్రిని అటకెక్కించిన కేసీఆర్
- అన్నింటా అవినీతి జరిగిందన్న అమిత్ షా
- బిజెపిని గెలిపిస్తే ఎంజీఎంకు 1000 కోట్లు ఇస్తాం

6లో

బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధమయ్యారని కేంద్ర హోంశాఖమంత్రి, బీజేపీ నేత అమిత్ షా అన్నారు. ఓరుగల్లు కాకతీయుల రాజధాని... ఇలాంటి గడ్డపై అందరికీ నమస్కరిస్తూ సభను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. భద్రకాళీ దేవాలయం, వేయి స్తంభాల గుడి, మల్లన్న దేవాలయం, రామప్ప దేవాలయం, కొలనుపాక జైనమందిరం... ఇవన్నీ తెలంగాణ వారసత్వానికి ప్రతీక అన్నారు. మీరు వేసే ఓటు భారత ప్రజల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు.



### అంతా ఇంతే!



క్రికెట్‌లో గెలిస్తే మనం కూడా గెలిచినట్టేనా సార్

## రుణమాఫీ బరాబర్ చేస్తం

### కాంగ్రెస్ పాలనలో ఎంతో ఆగమైనం

- ప్రజలు ఫికర్ చేయొద్దు
- కరోనా తోనే కష్టకాలం
- ఎవుసం తెలియని సన్నాసులకు ఓట్లు అడిగే హక్కు లేదు
- మిగిలిన రుణమాఫీ మిత్తితో సహా కట్టించి ఇచ్చే బాధ్యత మాది
- ఆ పార్టీ ప్రభుత్వంలో అంతా అరిష్టమే
- మళ్లీ ఆ దుస్థితి తెచ్చుకోవద్దు
- వ్యవస్థ వద్దు ధరణి హద్దు
- మంత్రి కేటీఆర్



9లో

## ముస్లింల పేదరికానికి కారణం కాంగ్రెస్

- బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ
- కెసిఆర్ హయాంలోనే ముస్లింలకు న్యాయం
- 24 గంటల విద్యుత్ బీఆర్ఎస్‌తోనే సాధ్యం
- కర్ణాటకలో ఈ హామీలు ఇచ్చి మోసం చేసింది కాంగ్రెస్
- టిఆర్ఎస్ బిజెపి ఒక్కటేనని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది
- అధికారం ముందు ఒక మాట అధికారం తర్వాత మరో మాట
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్‌రావు



9లో

సూర్య
హైదరాబాద్
ఆదివారం
19 నవంబర్ 2023



సంపాదకీయం
editpage@suryaa.com

75 సంవత్సరాల స్వతంత్ర భారత్ లో రాజ్యాంగ లక్ష్యమైన అందరికీ విధ్య' ఆరోగ్యం ఒక నినాదంగానే మిగిలింది. వైద్య ' ఆరోగ్య రంగములో సాధించిన ప్రగతి ఫలాలు పేదవర్గాలకు చేరువ కాకపోవడం వల్ల ఆధునిక వైద్య సేవలు అందని ద్రాక్ష అయ్యాయి. ఉచిత వైద్య ఆరోగ్య సేవలు పేద వర్గాలకు ఆశించిన మేరకు అందుబాటులో లేవు. అందరికీ ఆరోగ్యం దిశగా అడుగులు వేయడానికి ప్రపంచ దేశాలన్నీ ప్రాథమిక ఆరోగ్యం పై దృష్టి సారించాలి .ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అంటే ప్రజలందరికీ (కుల' మత' ప్రాంత వర్గ బేధాలు లేకుండా ) సమానమైన నాణ్యమైన కనీస ఆరోగ్య సేవలు ఇంటికి దగ్గరగా అది తక్కువ ధరలో అందుబాటు లోకి రావాలి. ప్రాథమికంగా అందించే వైద్య సేవలు సాంస్కృతికంగా ప్రజలకు ఆమోదయోగ్యమై ఉండాలి. ప్రజలు అనారోగ్యానికి కారణం అవుతున్న వివిధ రంగాలను సమన్వయపరిచి ఒకే వేదికపైకి తీసుకురావాలని ఉద్దేశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ దేశాలన్నీ అందరికీ ఆరోగ్యన్ని అందించాలనే లక్ష్యం చేరుకోవడానికి ప్రపంచ దేశాల ప్రభుత్వాల సమన్వయంతో ఏప్రిల్ 7 వ తేదీన ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సభ్య దేశాల ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు సమన్వయముతో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తుంది.

ప్రపంచీకరణ నేపథ్యంలో కార్పోరేట్ ప్రపంచానికి దగ్గరగా జీవిస్తున్న ఆధునిక మానవుడు పోటీ ప్రపంచములో ఆరోగ్యకరమైన అలవాట్లు మానుకొని మానవీయ విలువలు లేని మాయా ప్రపంచం లో కొట్టుకుపోయి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడం వల్ల దీర్ఘకాలిక ప్రాణాంతక రోగాలకు బలై మృత్యువాత పడుతున్నారని పలు ఆరోగ్య వైద్యసర్వేలు వెల్లడిస్తున్నాయి.

ఆరోగ్యం అంటే ఏ రోగం లేకుండా ఉండటం మాత్రమే కాదు ఆరోగ్యం అంటే ఒక

## అందరికీ ఆరోగ్యం అందేది ఎప్పుడు?

సంపూర్ణమైన ఆరోగ్యకరమైన శారీరక మానసిక.సామాజిక సాంస్కృతికంగా ఉత్తమ మనుషులుగా ఎదిగి సాటి వారికి మనిషులకు ప్రాణులకు ఉపయోగపడటం.

శారీరక వ్యాయామం' యోగ జీవన శైలి లో భాగం కావాలి. ఆరోగ్యకరమైన జీవన శైలి పాటించక పోవటం వల్ల రోగాలు మన జీవితాలను శాసిస్తున్నాయి. ప్రకృతికి దగ్గరగా జీవించే వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ 1948లో ప్రజల ఆరోగ్యాన్ని పెంపొందించడానికి ప్రపంచ ప్రజలను వ్యాధుల వారి నుండి సురక్షితంగా ఉంచడానికి బలహీనవర్గాల ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ఐక్యరాజ్యసమితి స్థాపించిన సంస్థ. ప్రపంచంలో ఎవరు ఏ మూల ఉన్నా కూడా వారికి అత్యున్నత ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుంది. కరోనా వంటి అత్యవసర ఆరోగ్య పరిస్థితుల్లో అన్ని దేశాలకు దిశ నిర్దేశనం చేసి ఆరోగ్య సేవలను సమన్వయ పరిచింది. ప్రస్తుతం ప్రపంచంలోని 194 దేశాలలో ఈ సంస్థ పనిచేస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 75 వ వార్షికోత్సవం జరుపు కుంటుంది. డబ్లు. టీ .వో నినాదం అందరికీ ఆరోగ్యం. అనే నినాదాన్ని ఎంచుకుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లోఆరోగ్యం పై అవగాహన ఆరోగ్య సంరక్షణ కు పాటించవలసిన జాగ్రత్తలగురించి ఆరోగ్య విధానాల మీద చైతన్యం పెంచడానికి కృషి చేస్తుంది.

భారతదేశంలో దక్షిణ రాష్ట్రాలు కేరళ 'తమిళనాడు' కర్ణాటక' ఆంధ్ర ప్రదేశ్' తెలంగాణ 'మహారాష్ట్రలో ఆరోగ్య సూచీలు ఉత్తర భారతదేశం రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉన్నాయి. ఇక్కడ ప్రజల్లో వున్న చైతన్యం విద్యా విధానం అందుబాటులో ఉన్న వనరులు కారణంగా చెప్పవచ్చు. ప్రభుత్వం విడుదల చేసిన ఎన్. ఎఫ్. హెచ్ ఎస్ .వి లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో 69 శాతం మంది ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఆరోగ్యానికి ముఖ్యమైన పైపు నీటి సరఫరా సదుపాయం కేవలం 22%మందికి మాత్రమే అందుబాటులో ఉంది .ఇంకా సురక్షితంగా కానీ పోయి మీద (కట్టెలు' బొగ్గు 'పిడుకలు) ఉపయోగించి వంట చేసుకునే ఇండ్లు 16 శాతం ఉన్నాయి .గ్రామీణ ప్రాంతాల్లో 22% ఇళ్లలోని ప్రజలు బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన చేస్తున్నారు.మహిళల ఆరోగ్య విషయంలో 30% మంది మహిళలకు 18 సంవత్సరాలు నిండకుండానే పెళ్లి అవుతుంది. బాల్య వివాహాలు జరుగుతున్నాయి . ఈ వయసులో ప్రత్యుత్పత్తి అవయవాలు పూర్తిగా అభివృద్ధి చెందకుండా గర్భం దాల్చుతున్నారు .దీని వలన నవజాత శిశువుల మరణాల సంఖ్య పెరుగుతుంది. మహిళల్లో 15% మంది పోషకాహార లోపం తో బాధపడుతుంటే 36% మంది అధిక బరువుతో బాధపడుతున్నారు. రెండు సంవత్సరాల లోపువయసు ఉన్న పిల్లలకు 25% టీకాలు సరిగా ఉండడం లేదు. ఐదు సంవత్సరాలు ల్లోపు వయసు ఉన్న పిల్లల్లో 30 శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. పురుషుల్లో ప్రతి ఐదుగురిలోఒకరికి మహిళల్లో ప్రతి పదిమందిలో ఒకరికి అధిక రక్తపోటు ఉంది. ప్రతి పది మందిలో ఒకరికి మధుమేహం ఉంది .ప్రతి ఐదుగురు పురుషుల్లో పొగ తాగడం పొగాకు తినే అలవాటు ఉంది ప్రతి ముగ్గురిలో ఒకరికి మందు తాగే అలవాటు వుందని సర్వేలు చెబుతున్నాయి. గిరిజనులకు ఆధునిక వైద్య ఆరోగ్య సేవలు నేటికి అందుబాటులోకి రాలేదు. రవాణా సౌకర్యాలు లేక సకాలములో వైద్యం అందక మృత్యువాత పడుతున్నారని పలు ఆరోగ్య వైద్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి..ఆరో గ్య ఉప కేంద్రాలు సామాజిక.ఆరోగ్య కేంద్రాలు (కమ్యూనిటీ హేల్త్ సెంటర్స్ ఏరియా ఆసుపత్రులు) ఆరోగ్య సిబ్బందిని నియమించాలి. మౌలిక సదుపాయాలు కల్పించాలి. 24 గంటలు వైద్య ఆరోగ్య సేవలు అందించే కేంద్రాలుగా మార్చాలి. ఆరోగ్య కేంద్రాలలో పూర్తి స్థాయిలో సిబ్బందినీ నియమించాలి. ఆరోగ్య కేంద్రాలలో రోగులకు శుచి రుచి కరమైన పౌష్ఠికాహారం అందించాలి. పెట్టుబడిదారీ విధానం లో ప్రజారోగ్యం కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూర్చే మార్కెట్ సరుకుగా మారింది .కరోనా కాలములో జనాల ప్రాణాలను కాపాడటానికి ఆక్సిజన్ కోసం పడ్డ ఇబ్బందులు చూసి రాజస్థాన్ ప్రభుత్వం తెచ్చిన ఆరోగ్య హక్కు హర్షణీయం మనిషికి సంపూర్ణ ఆరోగ్యం ఉండాలంటే ఆరోగ్యవంతమైన జీవితం గడపాలి. చుట్టూ ఉండే గాలి నీరు నీలం కాలుష్యం చేసే ఫ్యాక్టరీలు ఇండస్ట్రీలు ఉన్నంతకాలం ప్రజలను ఉద్యోగం పేరుతో పోటీ పేరుతో ఎంతో ఆందోళనకు గురిచేసే కార్పొరేట్ సంస్థ ఉన్నంతకాలం అసలు కనీస ఆహారము నివాసము పని ఆరోగ్య సేవలు కల్పించలేని ప్రభుత్వాలు ఉన్నంత కాలం సంపూర్ణ శారీరక మానసిక సామాజిక ఆరోగ్యం సాధ్యపడదు. మనిషిని వోటు వేసే యంత్రాంగ చూసే రాజకీయాలు మారాలి..ప్రజారోగ్యాన్ని కి పెద్ద పీట వేసే పార్టీలకు ప్రజలు తమ వోటు ద్వారా అధికారాన్ని కట్టిపెట్టాలి. ప్రజా ప్రతినిదులు ప్రతి 3.నెలకు ఒక్ సారి తమ నియోజక వర్గ పరిధిలో ప్రజారోగ్య సదస్సులు నిర్వహించాలి .ప్రజారోగ్య వ్యవస్థ నిర్వహణ పనితీరును సమీక్షించాలి . ఆరోగ్య రంగములో మౌలిక వసతుల కల్పన కు కృషి చెయ్యాలి. అప్పుడు.మాత్రమే ఆరోగ్యమనేది నినాదంగా మిగిలి పోకుండా విధానంగా కొనసాగుతుంది. అందరికీ ఆరోగ్యం లక్ష్యం నెరవేరాలంటే ప్రభుత్వం సామ్యవాద సమాజం వైపు అడుగులు వేయాలి. ఆరోగ్య హక్కు అనేది ప్రతి.మనిషికి వుండే ప్రాథమిక హక్కు. ప్రతి ఒక్కరూ ఏ రకమైన ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆరోగ్య సేవలు ఎక్కడ కావాలంటే అక్కడ ఎప్పుడు కావాలంటే అప్పుడు పొందె అవకాశం ఉండాలి. ప్రపంచంలో 30 శాతం ప్రజలకి అత్యవసర సేవలు అందుబాటులో లేవు . ప్రతి సంవత్సరం ఆరోగ్యంపై చేసే ఖర్చులతో 20 లక్షల మంది దారిద్రరేఖ దిగువకు జారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజస్థాన్ ప్రభుత్వం దేశంలో మొట్టమొదటిసారిగా ఆరోగ్య హక్కు చట్టం తేవడం హర్షణీయం . మనిషికి ఈచట్టం కింద వ్యక్తి ఉండే రకరకాల ఆరోగ్య హక్కులను పేర్కొన్నారు. వ్యాధి నిర్ధారణ ఆసుపత్రి వర్గాల నుండి తెలుసుకునే హక్కు అత్యవసర సేవలు పొందటా నికి అందుబాటులో ఉన్నప్రైవేటు ఆసుపత్రిలో ముందస్తు డబ్బులు చెల్లించకుండానే వినియోగించుకునే హక్కు అధిక ప్రమాణాలు తో ట్రీట్మెంట్ ఉచిత రవాణా హక్కు పేషెంట్ మరణించినప్పుడు ఆస్పత్రి ఖర్చులు చెల్లించారా లేదా అనే దాంతో సంబంధం లేకుండా మృతదేహాన్ని కుటుంబ సభ్యులు తీసుకువెళ్లే హక్కు మొదలైనవి ఇందులో కల్పించారు ఈ హక్కులను సంబంధించి న వ్యయాన్ని మొత్తం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది .కార్పొరేట్ ఆసుపత్రి నిర్వాహకులు ఈ చట్టం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్నారు.

# మారుతున్న ముస్లిం ఓటర్ల తీరు

■ పార్టీల వారీగా 'స్టాండ్' తీసుకున్న ముస్లిం సంఘాలు ■ కాంగ్రెస్ వైపు జమియతుల్ ఉలెమా.. ఐయూఎంఎల్! ■ 'కారు'తోనే ఎంఐఎం, జేఐహెచ్ ప్రయాణం! ■ గతంతో పోల్చితే ఈ సారి ఓట్లు వన్ సైడ్ కాబోవు ■ 50కి పైగా నియోజకవర్గాల్లో కీలకం గా మైనార్టీలు



-ఫిరోజ్ ఖాన్,
9640466464

గతానికి భిన్నంగా ఈసారి ముస్లిం ఓట్లు డివైడ్ అయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. వివిధ ముస్లిం సంఘాలు పార్టీల వారీగా 'స్టాండ్' తీసుకోవడంతో అయోమయం నెలకొన్నది. ప్రతి ఎన్నికల్లో 90 శాతం మైనార్టీ ఓటర్లు ఒకే వైపు మొగ్గు చూపడం సంప్రదాయంగా వస్తున్నది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో మైనార్టీలు బీఆర్ఎస్ కే సపోర్ట్ చేస్తున్నారు. అయితే ఈ సారి పరిస్థితి మారుతున్నట్లు కనిపిస్తున్నది. మైనార్టీలకు బీఆర్ఎస్ చేయాల్సినంత చేయలేదనే అసంతృప్తి చాలా మంది మైనార్టీలో కనిపిస్తున్నది. అంతేకాకుండా వివిధ సంఘాలు పార్టీల వారీగా మద్దతు తెలుపుతుండడంతో ముస్లింలు కన్ఫ్యూజ్ అవుతున్నారు. ఫలితంగా గతంతో పోల్చితే ఈ సారి ఓట్లు పూర్తిస్థాయిలో వన్ సైడే పడే అవకాశాలు ప్రస్తుతానికి కనిపించడం లేదు. అయితే ఎన్నికలకు ఇంకా పది రోజుల సమయమున్నది. రాత్రికి రాత్రే రాజకీయాలు మారిపోతున్న కాలంలో.. అప్పటికప్పుడు ముస్లింలు ఏకమయ్యే అవకాశాలూ లేకపోలేదు.

ప్రస్తుతం తెలంగాణలో 13 శాతం మంది ముస్లిం ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉండగా, 50కి పైగా స్థానాల్లో ముస్లిం ఓట్లు కీలకంగా ఉన్నాయి. 25కు పైగా స్థానాల్లో గెలుపోటములను శాసించగలిగే స్థితిలో ఉన్నారు. అందుకే మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్ట, బహదూర్‌పురా, చార్మినార్, యాకుత్‌పురా, మలక్‌పేట్, నాంపల్లి, కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముస్లింల జనాభా 40 శాతానికి పైగానే. అంబర్‌పేట, జూబ్లీహిల్స్, ఖైరతాబాద్, ముషీరాబాద్, సికింద్రాబాద్ నియోజకవర్గాల్లో 20-25 శాతం వరకు ముస్లింలు ఉంటారు. ఖమ్మం, కొత్త గూడెం నియోజక వర్గాల్లో ముస్లింల ఓట్లు కీలకం. ఉమ్మడి ఆదిలాబాద్ తూర్పు ప్రాంతంలోని సిర్పూర్, మంచిర్యాల, బెల్లంపల్లిలో ముస్లిం ఓట్ల సంఖ్య అధికంగానే ఉంటుంది. కరీంనగర్, భైంసా లాంటి ప్రాంతాల్లో ముస్లింల ఓట్ల వల్లే మున్సిపాలిటీల్లో ఎంఐఎం మంచి విజయాలను నమోదు చేసింది. ఉమ్మడి నిజామాబాద్ లోని బోధన్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాల్లో మైనార్టీల ఓట్లు గెలుపోటములను ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నాయి. జహీరాబాద్, సంగారెడ్డి, నిర్మల్, ముధోల్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఈస్ట్, మహబూబ్‌నగర్, బాన్సువాడ, ఎల్లారెడ్డిల్లో ముస్లిం ఓట్లు ఎంతో కీలకం కానున్నాయి. అంతేకాకుండా మహబూబ్‌నగర్, మెదక్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ ఉమ్మడి జిల్లాల్లో ముస్లింలు అధిక సంఖ్యలోనే ఉంటారు. తెలంగాణలో మొత్తం 17 లోక్‌సభ స్థానాలు ఉండగా, వాటిలో 4-5 స్థానాల్లో ముస్లిం ఓట్లే అభ్యర్థుల జయాపజయాలను ప్రభావితం చేస్తాయి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో మొదట ముస్లింలు కాంగ్రెస్ కు మద్దతుగా నిలిచారు. ఎంఐఎం కూడా ఆ పార్టీతో స్నేహపూర్వకంగా వ్యవహరించేది. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాత చాలా తక్కువ కాలం ముస్లింల లోని ఒక వర్గం ఆ పార్టీ వైపు మొగ్గు చూపింది. వైఎస్ సీఎం గా ఉన్న టైమ్ లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ కు మద్దతు తెలిపారు. అయితే వైఎస్సార్ మరణం తర్వాత కిరణ్ కుమార్ రెడ్డిపై అంతగా భరోసా చూపించలేదు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సుమారు దశాబ్ద కాలం పాటు ముస్లింలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపారు. ఇటీవల కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో అక్కడి ముస్లింలు కాంగ్రెస్ పై విశ్వాసాన్ని చూపించారు. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అయితే కర్ణాటకలో కాంగ్రెస్ కు బీజేపీ ప్రధాన ప్రత్యర్థి. దీంతో కాంగ్రెస్ కు ఓటువేయక తప్పని పరిస్థితి ఉన్నది. అయితే జాతీయ పరిస్థితులను చూసి కొన్ని ముస్లిం సంఘాలు రాష్ట్ర ఎన్నికల్లోనూ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది. మరోవైపు బీఆర్ఎస్, బీజేపీ ఒకటేననే ప్రచారం జోరుగా సాగడంతో 'కారు'తో పాటు ప్రయాణించేందుకు కొన్ని ముస్లిం సంఘాలు సిద్ధంగా లేనట్లు తెలుస్తున్నది. ఇది కాంగ్రెస్ కు అనుకూలంగా మారే అవకాశమున్నది.

బహిరంగంగా ప్రకటించకపోయినా.. ఈ సారి కాంగ్రెస్ కు మద్దతు పలకాలని జమియతుల్ ఉలెమాయె హింద్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. తమ జిల్లా శాఖలకు సైతం అంతర్గతంగా ఆదేశాలు ఇచ్చినట్లు తెలిసింది. అయితే కొన్ని సెగ్మెంట్లలో అభ్యర్థుల వారీగా నిర్ణయం తీసుకునే చాయిస్ కూడా వారికి ఇచ్చినట్లు తెలుస్తున్నది. దీంతో ఆర్ఎస్ఎస్ బ్యాక్ గ్రౌండ్ కలిగిన వ్యక్తిగా ముద్ర పడ్డ ఆదిలాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి కంది శ్రీనివాస్ రెడ్డికి మద్దతు ఇవ్వకుండా, అక్కడ బీఆర్ఎస్ లేదా స్వతంత్ర అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. మరోవైపు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ కాంగ్రెస్ కే మద్దతు తెలపాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. పదుల సంఖ్యలో మాత్రమే కార్యకర్తలు ఉన్న ఆ పార్టీ తెలంగాణలో అంతగా ప్రభావం చూపకపోయినా.. ముస్లింలు తమ వైపే ఉన్నారని చూపించుకోవడానికి కాంగ్రెస్ కు సపోర్ట్ గా నిలుస్తున్నది. మరోవైపు బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేననే జరుగుతున్న ప్రచారంలో కొన్ని సంఘాలు కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తున్నది.

దశాబ్ద కాలంగా ఎంఐఎం బీఆర్ఎస్ వైపే నిలుస్తున్నది. ఈ సారి కూడా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఆ పార్టీకే ఓపెన్ గానే సపోర్ట్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో మంచి ఓటింగ్ కలిగి ఉన్న ఎంఐఎంతో బీఆర్ఎస్ కు కాస్త ప్లస్ అయ్యే అవకాశమున్నది. మరోవైపు ఎడ్యుకేటెడ్, మేధావి వర్గాల్లో ప్రభావం చూపగల జమాతె ఇస్లామి హింద్ 'కారు'తోనే కలిసి ప్రయాణించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ కే జేఐహెచ్ జై కొట్టింది. శాంతిభద్రతల పరిరక్షణలో బీఆర్ఎస్ అవలంభించిన విధానాలతోనే జేఐహెచ్ బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తున్నది. జమియతుల్ ఉలెమా, ఐయూఎంఎల్ వంటివి కాంగ్రెస్ వైపు నిలవడం, ఎంఐఎం, జమాతె ఇస్లామి వంటివి బీఆర్ఎస్ వైపు నిలవడంతో ఈ సారి ముస్లింల ఓట్లు డివైడ్ అయ్యే ప్రమాదం పొంచి ఉన్నది.

# నానాటికి గాజా పరిస్థితి భయానకం

■ గాలి, సముద్రం మరియు నేలపై తీవ్రమైన శత్రుత్వం ■ 1.5 మిలియన్లకు పైగా గాజా పౌరులు స్థానభ్రంశం ■ బాంబు దాడులతో వందల వేల మందిలో భయం ■ ఆరోగ్య వ్యవస్థ పనితీరును అంచనా వేయడం కష్టం ■ ఆరు వారాల యుద్ధంతో భారీ స్థాయిలో సంక్షోభం ■ పిల్లల జీవన పరిస్థితులు రోజురోజుకూ అధ్వాన్నం




జనక మోహన రావు దుంగ
8247045230

గాజా అంతటా గాలి, సముద్రం మరియు నేలపై తీవ్రమైన శత్రుత్వం కొనసాగుతోంది 41,000 ఇళ్ళు ధ్వంసమయ్యాయని లేదా తీవ్రంగా దెబ్బతిన్నాయని ఐక్యరాజ్యసమితి నివేదించింది. 1.5 మిలియన్లకు పైగా గాజా పౌరులు స్థానభ్రంశం చెందారు. 18 ఆసుపత్రులు మూసివేయబడ్డాయి. ఇజ్రాయెల్ బాంబు దాడులతో వందల వేల మంది భయంతో బిక్కుబిక్కు మంటు నివసిస్తున్నారు. ప్రమాదాల సంఖ్య పెరుగుతూనే ఉంది, మృతులు 11,000 మందికి పైగా ఉన్నారు. వారిలో ఎక్కువ మంది పిల్లలు మరియు మహిళలే..! గాజాలో కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ల పతనం కారణంగా గణాంకాలు ఐదు రోజులుగా నవీకరించబడనందున ఈ సంఖ్య ఇంకా పెరగవచ్చు. గాజా అంతటా, ముఖ్యంగా ఉత్తరాన, ఆహారం మరియు నీటి సరఫరాలు చాలా తక్కువగా నడుస్తున్నాయని మరియు ఇంధనం లేకపోవడం వల్ల కమ్యూనికేషన్లు మరియు నీటి డీశాలినేషన్ వంటి ముఖ్యమైన సేవలు క్రమంగా విఫలమవుతున్నాయి. గాజా స్ట్రిప్‌లోని ఏ భాగాన్ని బాంబు దాడి నుండి తప్పించుకోడానికి అవకాశం లేదని, గాజాలో ఆరోగ్య వ్యవస్థ పనితీరును అంచనా వేయడం కష్టంగా మారిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. స్పష్టమైన విషయం ఏమిటంటే, గాజా ప్రజల ఆరోగ్య అవసరాలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి మరియు ఆరోగ్య వ్యవస్థ పతనానికి దగ్గరగా ఉంది. గాజాలోని 36 ఆసుపత్రుల్లో కేవలం 10 మాత్రమే పని చేస్తున్నాయి, కేవలం 1400 ఆసుపత్రి పడకలు ఉన్నాయి మరియు చాలా మంది ఆరోగ్య కార్యకర్తలు తమ కుటుంబాలతో పారిపోవాల్సి వచ్చింది. ప్రాణనష్టం ఎక్కువగా ఉంది. క్షతగాత్రులకు సరిపడా పడకలు, మందులు మరియు వైద్య సామాగ్రి లేవు, తగినంత మంది ఆరోగ్య కార్యకర్తలు లేరు. శ్వాసకోశ మరియు చర్మ ఇన్ఫెక్షన్ల కేసులు పెరుగుతున్నాయి. సరైన పారిశుధ్యం లేకపోవడం వల్ల తీవ్రమైన నీటి విరేచనాలుతో ప్రజలు బాధ పడుతున్నారు. ఈబుధవారం ఆమోదించిన భద్రతా మండలి తీర్మానాన్ని తక్షణమే అమలు చేయాలని మరియు పార్టీలు దానికి కట్టుబడి ఉండాలని, ఆరోగ్య సంరక్షణపై దాడులను ఆపాలని మరియు రోగులు, ఆరోగ్య సౌకర్యాలు, ఆరోగ్య మౌలిక సదుపాయాలు, ఆరోగ్య కార్యకర్తలు, సహాయక కార్మికులు రక్షించబడాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. దాదాపు ఆరు వారాల యుద్ధం భారీ స్థాయిలో సంక్షోభాన్ని సృష్టించిందని, పోరాటం రెండవ పూర్తి నెల పాటు కొనసాగితే, పేదరికం 34 శాతం పెరగవచ్చుని, దీని వలన మరో అర మిలియన్ మందిని పేదరికంలోకి నెట్టబడతరని యు.ఎన్.డి.పి అంచనా వేసింది. ఇంకా పాలస్తీనా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని జి.డి.పి 4.3 శాతం క్షీణించి 857 మిలియన్ల డాలర్లకు పైగా నష్టాన్ని చవిచూస్తుందని మూడవ పూర్తి నెల యుద్ధంతో జి.డి.పి క్షీణత 12.2 శాతానికి చేరుకుంటుందని 2.5 బిలియన్ల డాలర్లకు పైగా నష్టాలు వస్తాయని, యుద్ధం పాలస్తీనాలో అభివృద్ధిని 11 సంవత్సరాలు వెనక్కి నెట్టివేస్తుందని గాజా 17 సంవత్సరాల తిరోగమనానికి గురవుతుందని అంచనా వేసింది. ఐక్యరాజ్య సమితి పాపులేషన్ ఫండ్ అంచనా ప్రకారం దాదాపు 50,000 మంది పాలస్తీనా గర్భిణీ స్త్రీలు గాజాలో ఉన్నారు, ప్రతిరోజూ సుమారు 180 మంది మహిళలు అక్కడ ప్రసవిస్తున్నారు. వారి జీవితాలు మరియు వారి పుట్టబోయే పిల్లల జీవితాలు ప్రమాదంలో ఉన్నాయి, ఆరోగ్య సంరక్షణ మరియు అత్యవసర ప్రసూతి సంరక్షణకు తీవ్రమైన పరిమిత ప్రాప్యత కారణంగా సరఫరా తక్కువగా ఉండటంతో, మహిళలు అనస్థీషియా లేకుండా సిజేరియన్ శస్త్రచికిత్సలు చేయవలసి వస్తుందని తెలిపింది. యూనిసెఫ్ యుద్ధం వలన పిల్లల మరణాల పరిమాణం వినాశకరమైనది. పిల్లల జీవన పరిస్థితులు రోజురోజుకూ అధ్వాన్నంగా మారుతున్నాయి మరియు వారి భద్రత మరియు శ్రేయస్సు నిరంతరం ముప్పులో ఉందని తెలిపింది. ఇంకా అవసరమైన సామాగ్రి మరియు సిబ్బందిని నిరంతరం మరియు సురక్షితంగా తరలించడానికి గాజాలోకి అన్ని క్రాసింగ్ పాయింట్లను తెరవాలని పిలుపునిచ్చింది. గాజా స్ట్రిప్ అంతటా ఆహార నిల్వలు దాదాపు క్షీణించాయని మరియు ఇప్పటికీ అందుబాటులో ఉన్న ఏదైనా ఆహారం ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, గాజాలో ఇంతకు ముందెన్నడూ లేని ధరల పెరుగుదల ఉందని, ప్రజలు రోజుకు ఒక భోజనంతో జీవిస్తున్నారని ఐక్యరాజ్యసమితి వరల్డ్ ఫుడ్ ప్రోగ్రాం తెలిపింది. ఇప్పటికైనా ప్రపంచం మౌనాన్ని వీడి అక్కడి పౌర జనాభాకు అవసరమైన అవసరాలను తీర్చడానికి మరియు ఈ సంక్షోభాన్ని నివారించడానికి అవసరమైన ప్రాథమిక చర్యలు తీసుకోవాలి. యుద్ధం త్వరగా ముగిసేలా మరియు శాశ్వత రాజకీయ పరిష్కారం కనుగొనవలసిన అవసరం అంతర్జాతీయ సమాజం యొక్క సమిష్టి బాధ్యత.

# ప్రతిఒక్కరిలో రాజకీయచైతన్యం రావాలి !

■ రాజ్యాంగంలోని లొసుగులనుపయోగించుకుంటున్న నేతలు ■ ఎప్పటికప్పుడు వారికి అనుకూలమైన సవరణలు ■ " విభజించి - పాలించు" అనే ధోరణితో పార్టీలు ■ అల్ప సంఖ్యాక ప్రజలపై విపరీత పెత్తనం ■ ప్రజలపక్షాన ఉన్నవారిపై రకరకాల కక్ష్యసాధింపులు




డా.పోలం సైదులు ముదిరాజ్ ,
9441930361.

ప్రస్తుత భారతీయ సమాజంలో ఎందరో విద్యావేత్తలు,మేధావులు, ధనవంతులున్న ప్రతి ఒక్కరు పాలకవర్గ అదినాయకత్వంలో పనిచేయాల్సిందే.మనది గొప్ప ప్రజాస్వామికదేశం.అందులో ప్రపంచం లోనే అతి పెద్ద దృఢ, లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు నిమ్న,బడుగు,బలహీన వర్గాలప్రజలకు మేలుచేయుటకు,వారికి పాలకవర్గంలో చోటుకల్పించడానికి అవకాశాలు కల్పించారు. కానీ రాజ్యాంగంలోని లొసుగులను పయోగించుకుంటూ, ఎప్పటికప్పుడు వారికి అనుకూలమైన సవరణలు చేసుకుంటూ, ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలకు డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతావరణాన్ని కల్పించి, నేటికి ఇంత శాస్త్ర,సాంకేతిక అభివృద్ధి గావించిన పేదప్రజలకు పాలకవర్గంలోకి రానివ్వకుండా జాగ్రత్తలువహిస్తూ,అల్ప సంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

కుల ప్రాతిపదికన సమాజంలో విభిన్న కులాలలో చదువుకున్న మేధావులు రాజ్యాంగాన్ని అర్థంచేసుకొని,తమహక్కుల సాధనకై,తమప్రజలను మమేకంచేసుకుంటూ, చైతన్యపరుస్తూ ముందడుగువేసే ప్రయత్నంలో " విభజించి - పాలించు" అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగాచీల్చి, అనైక్యతకు పాల్పడుతూ, నామమాత్రంగా అరకొర అవకాశాలు కల్పిస్తూ,ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా,ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారనడంలో నిజంలేకపోలేదు. రాజ్యాంగపరంగా నామమాత్రంగా ఎన్నికవుతున్నారు తప్పా! తమ ప్రజలకోసం చెయ్యాలనుకున్న పనులు చేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి ఆవాస్తవంలేదు.

విద్య, ఉద్యోగవకాశాలలో రాజ్యాంగపరంగా వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ,బడుగు,బలహీన వర్గాలప్రజలు వివిధ రంగాలలో ఉన్నతమైన స్థానంలో నెలకొన్నారు. కానీ పుట్టిపెరిగిన నేపథ్యంలో మొదటగా తమకుటుంబాలను ఆర్థికంగా బలోపేతానికి కృషిచేస్తూ,ప్రస్తుతం నెలకొంటున్న పరిణామాలదృష్ట్యా, రాజకీయంగా ఎలాంటి సాహసాలకు పూనుకోవడం లేదనడంలో నిజంలేకపోలేదు. అక్కడక్కడ అరకొరగా సమాజశ్రేయస్సు కాంక్షించి,రాజకీయంగా అడుగులువేస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయడానికి పూనుకుంటే, వారిపై రకరకాలుగా కక్ష్యసాధింపు కార్యక్రమాలకు నోచుకోని రాజకీయ మనుగడలేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకెవరైనా ఇలాంటన్నింటిని ధైర్యంతో అధిగమించి, ముందుకెళితే ఏదో ఒకపార్టీకి ఆకర్షింపబడి, అనుకున్న లక్ష్యాల నెరవేరనకు నోచుకోలేకపోతున్నారు.

సమాజంలో మహిళలకు రాజ్యాంగపరంగా 33శాతం రిజర్వేషన్స్ కలిగిఉన్నారు.గత కొంతకాలంగా పురుషులకు సరిసమానంగా అన్ని రకాల కార్యకలాపాలలో పాల్గొంటూ "మాకు ఎవరు సాటి లేరు" అని నిరూపిస్తూ, చట్టసభలలో 50శాతం రిజర్వేషన్స్ కావాలని పోరాడి పార్లమెంటులో సాధించారు. ఇక ముందు ఆచరణలోకి సైతం రాబోతుంది.కానీ క్షేత్రస్థాయిలో అక్కడక్కడ " ఆడచాటు మగ పెత్తనం", రాజ్యాంగపరంగా మహిళ ఎన్నికైన,వారిని అడ్డంపెట్టుకొని మగవారే అధికారం చెలాయిస్తూ, రాజకీయంగా ఎదగనించడం లేదనడంలో ఎలాంటి అబద్ధంలేదు."ఇంటికి దీపం ఇల్లాలు" అంటారు. ప్రస్తుతం అధికశాతం కుటుంబాలలో మహిళా నిర్ణయాలే శిరోధార్యం,అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి అనడం సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తే వారితెలివిని రుజువుచేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ గారు ప్రధానిగా పగ్గాలుచేపట్టి, ఒక మహిళాశక్తి ఏంటో నిరూపించలేదా? ప్రతిభాపాటిల్ గారు దేశప్రథమ పౌరురాలుగా, రాష్ట్రపతిగా విధులు నిర్వహించలేదా? సుష్మాస్వరాజ్ గారు ప్రధాన ప్రతిపక్షనేతగా పనిచేయలేదా? షీలాదీక్షిత్,మాయావతి, జయలలిత,మమతా బెనర్జీ,వసుంధర రాజే, సుచేతా కృపాలాని,ఉమాభారతి,రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా,మంత్రులుగా,కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అలాగే విభిన్న రంగాలలో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు.అలాంటిది ప్రస్తుత రాజకీయాలపట్ల మహిళామణులు దృష్టి సారించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది.

నిస్వార్థపూరిత పాలన జరగాలంటే ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యంరావాలి, ప్రతిఒక్కరికి రాజ్యాంగంపట్ల అవగాహన, హక్కులు,విధుల గురించి తెలిసి ఉండాలి.సమాజంలో ఎవరిజనాభా ఎంత? వారుపొందే అవకాశాలు ఎన్ని?జరగాల్సిన అభివృద్ధి ఎంత?ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి?తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి? పాలకపక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలాఉంది? ఎక్కడ అన్యాయం జరుగుతుంది?వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి? ప్రతిపక్షపాత్ర ఎలా ఉండాలి?ప్రసార సాధనాల పనితీరు ఎలా ఉండాలి?ప్రతిపౌరుడు బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలి? సమయానికనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి?ఇలా పలురకాల అంశాలపట్ల ప్రతిపౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది. అందుకే సామాజిక అంశాలు,రాజ్యాంగంపట్ల అవగాహన కల్పించే పాఠ్యాంశాలు,పాఠశాల విద్య నుండి వారివయసుకు తగినట్లుగా ప్రతితరగతిలో పొందుపరిచి,ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింపచేసేవిధంగా బోధనకొనసాగాలి.అలాగే ప్రసారసాధనాల ద్వారా ప్రతిఒక్కరిని చైతన్యపరిచే కార్యక్రమాలు చేపట్టాలి.

(మిగతా మంగళవారం సంచికలో)

## ఆర్‌బీఐ మాజీ గవర్నర్ వెంకట రమణన్ కన్నుమూత

- అనారోగ్యంతో కన్నుమూసిన వెంకటరమణన్
- చెన్నైలో తుదిశ్వాస విడిచిన ఆర్బీఐ మాజీ గవర్నర్
- గతంలో ఉన్నత స్థాయిలో సేవలు అందించిన వెంకటరమణన్

చెన్నై : భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) మాజీ గవర్నర్, ప్రముఖ ఆర్థికవేత్త ఎస్. వెంకటరమణన్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆయన శనివారం ఉదయం చెన్నైలోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. వెంకటరమణన్ వయసు 92 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎస్. వెంకటరమణన్ 1931లో తమిళనాడులోని నాగర్‌కోయిల్‌లో జన్మించారు.



వెంకటరమణన్ ఆర్బీఐ 18వ గవర్నర్‌గా సేవలు అందించారు. ఆయన 1990 నుంచి 92 వరకు రెండు సంవత్సరాల పాటు ఆ పదవిలో ఉన్నారు. అంతకు ముందు 1985 నుంచి 1989 వరకు కేంద్రంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా పని చేశారు. ఆర్బీఐ గవర్నర్ బాధ్యతలు చేపట్టక ముందు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగానూ వ్యవహరించారు. భారత ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న సమయంలో ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకటరమణన్ నిర్మాణాత్మక ఆలోచనలతో సరళీకృత ఆర్థిక విధానాలను ప్రవేశపెట్టారు. అప్పటి కేంద్ర ప్రభుత్వం చెల్లింపు నిల్వల సంక్షోభం ఎదుర్కొంటున్న సమయంలో తన ఆర్థిక మేధోశక్తితో ఆ సమస్యకు పరిష్కారాలు చూపారు.

# జాతీయ స్పైస్ కాన్ఫరెన్స్ ప్రారంభం

హైదరాబాద్ ఆల్-ఇండియా సుగంధ ద్రవ్యాల ఎగుమతిదారుల ఫోరమ్ యొక్క లాభాపేక్షలేని సాంకేతిక భాగస్వామి అయిన వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్, జాతీయ సుగంధ ద్రవ్యాల సదస్సు 2023 యొక్క 2వ ఎడిషన్ మొదటి రోజును ముగించింది. ఆహార సురక్షిత మసాలా దినుసులు - స్థిరమైన స్థిరమైన ఆదాయానికి మార్గం. ఈ సమావేశంలో నిపుణులు, పరిశ్రమల నాయకులు సుగంధ ద్రవ్యాల భద్రత, స్థిరత్వానికి సంబంధించిన కీలకమైన సమస్యలపై చర్చించారు. ప్రపంచ సుగంధ ద్రవ్యాల సంస్థ ఛైర్మన్ రామ్‌కుమార్ మీనన్, సుగంధ ద్రవ్యాల పరిశ్రమ యొక్క భద్రత మరియు సుస్థిరతను నిర్ధారించడంలో సమిష్టి కృషి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, పాల్గొనేవారికి సాదర స్వాగతం పలికారు. మా సుగంధ ద్రవ్యాల భద్రతను నిర్ధారించడం ఒక బాధ్యత మాత్రమే కాదు, మా రైతులు మరియు వినియోగదారుల కోసం ఒక స్థితిస్థాపకమైన, స్థిరమైన భవిష్యత్తును నిర్మించడానికి నిబద్ధత. అన్ని వాటాదారులకు మెరుగైన, మరింత స్థిరమైన ఆదాయానికి ప్రాప్యత ఉండేలా పరిశ్రమ కూడా నిర్ధారించాలి.

తన ప్రారంభోపన్యాసంలో, వ్యవసాయ మంత్రిత్వ శాఖ డైరెక్టరేట్ ఆఫ్ అరెకానట్ అండ్ స్పైస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ హోమీ చెరియన్ మాట్లాడుతూ మసాలాలు ఆర్థిక వృఎద్ధికి ముఖ్యమైన డ్రైవర్. సుస్థిర వృద్ధి ఆహార భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఈ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వ విధానాలు నిర్దేశించబడ్డాయి. సురక్షితమైన మసాలా సాగును ప్రోత్సహించడానికి రీసెర్చ్ స్పైసెస్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ ఎ బి రెమశ్రీ అంతర్దృష్టులను పంచుకున్నారు. మసాలా పరిశ్రమలో ఆహార భద్రత అనేది చర్చించబడదు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు సురక్షితమైన, అధిక నాణ్యత గల సుగంధ ద్రవ్యాలను అందించడానికి మా వ్యూహాలు నిబద్ధతను ప్రతిబింబించాలి అని ఆయన పేర్కొన్నారు. అదనంగా, ఎన్ఎస్‌సి 2023 కోసం వ్యాపార కమిటీ ఛైర్మన్ చెరియన్ జేవియర్ మాట్లాడుతూ ఆహార సురక్షిత మసాలా దినుసులు- స్థిరమైన, స్థిరమైన ఆదాయానికి మార్గం' అనే అంశం కేవలం కాన్ఫరెన్స్ ఫోకస్ మాత్రమే కాదు; ఇది మా పిలుపు పరిశ్రమ మన భవిష్యత్తును బాధ్యతాయుతంగా, స్థిరంగా రూపొందించడానికి. నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్ 2023 అనేది సుగంధ ద్రవ్యాల రంగం యొక్క భద్రత, సుస్థిరతను నిర్ధారించడానికి సహకారం, సంభాషణలను పెంపొందించే కీలకమైన సంఘటనగా వాగ్దానం చేస్తుంది. సెషన్ యొక్క రెండవ రోజు మెరుగైన ఇన్పుట్ నిర్వహణ, ఉత్పాదకతను మెరుగుపరచడం, వినూత్న ప్రక్రియలు మరియు మార్కెట్ ట్రెండ్లు, మసాలా దినుసుల వినూత్న ప్యాకేజింగ్: సవాళ్లు, అవకాశాలు వంటి అంశాలపై



మరిన్ని అంతర్దృష్టులను ప్రదర్శిస్తుంది. ఆహార-సురక్షిత పద్ధతులు సుగంధ ద్రవ్యాల రైతులకు స్థిరమైన, స్థిరమైన ఆదాయానికి దారితీసే భవిష్యత్తు కోసం ఆకర్షణీయమైన చర్చలు, నిపుణుల అంతర్దృష్టులు, కార్యాచరణ వ్యూహాలను పాల్గొనేవారు ఊహించవచ్చు.

నేషనల్ స్పైస్ కాన్ఫరెన్స్ 2023 పరిశ్రమ నాయకులు, నిపుణులు, వాటాదారులకు చర్చలలో పాల్గొనడానికి, మొత్తంగా మసాలా రంగాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో వ్యూహాలను అమలు చేయడానికి ఒక వేదికను అందిస్తుంది. నేషనల్ సస్టైనబుల్ స్పైస్ ప్రోగ్రామ్ తో అనుబంధించబడిన సుమారు 25,000 మంది రైతులకు సమిష్టిగా ప్రాతినిధ్యం వహిస్తున్న వివిధ ఎఫ్‌పీఓలు ఎన్‌జీఓలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. నేషనల్ సస్టైనబుల్ స్పైస్ ప్రోగ్రామ్ అనేది వరల్డ్ స్పైస్ ఆర్గనైజేషన్ యొక్క ప్రముఖ చొరవ, ఇది భారతదేశంలో ఆహార-సురక్షితమైన, స్థిరమైన సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిని పెంపొందించడంపై దృష్టి పెడుతుంది, అదే సమయంలో స్థిరంగా ఉత్పత్తి చేయబడిన ఈ వస్తువులకు మార్కెట్ యాక్సెస్ను కూడా సులభతరం చేస్తుంది.

## జీ థియేటర్‌లో 'జనతా రోషన్‌పురా'



ప్రముఖ నటుడు మరియు నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా పూర్వ విద్యార్థి, వీరేంద్ర సక్సేనా 1985లో 'మాస్సే సాహిబ్'తో పెద్ద తెరపై తన నటనను ప్రారంభించాడు, అయితే అతని విశిష్టమైన మరియు బహుముఖ కెరీర్లో ఒక స్థిరమైన అంశం థియేటర్పై అతని ప్రేమ. జీ థియేటర్ యొక్క 'జన తా రోషన్పురా' ఆ అభిరుచిని పరిపూర్ణంగా చూపుతుంది. అతని భార్య మరియు సహచర థియేటర్ ఎక్స్పోనెంట్ సమతా సాగర్ రాసిన పదునైన హిందీ టెలిప్లే ఇప్పుడు కన్నడ మరియు తెలుగులో ప్రసారం చేయబడుతోంది. టెలిప్లే గురించి సక్సేనా మాట్లాడుతూ, ఈ టెలిప్లే నష్టాన్ని ఎదుర్కొని, చీకటిలో వెండి లైనింగ్ను కనుగొన్న ఎవరికైనా మరియు కథకు ప్రధానమైన సంబంధాలను మరియు దాని ఉత్తేజకరమైన సందేశాన్ని దక్షిణాది ప్రేక్షకులు గుర్తిస్తారని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. ఆశిస్తున్నాము.

'జనతా రోషన్పురా'లో, సక్సేనా తన అల్లుడితో కలిసి ఉండలేక, చనిపోయిన తన కుమార్తె పంజా కోరికను తీర్చడానికి అతనితో ఒక సంవత్సరం గడపవలసి వచ్చిన ఒక తండ్రిని కోల్పోయాడు. కథనంలోని శోకం యొక్క థ్రెడ్ మాత్రమే కాకుండా, ఇద్దరు వ్యక్తుల భాగస్వామ్య నష్టం వారిని మరింత దగ్గర చేసే విధానానికి కూడా ప్రేక్షకులు సంబంధం కలిగి ఉంటారని ఆయన చెప్పారు. అతను జోడించాడు, తల్లిదండ్రుల అసమ్మతి యొక్క ఇతివృాఎత్తం మనకు చాలా సుపరిచితం, అయితే ఈ కథ తన కుమార్తె ఎంచుకున్న వ్యక్తిపై ఆగ్రహం వ్యక్తం చేసిన తండ్రి, గౌరవించడం మరియు అతనిని ఎలా ఇష్టపడతాడో కూడా వర్ణిస్తుంది. ఈ మార్పు క్రమంగా మరియు హాస్యభరితంగా జరుగుతుంది. అతను ఇంకా సక్సేనా ఇలా వివరించాడు, వారు నిరంతరం గొడవ పడుతుంటారు మరియు ఇంటి అంతటా ఒక గీతతో తమ ఖాళీలను కూడా విభజిస్తారు. గీతను దాటడానికి 'అపరాధి' టీ లేదా అల్పాహారం సిద్ధం చేయాలి, కానీ చివరికి, వారు పంజా కోరుకున్నట్లుగానే దగ్గరవుతారు.

వారు ప్రారంభిస్తారు. ఒకరి గురించి ఒకరు చింతిస్తూ ఉంటారు. అల్లుడు నా పాత్రను ఒంటరిగా వదిలేయడం అతనికి ఇష్టం లేదు, నేను అతనికి సరిపోయే వ్యక్తిని వెతకడానికి ప్రయత్నిస్తాను! ఇది హాస్యంతో పరిష్కరించబడిన తీవ్రమైన ఇతివృాఎత్తం మరియు ప్రతి ఒక్కరినీ మెప్పిస్తుంది. సక్సేనా సినిమా ప్రేక్షకులకు అందించని ఇతివృాఎత్తాల స్పెక్ట్రమ్ను ప్రేక్షకులకు అందిస్తుందని మరియు విశదీకరించింది, ఉదాహరణకు మామగారు మరియు అల్లుడు మధ్య ఉన్న సంబంధం ఇంత లోతుగా అన్వేషించబడలేదు. థియేటర్ విభిన్న దృాఎక్కోణాలను మరియు సాపేక్ష పాత్రలను అందిస్తుంది. మనం తరచుగా పెద్ద తెరపై చూడలేము. అందుకే బహుభాషా టెలిప్లేలు ఇప్పుడు సహజంగా మారాలని మరియు అందరికీ చేరువ కావాలని నేను నమ్ముతున్నాను. మంచి కథ విషయంలో భాషాపరమైన అడ్డంకులు ఉండకూడదు. రంగస్థలం కోసం వీరేంద్ర సక్సేనా స్వయంగా దర్శకత్వం వహించారు మరియు సంజయ్ ఝా చిత్రీకరించారు, 'జన తా రోషన్పురా' రవి మహాశబ్దే మరియు సమతా సాగర్ కూడా నటించారు. ఇది నవంబర్ 26న ఎయిర్టెల్ థియేటర్, డిష్ టీవీ రంగ్మంచ్ యాక్టివ్ డి2హెచ్ రంగ్మంచ్ యాక్టివ్లో ప్రసారం చేయబడుతుంది.

# ఒరాఫో జ్యుయల్స్ ఇ-స్టోర్ ఆవిష్కరణ



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో మొదటి వెండి ఆభరణాల బ్రాండు ఒరాఫో జ్యుయల్స్. 2018 లో ఒరాఫో వారి మొదటి షోరూం సోమాజిగూడ, హైదరాబాద్ వద్ద ప్రారంబించారు. 92.5 విలువైన వెండి ఆభరణాల ఉత్పత్తులను ఒరాఫో బ్రాండ్ పేరిట విక్రయిస్తున్నాది. ఒరాఫో గత అయిదు సంవత్సరాలుగా తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పురోగమిస్తున్నాది. ప్రతి వేడుకకు ప్రతి మహిళ కోరుకునే అద్భుతమైన కళాత్మకతతో రూపొందిన వెండి ఆభరణాలు అందించేలా హైదరాబాద్ సుచిత్ర క్రాస్ రోడ్స్ వద్ద రెండవ షోరూం, ఏఎస్.రావు నగర్ మెయిన్ రోడ్ లో మూడవ షోరూం ఆరంభించింది. ప్రస్తుత పోకడలకు (ట్రెండ్స్) అనుగుణంగా ఒరాఫో ఈరోజు ఆన్ లైన్ ద్వారా ఆభరణాలను కొనుగోలు చేసే ప్రత్యేక ఇ-కామర్స్ వెబ్ సైట్‌ను సోమాజిగూడ సర్కిల్ వద్ద నున్న ఫ్లాగ్ షిప్ షోరూంలో ఆవిష్కరించినది. ఈ వెబ్ సైట్‌ను కుమారి కావ్య కళ్యాణ్ రాం, సినీ నటి బలగం మూవీ ఫేం ఆవిష్కరించారు. ఒరాఫో జ్యువెల్స్ తన స్వతంత్ర ఇ-కామర్స్ వెబ్సైట్ ఒరిఫోజువెల్స్.ఇన్ ప్రారంభించినది.

ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారులు తమకు నచ్చిన వెండి ఆభరణాలను ఎక్కడనుంచి అయిన ఈ వెబ్ సైట్ ద్వారా కొనుగోలు చేసే అవకాశం కలుగుతుంది. ఈసందర్భంగా ఒరాఫో జ్యుయల్స్ డైరెక్టర్ కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ 5 ఏళ్ల క్రితం కస్టమైజ్డ్ డిజైనర్ విలివైన ఆభరణాలు కొనుగోలుచేసే నూతన విధానానికి తెరతీసాము అన్నారు. ఇప్పుడు రావు నగర్ మెయిన్ రోడ్ , హైదరాబాద్ లోని మా మూడవ షోరూం ద్వారా తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ అంతటా ఫ్రాంచైజీ పద్దతిలో త్వరలో ప్రత్యేక షోరూంలు ప్రారంభిస్తామని తెలిపారు. బంగారం ధరలు పెరగటం, ఖాతాదారుల ఆర్థిక వ్యవస్తను దెబ్బతీయడం వంటి కారణాలతో వెండి ఆభరణాలకు బాగా గిరాకి పెరిగింది. బస్నారు ఆభరణాలకు బదులుగా వినూత్న రీతిలో వెండి ఆభరణాలు ఉద్భవించాయి. ఒరాఫో గత అయిదు సంవత్సరాలుగా ఏటా 25% స్థిరమైన వృద్ధిని సాదిస్తున్నాది. వెండి ఆభరణాల విభాగాలో ఒరాఫో సుస్థిరతను బ్రాండ్ ఇమేజ్ సాధించినది. కనుకనే ఆశాజనకమైన, లాభదాయకమైన ఈ వ్యాపారంలో అడుగు పెట్టుటకు ఆసక్తికల యజమానులను ఒరాఫో ఆహ్వానిస్తున్నాది. రాబోయే 3 సంవత్సరాలలో దక్షిణ భారత దేశంలో 25 షోరూమ్ లు ప్రారంభించాలనే లక్ష్యం కలిగి ఉన్నది.

యూజర్ ఫ్రెండ్లీ, డిజైన్ రిచ్ వెబ్‌సైట్, ఆభరణాల రకాలు యొక్క సులభమైన సమాచారం , వీడియో కాల్ సౌకర్యం స్లాట్ బుకింగ్ ద్వారా కలెక్షన్లను చూసే సౌకర్యం, అన్ని చెల్లింపుల గేట్వేలు అందుబాటులో ఉన్నాయి, భారతదేశంలో ఉచిత షిప్పింగ్, అంతర్జాతీయ షిప్పింగ్ సౌకర్యం కలదు. ఒరాఫో 5వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా తమ విలువైన ఖాతాదారులకు ఎంపిక చేసిన ఆభరణాలపైన 18% వరకు తగ్గింపుమని అందిస్తున్నది. లక్కీ డిప్ ద్వారా అయిదుగురు ఖాతాదారులకు ఒక్కొక్కరికి 250 గ్రాముల వెండి నాణాలు ఉచితంగా అందిస్తోంది. ఎన్ఆర్ఐఅం కస్టమర్లకు అందుబాటులో డిజైన్ల డిజిటల్ కేటలాగ్, వీడియో కాల్ ద్వారా షాపింగ్ సౌకర్యం.

## టెక్ ప్రపంచంలో సంచలనం

- సీఈవో ఆల్ట్‌మన్‌ను తొలగించిన చాట్‌జీపీటీ సృష్టికర్త ఓపెన్ ఏఐ
- ఆల్ట్‌మన్‌పై బోల్డన్ని ఆరోపణలు చేసిన ఓపెన్ ఏఐ
- విశ్వాసం కోల్పోయాడని, బోర్డు నిర్ణయాలకు అడ్డు పడుతున్నాడని ఆరోపణ
- నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుందని స్పష్టీకరణ



న్యూయార్క్ : టెక్ రంగంలో మరొక కుదుపు. విశ్వాసం కోల్పోయాడంటూ సీఈవో శామ్ ఆల్ట్‌మన్‌ను చాట్‌జీపీటీ సృష్టికర్త ఓపెన్ ఏఐ తొలగించింది. 38 ఏళ్ల ఆల్ట్‌మన్ చాట్‌జీపీటీ విడుదలతో టెక్ ప్రపంచంలో సంచలనం సృష్టించాడు. మానవ మేధను మరొక మెట్టు ఎక్కించిన ఆయన తొలగింపు ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా సంచలనమైంది. ఆల్ట్‌మన్ తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడం లేదని, స్థిరంగా, నిష్కపటంగా ఉండడం లేదని పేర్కొంది. బోర్డుతో జరుగుతున్న అంతర్గత చర్చల్లో అతను నిజాయతీగా ఉండడం లేదని, సరైన సమాచారం పంచుకోవడం లేదని పేర్కొన్న ఓపెన్ ఏఐ బోర్డు నిర్ణయాలకు కూడా ఆల్ట్‌మన్ అడ్డు పడుతున్నారని, ఓపెన్ ఏఐకి నాయకత్వం వహించే అతని సామర్థ్యంపై బోర్డుకు నమ్మకం లేదని తీవ్ర ఆరోపణలు చేసింది. చర్చాత్మక సమీక్ష ప్రక్రియ అనంతరం ఆయనను తొలగించినట్లు తెలిపింది. అంతే కాదు. ఈ నిర్ణయం తక్షణం అమలులోకి వస్తుందని తెలియజేసింది. మిస్సోరీలో జన్మించిన స్టాన్‌ఫోర్డ్ డ్రాపౌట్ అయిన ఆల్ట్‌మన్ నిరుడు విడుదల చేసిన చాట్‌జీపీటీ అతనికి విపరీతమైన స్టార్‌డమ్ తీసుకువచ్చింది. ఓపెన్ ఏఐలో టెక్ దిగ్గజం ఓపెన్ ఏఐ బిలియన్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టింది. ఇప్పుడు ఆ సాంకేతికతను మైక్రోసాఫ్ట్ తన బింగ్ సెర్చింజన్‌లో ఉపయోగిస్తోంది. ఓపెన్ ఏఐ తనను తొలగించడంపై ఆల్ట్‌మన్ ఎక్స్ ద్వారా స్పందించారు. ఓపెన్ ఏఐలో పని చేయడాన్ని తాను ఎంతో ఇష్టపడ్డానని తెలిపారు. వ్యక్తిగతంగా తనను మార్చేసిందని, ప్రపంచాన్ని కూడా కొద్దిగా మార్చిందని పేర్కొన్నారు. ప్రతిభావంతులైన వ్యక్తులతో కలసి పని చేయడాన్ని ఇష్టపడ్డానని తెలిపారు. 8 ఏళ్ల క్రితం తన అపార్ట్‌మెంట్‌లో తామందరం కలసి నిర్మించిన దాని గురించి తాను చాలా గర్వపడుతున్నట్లు చెప్పారు.

### టైమ్స్ వ్యాపార వేత్తల జాబితాలో
## ఓలా అధినేత భవిష్ అగర్వాల్



బెంగళూరు : ఓలా వ్యవస్థాపకుడు మరియు సిఈ ఓ భావిష్ అగర్వాల్ టైమ్100 క్లైమేట్ కు ఎంపికయ్యారు. 100 మంది అత్యంత వినూత్న వ్యాపార నాయకులను గుర్తించిన టమ్స్. ఇన్నోవేటర్స్ కేటగి రీ కింద ఫీచర్ చేయబడిన ఈ విజయం భవిష్ యొక్క నిబద్ధతను మరియు దేశం కోసం స్థిరమైన చలనశీలత దృష్టిని నడపడానికి అతని అత్యుత్త మ సహకారాన్ని ప్రదర్శిస్తుంది. ప్రతిష్ఠాత్మకమైన జాబితాలో భావిష్ను చేర్చడాన్ని ప్రస్తావిస్తూ, టైమ్ పేర్కొంది, భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భావించబడుతుంది మరియు స్థిరమైన రవాణాకు మారడానికి అత్యంత ముఖ్యమైనది. భారతదేశ రహదా రులపై దాదాపు 70% వాహనాలు మోపెడ్లు మరియు స్కూటర్లు, వాటిని విద్యుదీకరించడానికి భావిష్ అగర్వాల్ నాయకత్వం వహిస్తున్నారు.

# 22న రాకింగ్ డీల్స్ ఐపిఓ ప్రారంభం

హైదరాబాద్ : రాకింగ్‌డీల్స్ సర్క్యులర్ ఎకానమీ లిమిటెడ్ , వినియోగదారుల రిటైల్ స్పేస్‌లో అన్‌బాక్స్‌డ్, సర్టిఫైడ్ రిఫర్‌బిష్డ్, అదనపు ఇన్వెంటరీ ఉత్పత్తుల కోసం భారతదేశం యొక్క అంకితమైన బి2బి సోర్సింగ్ ప్లాట్‌ఫారమ్, ఈ రోజు తన ప్రారంభ పబ్లిక్ ఆఫర్ నవంబర్ 22, బుధవారం ప్రారంభమవుతుంది. 2023. యాంకర్ భాగం మంగళవారం, నవంబర్ 21, 2023న తెరవబడుతుంది మరియు ఇష్యూ నవంబర్ 24, 2023 శుక్రవారంతో ముగుస్తుంది. కంపెనీ సుమారు రూ. ఇష్యూ నుండి 21 కోట్లు (ఎగువ ధర బ్రాండ్‌పై),

ROCKING DEALS

నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఎమర్జ్‌తో జాబితా చేయబడాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇష్యూ ధర పరిధి రూ. 136 రూ. ఒక్కో షేరుకు 140. కార్పొరేట్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఇష్యూ కోసం బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్. ఐపిఓలో బుక్-బిల్డింగ్ రూట్ ద్వారా రూ. 10/- ముఖ విలువ కలిగిన 15 లక్షల ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ ఉంటుంది. యాంకర్ మరియు క్యూఐబి పోర్షన్ కోసం 7 లక్షల షేర్లు రిజర్వ్ చేయబడ్డాయి, అయితే హెచ్ఎన్ఐ పోర్షన్ 2.15 లక్షల ఈక్విటీ షేర్లు మరియు రిటైల్ పోర్షన్ ఖాతాలు 5 లక్షల షేర్లు.

ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయాన్ని వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, బ్రాండ్ పొజిషనింగ్, మార్కెటింగ్, అడ్వర్టైజింగ్, సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించుకోవాలని ఆర్డీసీఈఎల్ యోచిస్తోంది.

## ఐఎండిబిలో నయనతార బర్త్ డే



నయనతార రెండు దశాబ్దాల క్రితం, సత్యన్ అంతికాద్ దర్శకత్వం వహించిన మనస్సినక్కరేలో, జయరామ్, శీలాతో కలిసి నటించింది. గజిని, చంద్రముఖి, రప్పకల్, జవాన్, నానుమ్ రౌడీదాన్, ఆరమ్ వంటి ఇతర చిత్రాల్లో ఆమె అద్భుతమైన నటనను చూడవచ్చు. నయనతార తదుపరి అన్నపూర్ణి: ది గాడెస్ ఆఫ్ ఫుడ్ చిత్రంలో కనిపించనుంది, అక్కడ ఆమె సత్యరాజ్, కె.ఎస్. రవికుమార్‌తో నటించనుంది. అత్యధిక రేటింగ్ పొందిన నయనతార టాప్ 12 చిత్రాల జాబితా 1. తణి ఒరువన్ - 8.4 2. సూపర్ - 8.1 3. ఆరమ్ - 7.7 4. రాజా రాణి - 7.6 5. గజిని - 7.5, 6. మాయ - 7.5, 7. శివాజీ - 7.5, 8. మనస్సినక్కరే - 7.5, 9. యారది నీ మోహిని - 7.3, 10. ఇమైక్కా నొడిగళ్ - 7.3, 11. కొలమావు కోకిల - 7.3, 12. బిల్లా - 7.3

# షెరటన్ హోటల్ వార్షిక ట్రీ లైటింగ్ వేడుక

హైదరాబాద్, - ప్రీమియం డెస్టినేషన్ అయిన షెరటాన్ హైదరాబాద్ హోటల్ తన వార్షిక ట్రీ లైటింగ్ వేడుకను నిర్వహించింది. ఐదు నక్షత్రాల హోటల్లో లైట్లు, సంగీతం మరియు ఉల్లాసంగా మిరుమిట్లు గొలిపే ప్రదర్శనతో పండుగ ఉత్సాహం ముందుగానే వచ్చేసింది. ఈ కార్యక్రమానికి సామాజికవేత్తలు, మీడియా ప్రముఖులు, ప్రభావశీలులు మరియు కార్పొరేట్ అతిథులతో కూడిన ప్రముఖ ప్రేక్షకులు హాజరయ్యారు. క్రిస్మస్ పాటలు పాడే పిల్లల మంత్రముగ్ధులను చేసే స్వరాలతో సాయంత్రం ప్రారంభమైంది, ఇది సెలవుల స్ఫూర్తితో ప్రతిధ్వనించే హృదయపూర్వక వాతావరణాన్ని సృాఎష్టించింది. హాజరైన వారు శాంతా క్లాజ్తో సంభాషించడంలో ఆనందాన్ని పొందారు, ఉత్సవాలకు ఇంద్రజాలాన్ని జోడించారు. సాయంత్రం ముఖ్యాంశం ఆహ్లాదకరమైన హార్స్ డి ఓయూవ్రెస్ మరియు వైన్ సేకరణ, అతిథులందరికీ ఆహ్లాదకరమైన పాక అనుభవాన్ని అందించింది.

ఈ ఈవెంట్ దాని పోషకులకు చిరస్మరణీయమైన క్షణాలను సృష్టించడానికి హోటల్ యొక్క నిబద్ధతను ప్రదర్శిం చింది. మారియట్ ఇంటర్నేషనల్ క్లస్టర్ జనరల్ మేనేజర్ ప్రణయ్ వెర్దియా ప్రతిష్ఠాత్మకమైన సం ప్రదాయంపై తన ఆలోచనలను పంచుకున్నారు, షెరటాన్ హైదరాబాద్ హోటల్లో ప్రతి సంవత్సరం చెట్టును వెలిగించే సంప్రదాయం చాలా ప్రియమైన ఆచారంగా మారింది.

ఈ సంవత్సరం వేడుకలు పండుగ ఆనందంతో, ప్రకాశవంతమైన చిరునవ్వులతో నిండి ఉన్నాయి, మరియు భాగస్వామ్య భావన మరియు సహృాదయత. ఉత్తేజకరమైన ఉత్సవాలతో నిండిన ఒక నెలను మేము ప్రారంభిస్తున్నందున, మాతో చేరడానికి మరియు షెరటాన్ హైదరాబాద్



హోటల్లో ఈ సీజన్లో ఆనందాన్ని పొందాలని మేము మీకు హృాఎదయపూర్వక ఆహ్వానాన్ని అందిస్తున్నాము అని అన్నారు.

## ఏఐపై అమెజాన్ దృష్టి

- అలెక్సా విభాగంలో కోతలు
- అలెక్సా విభాగంలో కొన్ని వందల మంది ఉద్యోగుల తొలగింపు
- వాణిజ్య ప్రాధాన్యాలకు అనుగుణంగా మార్పులు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధి వెల్లడి



న్యూయార్క్ : కృత్రిమ మేధ (ఏఐ)పై దృష్టి పెట్టిన అమెరికా టెక్ దిగ్గజం అమెజాన్ తన అలెక్సా వాయిస్ యూనిట్ విభాగంలో కోతలకు తెర తీసింది. మారిన వాణిజ్య ప్రాధాన్యాలు, జనరేటివ్ ఏఐపై దృష్టి మళ్లించడం తదితర కారణాలతో అలెక్సా వాయిస్ అసిస్టెంట్ విభాగంలో సిబ్బందిని తొలగిస్తున్నట్లు శుక్రవారం తెలియజేసింది. అలెక్సా విభాగంలోని కొన్ని వందల మందిని అమెజాన్ తొలగించినట్లు సమాచారం. ఎంత మందికి ఉద్వాసన పలికారో వెల్లడించేందుకు అమెజాన్ ప్రతినిధి నిరాకరించారు. 'వ్యాపార ప్రాధాన్యాలకు అనుగుణంగా కస్టమర్లు కోరుకునే వాటిపై మా శక్తియుక్తులను మళ్లిస్తున్నాం. ఇందులో భాగంగా వనరులను పెంచుకుని, జనరేటివ్ ఏఐపై దృష్టి పెట్టాం' అని అలెక్సా, ఫైర్ టీవీ వైస్ ప్రెసిడెంట్ డేనియల్ రాష్ పేర్కొన్నారు. ఫలితంగా కొన్ని కార్యక్రమాలకు ముగింపు పలకవలసి వస్తోందని చెప్పారు. ఈమధ్య కాలంలో అమెజాన్ మ్యూజిక్, గేమింగ్ విభాగాలకు వనరుల కేటాయింపు తగ్గించింది. చిన్న చిన్న హింట్లతో భారీ సాఫ్ట్‌వేర్స్ రూపొందించగలిగే జనరేటివ్ ఏఐపై ప్రస్తుతం టెక్ కంపెనీలు దృష్టి పెడుతున్నాయి.

## గ్రీన్ వాషింగ్ ఇక ఉండదు




ముంబై : పర్యావరణ / గ్రీన్ క్లెయిమ్‌లపై సమగ్ర ముసాయిదా మార్గదర్శకాలను ఆవి ష్కరించడం ద్వారా పర్యావరణ ప్రకటనలలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించే దిశగా అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కీలక అడుగులు వేసింది. ముసాయిదా మార్గదర్శకాలపై 2023 డిసెంబర్ 31 వరకు ప్రజాభిప్రాయం (ఫీడ్‌బ్యాక్) తెలియజేయవచ్చు, ఆ తరువాత అవి ఖరారు చేయ బడతాయి. పర్యావరణ నిపుణులతో సహా బహుళ-రంగాల సంబంధితుల టాస్క్ ఫోర్స్ చే అభివృద్ధి చేయబ డిన ఈ మార్గదర్శకాలు వాణిజ్య ప్రకటనలు గ్రీన్‌వాషింగ్ పద్ధతులకు దూరంగా ఉండేలా చూసేందుకు ఉద్దేశించబడ్డాయి. ముసాయిదా మార్గదర్శకాలు వాస్తవమైన, సాక్ష్యం-ఆధారిత పర్యావరణ క్లెయిమ్‌లను ప్రదర్శించడానికి ప్రకటనదారులకు స్పష్టమైన ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేశాయి. పర్యావరణ క్లెయిమ్‌లలో ఒక ఉత్పత్తి లేదా సేవ పర్యావరణంపై తటస్థ లేదా సానుకూల ప్రభావాన్ని చూపుతుందని లేదా సృష్టిస్తుందని సూచించే క్లెయిమ్లను కలిగి ఉంటుంది, అంటే అదే ఉత్పత్తి లేదా సేవ లేదా పోటీ ఉత్పత్తి యొక్క మునుపటి సంస్కరణ కంటే పర్యావరణానికి తక్కువ హాని కలిగిస్తుంది లేదా నిర్దిష్టంగా పర్యావరణ ప్రయోజనాలు కలిగిఉంటుంది. పర్యావరణ / గ్రీన్ క్లెయిమ్‌లు స్పష్టంగా లేదా అవ్యక్తంగా ఉండవచ్చు. అవి ప్రకటనలు, మార్కెటింగ్ మెటీరియల్, బ్రాండింగ్ (వ్యాపార సంస్థలు, వ్యాపార పేర్లతో సహా), ప్యాకేజింగ్ లేదా వినియోగదారులకు అందించిన ఇతర సమాచారంలో కనిపించవచ్చు.

# 164వ స్టోర్‌ను ప్రారంభించిన రాయల్ ఓక్ ఫర్నిచర్



హైదరాబాద్ : భారతదేశంలోని ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్ ఓక్ ఫర్నిచర్, నాచారంలో తమ కొత్త స్టోర్ను ప్రారంభించడం ద్వారా హైదరాబాద్లో తమ కార్యకలాపాలను విస్తరించింది. రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ విజయ్ సుబ్రమణ్యం, మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం, ఇరినా మోసెస్- హెడ్ హోమ్ డెకర్, నరేష్ - స్టేట్ హెడ్- ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్, తిలక్- విజువల్ హెడ్ మర్చండైజింగ్ ప్రశాంత్ కోటియన్ హెడ్- సేల్స్ మర్చండైజింగ్ సమక్షంలో ఈ స్టోర్ ప్రారంభోత్సవం జరిగింది.

రాయల్ ఓక్ ఫర్నిచర్ చైర్మన్ శ్రీ విజయ సుబ్రమణ్యం మాట్లాడుతూ, కస్టమర్లకు సరసమైన ధరలలో అత్యుత్తమ ఫర్ని చర్ అందించాలనే రాయల్ ఓక్ నిబద్ధతకు ప్రాతినిధ్యం వహించే మా సరికొత్త స్టోర్ను ప్రారం భించడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఈ స్టోర్ అధిక-నాణ్యత ఫర్నిచర్తో నిజంగా అసాధారణమైన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది అని అన్నారు.

ఈ స్టోర్ అమెరికా, ఇటలీ, టర్కీ, మలేషియా మరియు భారతదేశం నుండి అత్యుత్తమమైన మరియు అత్యంత ప్రత్యేకమైన ఫర్నిచర్ను ప్రదర్శిస్తుంది. వీటితో పాటుగా క్యూరేటెడ్ ప్రత్యేకమైన కంట్రీ కలెక్షన్‌ని సైతం ప్రదర్శిస్తుంది. రాయల్ ఓక్ టీమ్ను అభినందించిన మేనేజింగ్ డైరెక్టర్ మథన్ సుబ్రమణ్యం మాట్లాడుతూ, నాచారం స్టోర్ సిబ్బంది విజయవంతంగా కొనసాగాలని కోరుకుంటున్నానన్నారు. రాయల్ ఓక్ ప్రస్తుతం బెంగళూరు, హైదరాబాద్, ముంబై, కోల్కతా, చెన్నై, న్యూ ఢిల్లీ మరియు అహ్మదాబాద్ వంటి 116 కంటే ఎక్కువ ప్రదేశాలలో కార్యకలాపాలు నిర్వహిస్తుంది.

## డిసెంబర్ 4 నుంచి బ్యాంకుల్లో సమ్మె సైరన్

### సమ్మె కార్యాచరణకు సిద్ధమవుతున్న బ్యాంకులు

న్యూఢిల్లీ : దేశంలోని వివిధ బ్యాంకులు సమ్మె కార్యాచరణకు సిద్ధం అవుతున్నాయి. డిసెంబర్ 4 నుంచి 11 వరకు బ్యాంకు ఉద్యోగుల సమ్మె జరగనున్నది. ఈ మేరకు అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. బ్యాంకుల్లో తగినంత మంది శాశ్వత సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది సేవలకు స్వస్తి పలకాలన్నది బ్యాంకు ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్. తాత్కాలిక ఉద్యోగుల వల్ల బ్యాంకు ఖాతాదారుల కీలక సమాచారం ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని బ్యాంకు ఉద్యోగ సంఘాలు అంటున్నాయి. డిసెంబర్ 4న ఎస్బీఐ, పీఎన్బీ, పంజాబ్ అండ్ సింధ్ బ్యాంక్ సమ్మె చేయనున్నాయి. 5న బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, 6న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్ ఉద్యోగులు సమ్మె చేయనున్నారు.





# తెలంగాణ ఎన్నికల పర్వం




# 3న రాజస్థాన్‌లో కాంగ్రెస్ 'ఛూ మంతర్'

- ప్రధాని మోడీ ధీమా
- కాంగ్రెస్ ఎక్కడికి వెళితే అక్కడ నేరాలు, ఘోరాలే
- ప్రధాని నిశిత విమర్శ
- గెహ్లాట్‌ను జాదూగర్‌గా అభివర్ణించిన మోడీ
- రాజస్థాన్ మాంత్రికుడికి వోట్లు పడవని జోస్యం



జైపూర్ : అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఐదు రాష్ట్రాల్లో ఒకటైన రాజస్థాన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజస్థాన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో నరేంద్ర మోడీ మరొక సారి కాంగ్రెస్ పార్టీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ పార్టీ ఏ రాష్ట్రంలో అడుగు పెడుతుందో అక్కడ నేరాలు, అవినీతి రాజ్యం ఏలుతాయని మోడీ ఆరోపించారు. ప్రధాని మోడీ విమర్శించారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్‌ను ప్రధాని మోడీ జాదూగర్ (మాయగాడు)గా అభివర్ణించారు. రాష్ట్రంలో డిసెంబర్ 3న (ఎన్నికల ఫలితాలు వచ్చే రోజు) కాంగ్రెస్ పార్టీ మటుమాయం కావడం (ఛూ మంతర్) ఖాయమని ప్రధాని మోడీ ధీమా వ్యక్తం చేశారు. ఒక వైపు భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఎదుగుతోందని, మరొక వైపు రాజస్థాన్‌లో గత ఐదు సంవత్సరాలలో ఒక వైపు భారత్ ఈ ప్రపంచానికి ఒక నాయకుడిలా ఎదిగితే, రాజస్థాన్‌లో మాత్రం అవినీతి, అల్లర్లు, నేరాలు పెచ్చుమీరిపోయాయని ఆయన విమర్శించారు. భరత్‌పూర్‌లో జరిగిన భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మోడీ తమ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకుంటుందని హామీ ఇచ్చారు.

ఇది మోడీ గ్యారంటీ అని ఆయన అన్నారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం నేరస్తులను చూసీ చూడనట్లుగా వదిలేసి మహిళలపై దాడులు, మత ఘర్షణలకు కారణమైందని ఏమి జరిగిందో మీ అందరికీ తెలుసునని ఆయన అన్నారు. రాజస్థాన్‌ను అవినీతి, అల్లర్లు, నేరాల్లో కాంగ్రెస్ అగ్రగామిగా నిలిపిందని మోడీ విమర్శించారు. అందుకే రాజస్థాన్ మాంత్రి కుడికి (గెహ్లాట్) వోట్లు పడవని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ ఎక్కడ వచ్చినా ఉగ్రవాదులు, నేరగాళ్లు, అల్లరి మూకలను వదులు తారని ప్రధాని మోడీ విమర్శించారు.

కాంగ్రెస్‌కు బుజ్జగింపులే సర్వస్వం అని ఆయన ఆరోపించారు. మీ ప్రాణాలను పణంగా పెట్టినా బుజ్జగింపుల కోసం కాంగ్రెస్ ఎంత వరకైనా వెళ్లగలదని కూడా మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ ఐదు సంవత్సరాల పాలనలో రాష్ట్రంలో మహిళలు, దళితులపై అత్యధికంగా నేరాలు జరిగాయని ఆయన అన్నారు. కనుక ఈసారి దళితులు కాంగ్రెస్‌కు వోటు వేయబోరని ఆయన అన్నారు. రాజస్థాన్‌లోని 200 అసెంబ్లీ సీట్లకు ఈ నెల 25న అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగుతోంది. ఇప్పటికే పలు ఒపీనియన్ పోల్స్ ఈసారి బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని తేల్చేశాయి. కానీ కాంగ్రెస్ పార్టీ మాత్రం మరొక సారి గెలుస్తామనే ధీమాలో ఉంది. రాష్ట్రంలో ఐదు సంవత్సరాలకు ఒక సారి ప్రభుత్వాల్ని మార్చేసే సంప్రదాయం ఉండడంతో దానిని క్యాష్ చేసుకోవాలని బీజేపీ ప్రయత్నిస్తోంది.

## రాహుల్ గాంధీపై పరువునష్టం కేసు వేసిన

# బీజేపీ నేతకు కీలక పదవి

- మోడీ ఇంటి పేరుపై చేసిన వ్యాఖ్యలపై రాహుల్‌పై పూర్ణేశ్ మోడీ కేసు
- దాద్రా నగర్ హవేలి, డామన్ డయూలకు ఇన్‌చార్జిగా నియామకం
- జేపీ నడ్డా పేరిట వెలువడిన ఉత్తర్వులు



న్యూఢిల్లీ : మోడీ ఇంటి పేరుపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నేత పూర్ణేశ్ మోడీ పరువునష్టం దావా వేసిన సంగతి విదితమే. ఆ కేసులో రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. ఆ క్రమంలో రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం కోల్పోయారు. అయితే, సుప్రీం కోర్టు ఆయనకు ఊరట ఇచ్చింది. కింది కోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది. దీంతో, రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని మళ్లీ పునరుద్ధరించారు.

మరొక వైపు రాహుల్‌పై కేసు వేసిన పూర్ణేశ్ మోడీకి పార్టీ హైకమాండ్ కీలక పదవి అప్పగించింది. దాద్రా నగర్ హవేలి, డామన్ డయూలకు ఇన్‌చార్జిగా నియమించింది. కో ఇన్‌చార్జిగా దుష్యంత్ పటేల్‌ను నియమించింది. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పేరిట ఉత్తర్వులు వెలువడ్డాయి. వారి నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ఉత్తర్వుల్లో తెలియజేశారు.

# నేడు వరల్డ్ కప్ ఫైనల్

- ఇండియా బలాబలాలు, అవకాశాలు ఇవే
- రోహిత్ శర్మ కెప్టెన్సీ, కోహ్లీతో పాటు ఇతర బ్యాట్స్‌మెన్ల దూకుడు
- షమీ భీకర ఫామ్ టీమ్‌కు కలసి వచ్చే మరో అంశం
- హార్దిక్ పాండ్యా గైర్హాజరీతో సమస్యకు అవకాశం
- నూతనోత్తేజంతో ఉరకలేస్తున్న ఆస్ట్రేలియా నుంచి పొంచి ఉన్న ప్రమాదం
- ఆస్ట్రేలియా బౌలర్లతో అప్రమత్తంగా ఉండాలంటున్న నిపుణులు





అహ్మదాబాద్ : వరల్డ్ కప్ సాధించి చరిత్ర సృష్టించేందుకు భారత్ అడుగు దూరంలో నిలిచింది. అవతలి వైపు ఉన్నది ఆస్ట్రేలియా! పక్కా ప్రొఫెషనల్ టీమ్! విజయం కోసం చివరి వరకు పోరాడుతుంది. ఇప్పటికే ఐదు సార్లు జగజ్జేతగా నిలిచిన చరిత్ర ఆస్ట్రేలియా సొంతం. ఫైనల్‌లో రెండు జట్ల మధ్య భీకర పోరు తప్పదు. చివరిసారిగా 2003లో భారత్ ఆస్ట్రేలియాతో తలపడి ఓటమి చవి చూసింది. ఏకంగా 125 పరుగుల తేడాతో కప్పు చేజార్చుకుంది. కానీ, భారత్ ఈసారి అద్భుత ఫామ్‌లో ఉం ది. ఓటమి మఅన్నదే లేకుండా దూసుకుపోతోంది. మరి భారత్‌కు ఉన్న బలాలు, బలహీనతలు, విజయావకాశాలు ఏమిటో ఒక సారి చూద్దాం.

**బలాలు**

కెప్టెన్ రోహిత్ శర్మ దూకుడుతో ఆడుతూ భారత్‌కు శుభారంభం ఇస్తున్నాడు. ఇప్పటి వరకు ఏకంగా 550 పరుగులు చేశాడు. రోహిత్ శర్మ కెప్టెన్సీ భారత్‌కు మరొక ప్రధాన బలం. మ్యాచ్‌లలో సందర్భానికి తగినట్లు బౌలర్లను రొటేట్ చేస్తూ విజయాలను అందిస్తున్నాడు. విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ కూడా పలు సందర్భాల్లో తమ అద్భుత ఇన్నింగ్స్‌తో భారత్ ఆధిపత్యాన్ని నిలబెట్టారు. వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో భారత బౌలింగ్ స్క్వాడ్‌కు మహ్మద్ షమీ పర్యాయపదంగా మారాడు. దీనికి తోడు జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, ముహ్మద్ సిరాజ్ కూడా కీలక సమయాల్లో వికెట్లు తీసి భారత్ విజయానికి బాటలు వేశారు.

**బలహీనతలు**

భారత్ ఎంత శత్రు దుర్భేద్యంగా ఉన్నప్పటికీ కొన్ని బలహీనతలు మాత్రం ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. హార్దిక్ పాండ్యా గైర్హాజరీలో



ప్రస్తుతం ఐదుగురు ప్రధాన బౌలర్లే అందుబాటులో ఉన్నారు. రోహిత్, కోహ్లీ, గిల్, సూర్యకుమార్ యాదవ్ వంటి పార్ట్‌టైమ్ బౌలర్లకు నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌లో మాత్రమే బౌలింగ్ ప్రాక్టీస్‌కు అవకాశం లభించింది. దీనితో, ఏ బౌలర్ అయినా భారీ పరుగులు ఇచ్చుకుంటున్న పరిస్థితి వస్తే టీమ్‌ను ఆదుకునేందుకు మరొక ప్రధాన బౌలర్ లేరని చెప్పక తప్పదు.

ఒక వైపు ఆస్ట్రేలియా బౌలింగ్ లైనప్ మంచి ఫామ్‌లో ఉన్న నేపథ్యంలో భారత బ్యాట్స్‌మెన్ మరింత అప్రమత్తంగా ఉండక తప్పదు. టోర్నీ తొలి మ్యాచ్‌లో భారత్ ఒకానొక సందర్భంలో రెండు పరుగులకే మూడు వికెట్లు కోల్పోవలసి వచ్చింది. అటువంటి పరిస్థితి ఫైనల్‌లో ప్రమాదకరంగా మారవచ్చు. గత మూడు వన్డే టోర్నీల్లోనూ ఆతిథ్య జట్లే కప్ గెలుచుకున్నాయి కనుక ఈసారి భారత్ జగజ్జేతగా నిలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయి. భారత క్రీడాకారులకు బాగా పరిచయమైన పిచ్‌లు, వాతావరణం, ఫామ్‌లో ఉన్న క్రీడాకారులు, అభిమానుల మద్దతు.,. ఇవన్నీ కలసి వచ్చే అంశాలే. 2011లో వరల్డ్ కప్ చేజార్చుకున్న భారత్ తరఫున ప్రతీకారం తీర్చుకునేందుకు రోహిత్ శర్మకు మరొక అవకాశం ముందుకు వచ్చింది.

## సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న బిన్ లాడెన్ లేఖ

- 2002లో అమెరికా ప్రజలను ఉద్దేశించి లాడెన్ లేఖ
- ఇజ్రాయెలీల ఆక్రమణలో పాలస్తీనా ఉందన్న లాడెన్
- అమెరికా తగిన మూల్యం చెల్లించుకుంటుందని వ్యాఖ్య



న్యూయార్క్ : ఇజ్రాయెల్ – హమాస్ యుద్ధ నేపథ్యంలో అల్ ఖైదా మాజీ అధినేత ఒసామా బిన్ లాడెన్ రాసిన పాత లేఖ ఒకటి తాజాగా వైరల్ అవుతోంది. ఆ లేఖను కొందరు యూజర్లు తొలుత టిక్‌టాక్‌లో పోస్ట్ చేశారు. ఆ తరువాత ఆ లేఖ ట్విట్టర్‌లో షేర్ అయింది. టిక్‌టాక్‌లో ఆ లెటర్‌కు 2 మిలియన్లకు పైగా వ్యూస్ వచ్చాయి. 2002లో అమెరికా ప్రజలను ఉద్దేశించి లాడెన్ ఆ లేఖ రాశారు. పాలస్తీనాపై ఇజ్రాయెల్ అణచివేతను ఆ లేఖలో లాడెన్ ప్రస్తావించాడు. దశాబ్దాలుగా ఇజ్రాయెలీల ఆక్రమణలో పాలస్తీనా ఉందని పేర్కొన్నాడు. 2001 సెప్టెంబర్ 11న అమెరికా దాడి జరిగిన తరువాతే దౌర్జన్యం, అణచివేతే అమెరికాపై దాడికి కారణమని అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్ గ్రహించే వరకుఎవరూ పాలస్తీనా సమస్య గురించి మాట్లాడలేదని పేర్కొన్నాడు. పాలస్తీనా అనేది ఇస్లామిక్ భూమి అని, ఆ భూమిని తిరిగి ఇచ్చే రోడ్ మ్యాప్‌ను తయారు చేయాలని లాడెన్ అన్నాడు. పాలస్తీనా సంకెళ్లను విచ్ఛిన్నం చేసేందుకు తాను ప్రయత్నిస్తానని తెలిపాడు. క్రైస్తవుల రక్తంతో అమెరికా తగిన మూల్యం చెల్లించుకుంటుందని అన్నాడు. 2002లో ఆ లేఖను 'ది గార్డియన్' తన వెబ్‌సైట్‌లో పెట్టింది. ఇప్పుడు ఆ లేఖ వైరల్ అవుతుండడంతో వెబ్‌సైట్ నుంచి తొలగించింది.

# చంద్రయాన్-4కు ఇస్రో రెడీ

- లూపెక్స్, చంద్రయాన్-4 మిషన్లకు సిద్ధమవుతున్న ఇస్రో
- చంద్రుడిపై నుంచి శాంపిల్స్ తీసుకురావడంపై పని చేస్తున్న ఇస్రో
- వచ్చే 5 - 7 ఏళ్లతో మిషన్ చేపడతామన్న నీలేశ్ దేశాయ్




అహ్మదాబాద్ : చంద్రయాన్–3 ప్రయోగం విజయవంతం కావడంతో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఖ్యాతి తార స్థాయికి చేరుకుంది. తాజాగా మరి రెండు మిషన్లకు ఇస్రో సిద్ధం అవుతోంది. లూపెక్స్, చంద్రయాన్–4 మిషన్లకు రెడీ అవుతోంది. ఈ మిషన్ల ద్వారా 350 కేజీల ల్యాండర్‌ను 90 డిగ్రీల ప్రాంతం (చీకటి వైపు)లో ల్యాండ్ చేయడానికి, శాంపిల్ రిటర్న్ మిషన్ ప్రయోగాల కోసం ప్రస్తుతం పని చేస్తున్నట్లు అహ్మదాబాద్‌లో ఉన్న స్పేస్ అప్లికేషన్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ వెల్లడించారు. చంద్రయాన్–4 మిషన్ ద్వారా చంద్రుడిపై దిగిన తరువాత, సెంట్రల్ మాడ్యూల్ అక్కడి నుంచి శాంపిల్స్‌ను వెనుకకు తీసుకువచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రతిష్ఠాత్మక మిషన్‌ను వచ్చే ఐదు నుంచి ఏడు సంవత్సరాలలో చేపడతామని నీలేశ్ దేశాయ్ చెప్పారు.

## తెలంగాణ భవిష్యత్తు నిర్ణయించే ఎన్నికలు

- బీఆర్ఎస్ గుర్తు కారు... స్టీరింగ్ ఓవైసీ చేతిలో
- బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార్..
- లంచగొండి రాష్ట్ర సమితి అని విమర్శలు
- కెసిఆర్ ప్రభుత్వం అవినీతిమయం
- దళిత ముఖ్యమంత్రిని అటకెక్కించిన కేసీఆర్
- అన్నింటా అవినీతి జరిగిందన్న అమిత్ షా
- బిజెపిని గెలిపిస్తే ఎంజీఎంకు 1000 కోట్లు ఇస్తాం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీఆర్ఎస్కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు తెలంగాణ ప్రజలు సిద్ధమయ్యారని కేంద్ర హోంశాఖమంత్రి, బీజేపీ నేత అమిత్ షా అన్నారు. వరంగల్లో నిర్వహించిన బీజేపీ సకల జనుల విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఓరుగల్లు కాకతీయుల రాజధాని... ఇలాంటి గడ్డపై అందరికీ నమస్కరిస్తూ సభను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. భద్రకాళీ దేవాలయం, వేయి స్తంభాల గుడి, మల్లన్న దేవాలయం, రామప్ప దేవాలయం, కొలనుపాక జైనమందిరం... ఇవన్నీ తెలంగాణ వారసత్వానికి ప్రతీక అన్నారు. మీరు వేసే ఓటు భారత ప్రజల భవిష్యత్తును, తెలంగాణ ప్రజల భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. సర్ప్లస్లో ఉన్న తెలంగాణను కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. తెలంగాణను కేసీఆర్ అవినీతిమయంగా మార్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ అంటే భ్రష్టాచార్ లంచగొండి సమితి అన్నారు. మియాపూర్ భూముల కుంభకోణంలో రూ. 4వేల కోట్ల దోపిడీ జరిగిందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అతిపెద్ద కుంభకోణం జరిగిందన్నారు. మిషన్ కాకతీయలో రూ. 22వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన కుంభకోణాలు చెప్పడానికి వారం రోజులు కూడా సరిపోదన్నారు. తెలంగాణలో మద్యాన్ని వరదగా పారిస్తున్నారని ధ్వజమెత్తారు. కేసీఆర్ ప్రభుత్వం బుజ్జగింపు చర్యలకు, సంతుష్టీకరణ చర్యలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. తెలంగాణ విమోచన దినాన్ని కూడా నిర్వహించడం లేదన్నారు. మతోన్మాద రాజకీయంతో మజ్లిస్ పార్టీకి తలొగ్గిందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ పుణ్యమా అని హైదరాబాద్... భారత్లో కలిసిందని చెప్పారు. తాము అధికారంలోకి రాగానే సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఓవైసీ ఒత్తిడికి లొంగి కేసీఆర్... రాజ్యాంగానికి విరుద్ధంగా మతపరమైన రిజర్వేషన్లు కల్పిస్తున్నారని ఆరోపించారు. భద్రాచలం శ్రీరాములవారికి సమర్పించాల్సిన పట్టువస్త్రాలను కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ సమర్పించడం లేదన్నారు.

బీఆర్ఎస్ గుర్తు కారు అని.. కానీ ఈ కారు స్టీరింగ్ ఓవైసీ చేతిలో ఉందన్నారు. ప్రభుత్వాన్ని ఓవైసీ నడిపిస్తున్నారన్నారు. కేసీఆర్ యువతకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ కారణంగా యువత ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీకి అవకాశం ఇస్తే యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ప్రవళిక వంటి యువత ఆత్మహత్యలు జరగకుండా చూస్తామన్నారు. అత్యంత అవినీతిమయ ప్రభుత్వం కేసీఆర్దే అన్నారు. కాంగ్రెస్ పార్టీ పదేళ్లలో ఉమ్మడి ఏపీకి రూ. 2 లక్షల కోట్లు ఇస్తే, మోదీ ప్రభుత్వం ఒక్క తెలంగాణకే రూ. 2.5 లక్షల కోట్లు ఇచ్చిందని చెప్పారు. దీనిని ప్రజలు ఆలోచించాలన్నారు. ఎంజీఎం ఆసుపత్రిని పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే ఎంజీఎంకు రూ. 1000 కోట్లు ఇస్తుందన్నారు. 70 ఏళ్లుగా కాంగ్రెస్ రామమందిర నిర్మాణాన్ని అడ్డుకుందని, బీజేపీ మందిరాన్ని నిర్మిస్తోందన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే మీ అందరికీ ఉచితంగా అయోధ్య శ్రీరాములవారి దర్శన భాగ్యం కల్పిస్తామన్నారు. బీజేపీ అభ్యర్థులందరినీ గెలిపిస్తే ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రి అయినప్పటికీ దళిత ముఖ్యమంత్రి హామీని నెరవేర్చలేదన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి తారాస్థాయికి చేరిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఖజానాను కుటుంబానికి దోచిపెట్టిన ఘనత బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కిందన్నారు. అమిత్ షా మాట్లాడిన ఉపన్యాసాన్ని బిజెపి జాతీయ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్ తెలుగులో అనువదించారు.



# ఎమ్మెల్సీ కవితకు స్వల్ప అస్వస్థత

● జగిత్యాల నియోజకవర్గంలో ఘటన
● కొంతసేపు విరామం అనంతరం ప్రచారం ప్రారంభం
● నేను బాగానే ఉన్నాను ● అంటూ కవిత ట్వీట్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: జగిత్యాల నియోజకవర్గం రాయికల్ మండలం ఇటిక్యాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శనివారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమె ఎన్నికల ప్రచార వాహనాన్ని దిగి స్థానికంగా ఉన్న ఓ కార్యకర్త ఇంట్లో విశ్రాంతి తీసుకున్నారు.

కాసేపటి తర్వాత కవిత తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జరిగిన సంఘటన అనంతరం ఆమె ప్రత్యేకంగా ట్వీట్ చేశారు.నేను ఆరోగ్యంగానే ఉన్నాను. చిన్నారితో కాసేపు ముచ్చటించిన తర్వాత మరింత ఉత్సాహం వచ్చింది. ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తున్నాను అని పేర్కొన్నారు. చిన్నారితో ముచ్చటిస్తున్న వీడియోను ఆమె పోస్ట్ చేశారు. డిహైడ్రేషన్ కారణంగా స్వల్ప అస్వస్థతకు గురైై కాసేపు విశ్రాంతి తీసుకున్న కల్వకుంట్ల కవిత ప్రచారాన్ని యధావిధిగా కొనసాగించారు.

ఇటిక్యాలలో నిర్వహించిన రోడ్డు షోలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్కు మద్దతుగా కవిత ప్రచారంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత మాట్లాడుతున్న సమయంలో కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో తన భద్రతా సిబ్బందిని అప్రమత్తం చేసి, ఆమె కిందకు దిగారు.

# రాష్ట్రంలో విద్వేష పూరిత పాలన

● ఎస్సీలకు మాట్లాడే హక్కులేకుండా చేస్తున్నారు ● పార్టీని బలోపేతం చేసుకోవాలి ● కార్యకర్తలే మన ప్రచార సాధనాలు ● బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ● విజయవాడ ఎ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా మండల, పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల సభ్యుల సమావేశం



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో అరాచక, విద్వేషపూరిత పాలనను నేడు మనమంతా చూస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ధ్వజమెత్తారు. విజయవాడ ఎ కన్వెన్షన్ లో నిర్వహించిన ఎన్టీఆర్ జిల్లా మండల, పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల సభ్యుల సమావేశంలో పురందేశ్వరి ప్రారంభోపన్యాసం చేశారు. రాష్ట్రంలో ఎస్సీలకు మాట్లాడే హక్కులేకుండా చేస్తున్నారన్నారు ఎవరైనా ప్రభుత్వం పై గళం విప్పితే కేసులు పెడుతున్న తీరును మనం చూస్తున్నామన్నారు. అనేక ప్రాంతాల్లో వైసీపీ నాయకులు ఇసుక ను దోచుకుంటూ కోట్లు కూడేసుకుంటున్నారని, అడిగిన వారిపై వ్యక్తిగత దూషణలు చేస్తూ వారిపైనే ఎస్సీ, ఎస్టీ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో ఎస్సీ యువకుడు పురుగుమందు తాగిన ఘటనను పురందేశ్వరి ప్రస్తావిస్తూ హోంమంత్రి నియోజకవర్గంలోనే ఒక ఎస్సీ యువకుడు పురుగుల మందు తాగి చనిపోయాడని, ఈ సంఘటనకు ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు. దొమ్మేరులో ఎస్సీవర్గానికి చెందిన యువకుడు పురుగుమందు తాగిన ఘటనకు మీ సామాజిక యాత్ర ఏం సంకేతం ఇస్తోందని ప్రశ్నించారు. ఈ తరహా పాలనను అరాచక పాలన అనరా అంటూ తీవ్ర స్వరంతో ప్రభుత్వం పై మండిపడ్డారు. రాష్ట్రంలో ఇసుక మాఫియా నడుస్తోందని, రాజ మహేంద్రవరం కడియం మండలం లో గోదావరి నదీ గర్భంలో అడ్డగోలుగా యంత్రాలతో ఇసుక తవ్వే స్తున్నారని తాను స్వయంగా కార్యకర్తల తో వెళ్లి చూడడం జరిగిందన్నారు.

పార్టీని బలోపేతం చేసుకోవాలి : నా ఎస్సీ, నా ఎస్టీ అని చెప్పుకునే జగన్ ఆ కుటుంబానికి ఏమి న్యాయం చేశారని ప్రశ్నిస్తున్నానన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను, మోదీ చేసిన మేలును ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి అంటూ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటే మనం ధీటుగా నిలబడాలన్నారు. జాతీయ పార్టీ ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా పార్టీని బలోపేతం చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ సంస్థాగత పటిష్టతకు కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని కార్యకర్తలు ఇచ్చిన సమాచారంతోనే వారి మనోభావాలకు అనుగుణంగా పార్టీని పటిష్టం చేస్తున్నామన్నారు. అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాక రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేయాలని నిర్ణయించాం.రాయలసీమలో జిల్లాల లో పర్యటన పూర్తయ్యిందన్నారు.కోస్తాలో మూడు జిల్లాల పర్యటన పూర్తి చేశామన్నారు. ప్రతి రాజకీయ పార్టీ పునాది పటిష్టంగా ఉంటే అనుకూల, ప్రతికూల పరిస్థితి ఉండదని బీజేపీ అగ్రనాయకత్వం బలంగా విశ్వసిస్తుంది. అందుకే ఏపీలో బీజేపీ పునాది పటిష్టపరిచేలా కార్యక్రమాలు చేపడుతున్నాం.మండలాలు, పోలింగ్ కేంద్రాల వ్యవస్థను పటిష్టపరిస్తే.. ఎటువంటి పరిణామాలు అయినా ఎదుర్కొవచ్చు.నా పర్యటనలో సంస్థాగతమైన అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నాను. నాయకులు, కార్యకర్తలు పరస్పర సహకారంలో పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

బిజెపి అమరావతికి కట్టుబడి ఉంది : రాజకీయ కోణం వైపు కూడా ఆలోచన చేయాలని నేను నమ్ముతున్నాను. ఏపీ విభజన జరిగిన తర్వాత కొన్ని అపోహలను ప్రతిపక్ష పార్టీలు ప్రజల్లోకి తీసుకెళ్లాయి. ఏపీకి బీజేపీ సాయం అందించడంలేదని, అభివృద్ధి కుంటుపడిందని చెప్పుకొచ్చారు. బీజేపీ ప్రభుత్వం మోడీకి ఏం చేసిందని, ఎన్ని నిధులు ఇచ్చిందనే అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం. అమరావతి ఏపీ రాజధాని అనే మాటకు బీజేపీ కట్టుబడి ఉంది. రాజధానికి భూములు ఇచ్చిన రైతులకు క్యాపిటల్ గెయిన్ ఇస్తూ అరుణ్ జైట్లీ ఆనాడు ప్రకటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ బిజెపి అమరావతికి కట్టుబడి ఉందని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. విజయవాడ నగరానికి భూగర్భ డ్రైనేజీ, రోడ్ల కోసం 500కోట్లు కేంద్రం ఇచ్చింది. స్కూల్ ఆఫ్ ప్లానింగ్, ఆర్కిటెక్చర్ ను విజయవాడలో కేంద్రం ఏర్పాటు చేసింది. అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు వచ్చేలా రాజధాని ప్రాంతంలో వనరులకు కేంద్రం నిధులు ఇచ్చింది. గొల్లపూడి నుంచి మంగళగిరి వరకు రోడ్ కోసం 1200కోట్ల రూపాయలు కేంద్రం మంజూరు చేసింది. విజయవాడ, మచిలీపట్నం మధ్య జాతీయ రహదారి నిర్మాణం చేశారు. దుర్గగుడి, బెంజిసర్కిల్ ఫ్లైఓవర్ నిర్మాణాలు కేంద్రం వల్లే పూర్తి అయ్యాయి. వివిధ రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలకు వేల కోట్ల రూపాయలు నిధులు కేంద్రమే విడుదల చేసిందన్నారు.

కార్యకర్తలే మన ప్రచార సాధనాలు : హస్తకళలు కనుమరుగు కాకుండా కొండపల్లి బొమ్మలకు ఒన్ ప్రొడక్టు, ఒన్ డిస్టిక్టు పేరుతో గుర్తింపు ఇచ్చింది.500 పడకల ఇ,యస్.ఐ ఆసుపత్రి కి కేంద్రం నిధులు ఇచ్చింది. రీజనల్ పాస్ పోర్టు కార్యాలయం ఏర్పాటు విజయవాడలోనే చేశారు. కేంద్రం అందించిన సహకారం చూసి నాకే ఆశ్చర్యం కలిగింది. శక్తి కేంద్ర సభ్యులు, బూత్ అధ్యక్షులు ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వేరే ప్రసారమాధ్యమాలు మనకు అవసరం లేదు. కార్యకర్తలే మన ప్రచార సాధనాలు అన్నారు. బీజేపీ యన్టీఆర్ జిల్లా శక్తి కేంద్ర ప్రముఖులు, బూత్ అధ్యక్షుల సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు అడ్డూరిశ్రీరాం అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా పార్టీ నిర్వహిస్తున్న సమావేశ ముఖ్య ఉద్దేశాన్ని అడ్డూరి శ్రీరాం వివరిస్తూ సంస్థాగతంగా ఏమేరకు బలపడిందీ వివరించారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి , మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజీ, బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ, బిజెపి రాష్ట్ర మీడియా ఇంచార్జి పాతూరి నాగభూషణం, రాష్ట్ర అధికార ప్రతినిధి సాధినేని యామినీ శర్మ, ఉప్పలపాటి శ్రీనివాసరాజు, సుబ్బయ్య, కృష్ణ భగవాన్, బబ్బూరి శ్రీరామ్, నాగలక్ష్మి, భోగవల్లి శ్రీధర్ ,గాయత్రి, సుమతి, మాదల రమేష్ , నరసరాజు, చైతన్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

## మొహం చాటేసిన సంస్థల జాబితా ఇది

గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : జగనన్న దెబ్బకు అమరావతికి మొహం చాటేసిన సంస్థల జాబితా చాలానే ఉందని టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శించారు. వై ఏపీ హేట్స్ జగన్ అంటూ ఓ పోస్టర్ను సోషల్ మీడియాలో ఆయన పోస్ట్ చేశారు. అందులో అమరావతి నుంచి తరలి వెళ్లిన సంస్థల జాబితాను ప్రస్తావించారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఏపీ మిగిలిపోయిందన్నారు. కేంద్ర కార్యాలయాలు ఎక్కడ పెట్టాలో తెలియక ఆ సంస్థలు ఏపీవైపే రావట్లేదు. ప్రతిష్ఠాత్మక సంస్థలు కూడా హైదరాబాద్ నుంచే కార్యకలాపాలు సాగిస్తున్నాయి. రాష్ట్రంలో గందరగోళాలు, నిర్లక్ష్యాలు జరగకుండా అమరావతి రాజధానిగా ఉండి ఉంటే ఈ సంస్థలన్నీ తమ కార్యకలాపాలు ఇప్పటికే ప్రారంభించి ఉండేవి. జగన్ రివర్స్ పాలన వల్ల రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయింది. ఓటు అనే ఆయుధంతో వైసీపీ ప్రభుత్వాన్ని తరిమికొడదాం అని గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# ఏపీలో మందుబాబులకు షాక్

● మళ్లీ పెరిగిన మద్యం ధరలు ● మద్యం ధరలను పెంచుతూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు ● క్వార్టర్ పై రూ. 10, ఫుల్ బాటిల్ పై రూ. 20 పెంపు ● కొన్ని రకాల బ్రాండ్ల ధరల్లో తగ్గుదల



వెలగపూడి, సూర్య బ్యూరో ప్రతినిధి : మందుబాబులకు ఏపీ ప్రభుత్వం షాకిచ్చింది. మరోసారి మద్యం ధరలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. క్వార్టర్ పై రూ. 10, ఫుల్ బాటిల్ పై రూ. 20 పెంచుతూ ఎక్సైజ్ శాఖ ఉత్తర్వులు ఇచ్చింది. గతంలో రూపాయల్లో విధించే అదనపు రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స్ ను శాతాల్లోకి మారుస్తున్నట్టు ఎక్సైజ్ శాఖ ప్రధాన కార్యదర్శి రజత్ భార్గవ తెలిపారు. ఈ విధానంతో కొన్ని రకాల మద్యం బ్రాండ్ల ధరలో తగ్గుదల కనిపించింది. ఫారిన్ లిక్కర్ పై ధరలు సవరించలేదని ఎక్సైజ్ శాఖ తెలిపింది. పెరుగుతున్న రవాణా, ఇతర ఖర్చుల నేపథ్యంలో ధరలు పెంచాల్సి వచ్చిందని పేర్కొంది. సరఫరాదారులకు ఇచ్చే ధరను 20 శాతం పెంచుతున్నట్టు తెలిపింది. ఐఎంఎఫ్ఎల్ కనీస ధర రూ. 2,500 లోపు ఉంటే దానిపై 250 శాతం, రూ. 2,500 దాటితే దానిపై 150 శాతం, బీరుపై 225 శాతం, వైన్ పై 200 శాతం, ఫారిన్ లిక్కర్ పై 75 శాతం ఏఆర్ఈటీ ఉంటుందని వెల్లడించింది.

## బీసీలను బెదిరించినప్పుడు మీరు ఎక్కడ వున్నారు?



వరుదు కళ్యాణి

విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : వైఎస్సార్సీపీ సాధికార బస్సు యాత్రకు విశేష స్పందన వస్తోందని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. శనివారం ఆమె మీడియా సమావేశంలో మాట్లాడుతూ బస్సు యాత్రకు వస్తున్న ఆదరణ చూసి టీడీపీకి వెన్నులో వణుకు వుడుతోందన్నారు. బీసీల తోకలు కట్ చేస్తానని చంద్రబాబు బీసీలను అవమానించారన్నారు. అసలు బీసీల గురించి మాట్లాడే హక్కు అచ్చెన్నాయుడికి వుందా?. టీడీపీ బీసీ మంత్రులు జయం జయం చంద్రన్న అంటూ భజన చేశారు. బీసీలను చంద్రబాబు బెదిరించినప్పుడు మీరు ఎక్కడ వున్నారు?. రాజ్యసభకు మీ పార్టీ ఎవరినైనా పంపించిందా ?. బీసీ జడ్జిలు వద్దని చంద్రబాబు లేఖ రాసినప్పుడు మీరు ఎక్కడ వున్నారు? అంటూ కళ్యాణి ప్రశ్నించారు. టీడీపీకి 175 స్థానాల్లో అభ్యర్థులు లేక జనసేన, బీజేపీ, మిగిలిన పార్టీల కాళ్లు పట్టుకుంటున్నారు. బీసీల అభివృద్ధికి కులగణన అవసరం అంటే టీడీపీ ఎందుకు అడ్డుకుంటుంది. రాజ్యాంగ సూచనకు మించి ఏపీలో బీసీలకు మేలు జరిగింది. బీసీలకు సీఎం జగన్ బ్యాక్బోన్గా నిలిచారని వరుద కళ్యాణి అన్నారు.

## విశాఖ తూర్పులో ఉత్సాహంగా

# సామాజిక సాధికార బస్సు యాత్ర

● సంక్షేమం అమలులో దేశానికి దిక్సూచి జగన్, పాలనలో రాష్ట్ర దిశ, దశను సీఎం మార్చారు - మంత్రి విశ్వరూప్ ● జగన్ సీఎం అయ్యాక ఉత్తరాంధ్రకు స్వాతంత్ర్యం వచ్చింది. 10 హార్బర్‌లు, నాగులు పోర్టులతో మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని జగన్ చాటారు - మంత్రి సీదిరి అప్పలరాజు ● బాబుకు బాలిసలుగా ఉందామా? జగన్‌తో కలసి దమ్ముతో రొమ్ము విరుచుకుని ముందుకు సాగుదామా? బీసీలంతా ఆలోచించాలి - ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్

విశాఖపట్నం, సూర్య ప్రత్యేక ప్రతినిధి : సామాజిక సాధికార బస్సు యాత్ర విశాఖ జిల్లా తూర్పు నియోజకవర్గంలో ఉత్సాహంగా ఉరకలేస్తూ సాగింది. ఆరిలోవలోని స్వర్గీయ వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నేతలు నివాళులు అర్పించారు. అనంతరం తొటగరువులోని జీవీఎంసీ స్కూల్ లో నాడు – నేడు ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. తర్వాత బస్సు యాత్ర ర్యాలీగా సాగుతూ ఎంవీపీ కాలనీలోని ఏ ఎస్ రాజా కాలేజీ గ్రౌండ్ కు చేరుకుంది. ఇక్కడ జరిగిన బహిరంగ సభకు భారీ ఎత్తున జనం తరలి వచ్చారు. రాష్ట్ర మంత్రులు విశ్వరూప్, సీదిరి అప్పలరాజు, గుడివాడ అమర్ నాథ్, ఎమ్మెల్యేలు అనిల్ కుమార్ యాదవ్, వాసుపల్లి గణేశ్ కుమార్, కరణం ధర్మశ్రీ హాజరయ్యారు.

**సంక్షేమం అమలులో దేశానికి దిక్సూచి జగన్, పాలనలో రాష్ట్ర దిశ, దశను సీఎం మార్చారు : మంత్రి విశ్వరూప్**

ఈ సందర్భంగా బహిరంగ సభలో మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ, చంద్రబాబు నాయుడు చేసిన పాలనకు, జగన్ మోహన్ రెడ్డి చేసిన నాలుగున్నరేళ్ల పాలన మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఉమ్మడి ఆంధ్రలో 14 లక్షలు పెన్షన్ లను వైఎస్ ఆర్ 60 లక్షలకు పెంచారని, అలాగే జగన్ సీఎం అయ్యాక అంచలంచెలుగా పింఛన్ మొత్తాన్ని రూ. 2750కి పెంచారని, త్వరలోనే రూ. 3000 చేయబోతున్నారని అన్నారు. సంక్షేమం అమలు విషయంలో జగన్ పొరుగు రాష్ట్రాలకు దిక్సూచిగా నిలిచారని వివరించారు. రూ. 25 వేల కోట్ల డ్వాక్రా రుణ మాఫీ, రూ. 56 కోట్ల రైతు రుణ మాఫీని జగన్ చేయగా, చంద్రాబు గత పాలనలో నమ్మించి మోసగించారని విమర్శించారు. పరిపాలనలో సంక్షేమానికి జగన్ సరికొత్త దిశ, దశను నిర్దేశం చేసారని విశ్వరూప్ పేర్కొన్నారు. ఎన్నికలకు ముందు వాగ్దానాలను అమలు చేయక మోసం చేసిన నేత చంద్రబాబు అయితే, హామీలన్నింటిని తూచా తప్పకుండా అమలు చేసిన నిజాయితీ గల నేత జగన్ అని వివరించారు. మైనార్టీలకు, గిరిజనులకు మంత్రి పదవి నాలుగున్నరేళ్లపాటు ఇవ్వకుండా సామాజిక అన్యాయం చంద్రబాబు ఇస్తే, జగన్ అన్ని వర్గాలకు కేబినెట్ లో స్థానం కల్పించడంతో పాటుగా డిప్యూటీ సీఎం పదవులిచ్చిన సామాజిక న్యాయం చేసారని వివరించారు. మరోసారి జగన్ సీఎం కాకపోతే ఎస్టీలు, ఎస్సీలు, బీసీలు, మైనార్టీలు తీవ్రంగా నష్ట పోయే ప్రమాదం ఉన్నందున మరోసారి మళ్లీ ఆయన్ను ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని విశ్వరూప్ అన్నారు.

**జగన్ సీఎం అయ్యాక ఉత్తరాంధ్రకు స్వాతంత్రం వచ్చింది. 10 హార్బర్ లు, నాగులు పోర్టులతో మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని జగన్ చాటారు : మంత్రి సీదిరి అప్పలరాజు**

పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ.. మత్స్యకారుల సమస్యలు చెప్పుకోవడానికి చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో వెళితే ఫినిష్ చేస్తానని బెదిరించి అవమానపరిచిన ఘటన ఇప్పటికీ అందరినీ కలిచి వేస్తోందన్నారు. మత్స్యకారులు జీవనాధారమైన తీర ప్రాంత అభివృద్ధికి జగన్ దృఢ సంకల్పంతో ఉన్నారని, ఇందులో బాగంగానే అన్ని జిల్లాల్లో హార్బర్ లు నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, రూ. 150 కోట్లతో ఆధునిక హార్బర్ విశాఖలో త్వరలోనే అందుబాటులోకి రానుందని మంత్రి అప్పలరాజు వివరించారు. నాలుగున్నరేళ్లలో శ్రీకాకుళం నుంచి నెల్లూరు వరకు హార్బర్ ల నిర్మాణం చేపట్టడానికి నిధులు కూడా మంజూరు చేసారని వివరించారు. చంద్రబాబు మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో ఏనాడైనా సరే మత్స్యకారుల కోసం ఒక్క హార్బర్ ను అయినా సరే నిర్మాణం చేపట్టారా అని ప్రశ్నించారు. ఈ నాలుగున్నరేళ్ల పాలనలో 10 హార్బర్ లు, 4 పోర్టులు ఇచ్చి మత్స్యకారుల ఆత్మగౌరవాన్ని జగన్ చాటి దేశానికి చెప్పారని వెల్లడించారు.

ఏ పథకానికి నోచుకోని ఆ చంద్రబాబు పాలన ఎక్కడ, అర్హులైన వారందరికీ ఇళ్లకే వచ్చి లబ్ధి చేకూరుస్తున్న జగన్ పాలన ఎక్కడ, ఎంత వ్యత్యాసం ఉన్నదో ప్రజలు ఆలోచించాలని మంత్రి అప్పలరాజు పిలుపునిచ్చారు. ఉత్తరాంధ్రులు ఏదైనా కావాలనుకుంటే ఉద్యమాలు, పోరాటాలు చేసేవారని, కానీ ఇప్పుడు జగన్ హయాంలో ఆ అవసరం లేకుండా విశాఖ కేంద్రంగా రాజధాని ఏర్పాటు చేస్తున్నారన్నారు. జగన్ సీఎం అయ్యాక ఉత్తరాంధ్రకు స్వాతంత్రం వచ్చిందన్నారు.

**బాబుకు బాలిసలుగా ఉందామా.. జగన్‌తో కలసి దమ్ముతో రొమ్ము విరుచుకుని ముందుకు సాగుదామా.. బీసీలంతా ఆలోచించాలి : ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్**

మాజీ మంత్రి, ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మంత్రివర్గ కూర్పు, రాజ్యసభ సభ్యత్వాలు, కార్పొరేషన్ల ఏర్పాటులో బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యతను జగన్ ఇచ్చారని,. శాసన మండలిలో కూడా బీసీలకే అగ్రతాంబూలం ఇచ్చారని వివరించారు. 2024 ఎన్నికల్లో జగన్ ఒక్కరే ఒక పక్క వస్తే, చంద్రబాబు, పవన్ మరోవైపు మాయ మాటలతో వస్తున్నారని, ప్రజలు ఈ అంశాన్ని ఆలోచించాలన్నారు.

75 ఏళ్ల తర్వాత బీసీలకు రాజ్యాధికారం కల్పించిన జగన్ మోహన్ రెడ్డి కావాలా, మళ్లీ 70 ఏళ్ల వెనక్కి వెళ్లేలా చంద్రబాబును తెస్తారో ప్రజలు ఆలోచన చేసుకోవాలని పిలుపునిచ్చారు. జగన్ ను సీఎంగా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. నెల్లూరు జిల్లాల్లో నాకు మంత్రి పదవి ఇస్తే గొర్రెలు కాచుకునే వారికి ఇచ్చారని హేళన చేసారని, కానీ జగన్ సాహసోపేతంగా నిర్ణయం తీసుకుని యాదవులకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. శ్రీకృష్ణుడు, ఏసు ప్రభువు కూడా గోడ్లు కాచుకునేవారిని, తర్వాత ప్రజలు ఆరాధ్య దైవంగా మారారని గుర్తు చేసారు. పాలు అమ్ముకుంటున్నామనే నారా భువనేశ్వరి హెరిటేజ్ కంపెనీ ద్వారా యాదవుల మీద ఆధారపడి వ్యాపారం చేసుకోవడం లేదా అని ప్రశ్నించారు. నమ్మకానికి మారుపేరు బీసీలు, అలాంటి వారిని జగన్ గుండెల్లో పెట్టుకున్నారని, వచ్చే ఎన్నికల్లో ఆయన్ను మళ్లీ సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పిలుపునిచ్చారు.

పవన్ వంటి సైడ్ ఆర్టిస్ట్ నాయకుడు అవసరామా లేదా అని యువత ఆలోచించాలన్నారు. సినిమాల్లో పవన్ పవర్ స్టార్ కావొచ్చు.. కానీ రాజకీయాల్లో మాత్రం చంద్రబాబు జెండా మోస్తాడని, అలాంటి వాడిని నాయకుడుగా ఎలా గుర్తిస్తారో యువత ఆలోచన చేయాలని కోరారు. రాజకీయాల్లో ప్రజల కోసం దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని, సామాజిక సాధికార యాత్రకు రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న ఆదరణ చూస్తుంటే సీఎం జగన్ పిలుపునిచ్చినట్లుగా వై నాట్ 175 సాధించడం ఖాయమని అనిల్ కుమార్ యాదవ్ ఉద్ఘాటించారు.

ఈ ఆరు నెలల్లో ఇతర పార్టీల నేతలు అనేక వేషాలు వేసుకుని వస్తారని, మోసపోతే బానిసలుగా మిగిలిపోతామా. జగన్‌ను గెలిపించి రొమ్ము విరుచుకుని మళ్లీ రాజ్యాధికార పదవుల్లో కొనసాగుదామా అన్నది బీసీ నేతలు ఆలోచించాలన్నారు. విప్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, ఉత్తరాంధ్రకు అన్యాయం చేసే వారిని విశాఖ తూర్పు నియోజకవర్గంలో మళ్లీ ఎన్నుకుంటే ఉపాధి కోసం వలస పోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. విశాఖలోని ముడసర్లోవ, మేఘాద్రి గెడ్డ, రైవాడ రిజర్వాయిర్ ల నుంచి ప్రజలకు తాగు, సాగు నీరు అందించకుండా మద్యం డిస్టలరీస్ నీరు కేటాయింపులు చేసేందుకు టీడీపీ హయాంలో ప్రయత్నించారన్నారు. ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశలు, ఆశయాలు సాధనకు బీసీలంతా ఏకమై మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

# కేసీఆర్ హ్యాట్రిక్‌పై ఉత్కంఠ

● అహ్మదాబాద్ ఫలితంతో లింకు ● మంత్రి కేటీఆర్ వ్యాఖ్యల కలకలం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతున్నది. మరోవైపు తెలంగాణ ఫలితాల పై కూడా అప్పుడే బెట్టింగ్ కూడా ప్రారంభమైనట్టు సమాచారం. కాంగ్రెస్ పార్టీ కూడా ఈ ఎన్నికలను సవాల్‌గా పరిగణిస్తున్నది. చావో రేవో అనేచందంగా పరిస్థితులు ఉన్నాయి. సరిగ్గా ఇలాంటి వాతావరణమే కేసీఆర్ నాయకత్వం లో భారత రాష్ట్ర సమితి పార్టీలో కూడా నెలకొంది. వాస్తవానికి ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో రెండే అంశాలు కీలకంగా మారాయి. ఒకటి ప్రపంచ కప్ ఫీవర్. రెండోది తెలంగాణ ఎన్నికల్లో గెలుపెవరిది. ప్రపంచ కప్ ఫైనల్ లో టీం ఇండియా అహ్మదాబాద్ వేదికగా ఆస్ట్రేలియా తో తల పడుతోంది. ఈ మ్యాచ్ పైన భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటు తెలంగాణలో కాంగ్రెస్ వర్సస్ బీఆర్ఎస్ పోటీ కొనసాగుతోంది. ఇదే సమయంలో మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఇప్పుడు కేసీఆర్ హ్యాట్రిక్ అహ్మదాబాద్ లోనే తేలే అవకాశం ఉందనే కామెంట్స్ వినిపిస్తున్నాయి.

**వరల్డ్ కప్ 2023 ఫైనల్ కోసం ప్రపంచమంతా ఎదురుచూస్తుంది.**

ఈ మెగా టోర్నీ చివరిపోరులో ఏ జట్టు టైటిల్ గెలుస్తుందో అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇటు తెలంగాణలో గెలుపెవరిది అనే ఉత్కంఠ రాజకీయంగా కొనసాగుతోంది. మంత్రి కేటీఆర్ ఈ మధ్య కాలంలో కీలక వ్యాఖ్యలు చేసారు. టీమిండియా ప్రపంచ కప్ ను మూడో సారి గెలిచి హ్యాట్రిక్ కొట్టటం ఖాయం, ఎన్నికల్లో కేసీఆర్ మూడో సారి గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించటం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. అటు కాంగ్రెస్ తమదే ప్రభుత్వం అని చెప్పుకొంటోంది. కేసీఆర్, కేటీఆర్ మాత్రం బీఆర్ఎస్ మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని గట్టిగా చెబుతున్నారు. దీంతో, ఇటు అహ్మదాబాద్ లో జరిగే ఫైనల్స్ లో భారత్ గెలిచి విశ్వవిజేతగా నిలుస్తుందని అందరూ ఆకాంక్షిస్తున్నారు. కానీ, తెలంగాణ ఎన్నికల్లో మాత్రం భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. కేటీఆర్ కోరుకున్నట్లుగా టీం ఇండియా ప్రపంచ విజేతగా హ్యాట్రిక్ సాధించాలని అందరూ కోరుకుంటున్నారు. అదే సమయంలో తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు పైనా రాజకీయంగా ఎవరి వాదన వారు వినిపిస్తున్నారు. కేటీఆర్ టీం ఇండియా హ్యాట్రిక్ విజయం ఎంత ఖాయమో,కేసీఆర్ గెలుపు అంత ఖాయమని చెప్పుకొచ్చారు. దీంతో, ఈనెల 19వ తేదీన ఆదివారం ప్రపంచ కప్ ఫైనల్ లో టీం ఇండియా గెలిచి విశ్వ విజేతగా నిలిస్తే,కేటీఆర్ చెప్పినట్లుగా బీఆర్ఎస్ విషయంలోనూ ఇదే జరుగుతుందని చెప్పుకొనే అవకాశం ఉంటుంది. ఫలితం మరోలా ఉంటే,బీఆర్ఎస్ నేతలు ఏం చెబుతారనేది చూడాలి. అయితే, ఇప్పుడు ఈ మ్యాచ్ కు తెలంగాణ ఎన్నికలకు వాస్తవంగా ఎలాంటి సంబంధం లేకపోయినా,కేటీఆర్ ఈ రెండు పోల్చుతూ చేసిన కామెంట్స్ ను పలువురు గుర్తు చేస్తున్నారు. దీంతో, తెలంగాణ ఫలితం కూడా అహ్మదాబాద్ లోనే తేలిపోతుందా అనే చర్చ మొదలైంది.

## జనసేన ఐటీ మిత్రుల ఆత్మీయ సమావేశం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాదులోని కూకట్ పల్లి నియోజకవర్గం వైష్ణవి హోటల్ గ్రాండ్ నందు పి. ఎ. సి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఈ రోజు సాయంత్రం జరిగిన జనసేన ఐటీ మిత్రుల సమావేశంకు హాజరైన బిజెపి బలపరిచిన జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్.జనసేన ఐటీ మిత్రుల ఆత్మీయ సమావేశంకు విచ్చేసిన అందరికి నమస్కారం.ఐటీ మిత్రులందరికీ నా విన్నపం మన గుర్తు గాజు గ్లాస్ గుర్తును జనంలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.జనసేన ఇక్కడ గెలిస్తే ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మారుతాయని చెప్పారు.ప్రతి ఒక్కరూ కూడా జనసేన పార్టీకి స్వచ్ఛందంగా పనిచేసి మొత్తానికి కూకట్పల్లి నియోజకవర్గాన్ని గెలిపించుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో ఐటీ అధ్యక్షులు మిర్యాల శ్రీనివాసరరావు, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి,గటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాజలింగం, ప్రచార కమిటీ చైర్మన్ కళ్యాణం శ్రీనివాసరరావు (కె. కె ),ప్రోటోకాల్ చైర్మన్ బాబీ, బోలిశెట్టి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి సాగర్, బిజెపి మైనార్టీ మోర్చా నాయకులు షేక్ షాజహాన్, బిజెపి నాయకులు గంధం యేసు రాజు, కొల్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జోరు పెంచిన కాంగ్రెస్

**నేడు ఖానాపూర్, అసిఫాబాద్‌లో ప్రియాంక గాంధీ ప్రచారం**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రచార జోరు పెంచింది. ఆ పార్టీ అగ్రనేతలు రాష్ట్రంలో పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే రాహుల్ పలు దఫాలుగా రాష్ట్రంలో ప్రచారం చేశారు. ప్రియాంక గాంధీ కూడా పలు విడతలుగా వచ్చారు. ఆదివారం కూడా ప్రియాంక గాంధీ తెలంగాణలో పర్యటించనున్నారు. ఆమె ఖానాపూర్, అసిఫాబాద్ నియోజకవర్గాల్లో ప్రచార చేయనున్నారు. ప్రియాంక గాంధీ మహారాష్ట్రలోని నాందేడ్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఖానాపూర్ చేరుకుంటారు.అక్కడ గంట పాటు ప్రచారం చేస్తారు. అక్కడి నుంచి అసిఫాబాద్ కు వెళ్తారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి ఒంటి గంట వరకు అసిఫాబాద్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ఆ తర్వాత నాగోబా దేవాలయం సందర్శించి ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడ నుంచి ఒక లంబాడా తండాలో మహిళలతో కలసి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రచారం చేస్తారు. అక్కడ మహిళలతో కలిసి గిరిజనుల ప్రత్యేక వంటకాలు వండి భోజనాలు చేస్తారు. మహిళలతో కలిసి ఆర్టీసీ బస్ లో ప్రయాణం చేస్తారు. తిరిగి మధ్యాహ్నం 1 గంటకు అసిఫాబాద్ నుంచి నాందేడ్ తిరుగు ప్రయాణమవుతారు.

రాహుల్ గాంధీ ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ప్రచారం నిర్వహించారు. తెలంగాణలో కాంగ్రెస్కు అధికారమిస్తే ఆరు గ్యారంటీలను తప్పుకుండా అమలు చేస్తామని చెప్పారు. ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైనా ఆ రాష్ట్రంలో ప్రతి పైసా పేదలకే వెళ్తుందని రాహుల్ స్పష్టం చేశారు.

# కూకట్‌పల్లిలో త్రిముఖ పోరు








కూకట్ పల్లి నియోజకవర్గం ప్రధానంగా ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. కూకట్ పల్లి నియోజక వర్గంలో అత్యధిక శాతం సీమాంధ్ర ప్రాంతవాసులు నివాసం ఉంటారు. అందుకే ఈ నియోజక వర్గాన్ని ప్రతిసారి సీమాంధ్ర ప్రాంతానికి చెందిన నాయకులు ఈ నియోజకవర్గంలో నుండి పోటీ చేస్తారు. ప్రస్తుతం కూడా కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్, జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ లు సీమాంధ్ర ప్రాంత నాయకులు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా మాధవరం కృ ఎష్ణారావు, కాంగ్రెస్ అభ్యర్థిగా బండి రమేష్, బిజెపి పొత్తులో భాగంగా జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ బరిలో ఉన్నారు. ఇతర రాజకీయ పార్టీలు కానీ స్వతంత్ర అభ్యర్థులు కానీ పెద్దగా పోటీ ఇచ్చే అవకాశం లేకపోవడంతో కూకట్ పల్లి నియోజకవర్గంలో త్రిముఖ పోరు నెలకొంది.

**తెరపైకి తెలంగాణ ప్రాంతీయతత్వం** కూకట్ పల్లి నియోజకవర్గం లో మొదటిసారి తెలంగాణ ప్రాంతీయతత్వం నెలకొంది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవరం కృష్ణారావు తెలంగాణ ప్రాంతానికి చెందిన నాయకుడు కాగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి రమేష్, జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ లు సీమాంధ్ర ప్రాంతానికి చెందిన నాయకులు కావడంతో ఇక్కడ తెలంగాణ ప్రాంతీయతత్వం తెరపైకి వచ్చింది.

తెలంగాణలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో పోటీ తీవ్రంగా నెలకొంది. దీంతో పలు నియోజకవర్గాల్లో చతుర్ముఖ పోటీ మరికొన్ని నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన నియోజకవర్గాలైన కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, పటాన్ చెరువు నియోజకవర్గాలు అన్ని ప్రాంతాల ఓటర్లను ప్రభావితం చేస్తాయి ఇలాంటి పరిస్థితుల్లో పలు ప్రధాన నియోజకవర్గాలపై సూర్య దినపత్రిక అందిస్తున్న ప్రత్యేక కథనం.

# శేరిలింగంపల్లిలోనూ తప్పని త్రిముఖ పోటీ







గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి విడిపోయిన భాగాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం నిర్ణయించారు. రంగారెడ్డి జిల్లా లోని 14 శాసనసభ నియోజకవర్గాలలో ఇది ఒకటి. డీలిమిటేషన్ ప్రకారం 2009లో శేరిలింగంపల్లి నియోజకవర్గం ఏర్పడింది. హెచ్ఎంసి పరిధిలోని శేరిలింగంపల్లి, చందానగర్, మియాపూర్, కొండాపూర్, హఫీజ్ పేట్, శేరిలింగంపల్లి, మాదాపూర్ డివిజన్లు కూకట్ పల్లి సర్కిల్లోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్ డివిజన్లతోపాటు, కూకట్ పల్లి, బాలానగర్ రెవెన్యూ మండలాలు భాగంగా ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో శేరి లింగంపల్లి నియోజకవర్గం త్రిముఖ పోరు నెలకొని ఉంది. దక్షిణ భారతంలో దేశంలోనే అతిపెద్ద సాఫ్ట్వేర్ రంగానికి ప్రతీకగా నిలిచిన హైటెక్ సిటీ సైబరాబాద్ ప్రాంతం ఈ నియోజకవర్గంలోనే ఉండడంతో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఉంటారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా ఆరికపూడి గాంధీ, కాంగ్రెస్ అభ్యర్థిగా జగదీశ్వర్ గౌడ్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఎం. రవి కుమార్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఇతర రాజకీయ పార్టీల అభ్యర్థులు స్వతంత్ర అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చే వారు లేకపోవడంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం త్రిముఖ పోటీ నెలకొంది.గత సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా ఆనంద్ ప్రసాద్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా గజ్జల యోగానంద్ పోటీ పడగా టిఆర్ఎస్ అభ్యర్థి హారికపూడి గాంధీ భారీ ఆదిక్యం తో గెలుపొందారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బరిలో ఉండకపోవడంతో టిడిపి శ్రేణుల ఓట్లు ఎటువెళ్తాయి అన్న ఉత్కంఠ నెలకొంది.

## కుత్బుల్లాపూర్ లో ఢీ అంటే ఢీ అంటున్న ముగ్గురు యోధులు



*గతంలో మేడ్చల్ నియోజకవర్గం పరిధిలోని ప్రాంతాలను కలిపి కుత్బుల్లాపూర్ నియోజక వర్గంను ఏర్పాటు చేశారు. 2002 డీలిమిటేషన్ చట్ట ప్రకారం 2009 ఎన్నికలకు ముందు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఏర్పాటయింది. కొన్ని గ్రామపంచాయతీలు, జిహెచ్ఎంసి పరిధిలోని కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, సూరారం, గాజులరామారం, షాపూర్ నగర్, జగద్గిరిగుట్ట, చింతల్, సుభాష్ నగర్ డివిజన్ లు ఉన్నాయి. కొంపల్లి, దుండిగల్ మున్సిపాలిటీలు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఈ నియోజకవర్గ పరిధిలో భాగం. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఉండడంతో దేశంలోని పలు ప్రాంతాలకు చెందిన పలువురు ఈ నియోజకవర్గంలో నివాసం ఉంటారు. రాజకీయ చైతన్యానికి ప్రత్యేకంగా ఉండే కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. అతిపెద్ద పారిశ్రామిక వాడ తోపాటు, జిహెచ్ఎంసి పరిధిలోని పలు వార్డులు, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోకి రావడంతో అన్ని వర్గాల ప్రజలు నివాసం ఉంటారు. భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా కెపి వివేకానంద గౌడ్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థిగా కొలను హనుమంత్ రెడ్డిలు బరిలో ఉన్నారు. నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థులు లేదా ఇతర రాజకీయ పార్టీ నేతలు గట్టి పోటీ ఇవ్వకపోవడంతో ప్రధాన పార్టీలే త్రిముఖ పోటీలో ఉన్నాయి.*

***గత ఎన్నికల్లో...*** *2018 సార్వత్రిక ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి ద్విముఖ పోటీలో టీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివాకానంద గౌడ్ గెలుపొందారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కాసాని వీరేష్, కాంగ్రెస్ అభ్యర్థిగా కూన శ్రీశైలం గౌడ్ పై టీఆర్ఎస్ అభ్యర్థి కేపీ వివేకానంద గౌడ్ గెలుపొందారు.*

## పటాన్ చెరువులో పోరు

# చతుర్ముఖం









పటాన్ చెరువు నియోజకవర్గం విభిన్న సంస్కృతుల మేలవింపుగా ఉంటుంది. ఒకవైపు గ్రామీణ ప్రాంతం, ఔటర్ రింగ్ రోడ్‌లోని మున్సిపాలిటీలు, జిహెచ్ఎంసి లోని భారతి నగర్, పటాన్ చెరువు డివిజన్లు ఈ నియోజకవర్గ పరిధిలోకి వస్తాయి. గతంలో పారిశ్రామిక కేంద్రంగా విరాజిల్లిన పటాన్ చెరువు నియోజకవర్గంలో ప్రస్తుతం సైతం పాషా పాశమైలారం, ఐడిఏ బొల్లారం, జిన్నారం పారిశ్రామికవాడలో ఈ నియోజకవర్గ పరిధిలో ఉన్నాయి. దీంతో ఇక్కడ భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజానీకం నివాసం ఉంటారు. పటాన్ చెరువు నియోజకవర్గంలో సైతం సెటిలర్ల ఓటర్ల సంఖ్య ఎక్కువగానే ఉంటుంది.

గతంలో ఖైరతాబాద్, సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని ప్రాంతాలను కలిపి 2002 డీలిమిటేషన్ చట్టం ప్రకారం 2009 ఎన్నికలకు ముందు పటాన్ చెరువు నియోజకవర్గం ఏర్పడింది. ఈ నియోజకవర్గంలో పటాన్ చెరువు, రామచంద్రపురం, ఐడిఏ బొల్లారం, జిన్నారం అమీన్‌పూర్, గుమ్మడిదల మండలాలు ఉన్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో కొంత ప్రాంతం ఉంటుంది.

పారిశ్రామిక వాడుగా పేరుంది నా పటాన్ చెరువు నియోజకవర్గంలో ప్రస్తుతం జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో చతుర్ముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపికలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పటాన్ చెరువు నియోజకవర్గం రాజకీయ చైతన్యానికి ప్రతీకగా నిలిచింది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా టీ. నందీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ అభ్యర్థిగా కాటా శ్రీనివాస్ గౌడ్, బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థిగా నీలం మధు ముదిరాజ్ పోటీలో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా అధిష్టానం ముందుగా నీలం మధు ముదిరాజ్‌ను ప్రకటించడం ఆ తదుపరి కాటా శ్రీనివాస్ గౌడ్ ను అభ్యర్థిగా ప్రకటించి బీ ఫామ్ ఇచ్చింది. దీంతో నీలం మధు ముదిరాజ్ బీఎస్పి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడంతో పటాన్ చెరువు నియోజకవర్గం ఎన్నికల పోటీ చతుర్ముఖంగా మారింది. రాజకీయ చైతన్యానికి ప్రతీకగా ఉండే పటాన్ చెరువు నియోజకవర్గంలో నలుగురు అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాన్ని ముమ్మరం చేయడంతో ఈ నియోజకవర్గం ఎవరు గెలుస్తారోనన్న ఉత్కంఠగా మారింది.

**గత ఎన్నికల్లో...** 2018 సార్వత్రిక ఎన్నికల్లో పటాన్ చెరువు నియోజకవర్గంలో ద్విముఖ పోటీ ఉండడంతో కాంగ్రెస్ అభ్యర్థి కాటా శ్రీనివాస్ గౌడ్‌పై టిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మహిపాల్ రెడ్డి విజయం సాధించారు. ఈసారి కూడా పోటీలో గతంలో పోటీ చేసిన ఈ అభ్యర్థులు పోటీలో ఉండడంతో పటాన్ చెరువు నియోజకవర్గ రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి.

# సనత్‌నగర్‌లో అనూహ్య పోరాటం







హైదరాబాద్ జిల్లా లోని 15 శాసనసభ నియోజక వర్గాలలో సనత్ నగర్ శాసనసభ నియోజకవర్గం ఒకటి. సనత్ నగర్ నియోజకవర్గం లో కొంత భాగం పారిశ్రామిక వాడ ఉండడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి స్థిరపడ్డవారు ఎక్కువగానే ఉంటారు. ఈ నియోజకవర్గం పరిధిలోని ప్రాంతాలు గ్రేటర్ హైదరాబాద్ కార్పోరేషన్‌లోని 8 డివిజన్‌లతో పాతు కూకట్ పల్లి నియోజకవర్గంలోని కొంత భాగం ఉంటాయి.రాజకీయ చైతన్యానికి ప్రతీకగా ఉన్న సనత్ నగర్ నియోజకవర్గం ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పోటీ చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్ కోట నీలిమ పోటీలో ఉన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి బరిలో ఉన్నారు. సనత్ నగర్ నియోజకవర్గానికి గతంలో ప్రాతినిధ్యం వహించిన మరీ శశిధర్ రెడ్డి మంత్రిగా కొనసాగుతున్న తలసాని శ్రీనివాస్ యాదవ్ గతంలో తలపడ్డారు. అయితే కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ కోట నీలిమ బరిలో ఉండడంతో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో వీరి మధ్య త్రిముఖ పోటీ నెలకొంది.

**గత ఎన్నికల్లో...** 2014 లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికలలో ఈ నియోజకవర్గములో తెలుగు దేశ పక్షము తరపున పోటీ చేసిన తలసాని శ్రీనివాస యాదవ్ గెలుపొందిన పిమ్మట అధికార తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో తలసాని శ్రీనివాస్ యాదవ్ టిఆర్ఎస్ నుండి పోటీ చేయగా మహాకూటమి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ తరపున కూన వెంకటేష్ గౌడ్ బరిలో నిలిచారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా భవర్ లాల్ పోటీ చేశారు. మహాకూటమి అభ్యర్థి కూన వెంకటేష్ గౌడ్‌పై తలసాని శ్రీనివాస్ యాదవ్ గెలుపొందారు.

# జూబ్లీ హిల్స్ ఎక్కే దెవరో?

తెలంగాణ రాష్ట్రంలోనే అతి సంపన్నులు నివాసముండేది జూబ్లీహిల్స్ నియోజకవర్గం డీలిమిటేషన్ లో భాగంగా ఖైరతాబాద్ నియోజకవర్గం నుండి కొంత భాగం విడిపోయి జూబ్లీహిల్స్ నియోజకవర్గం గా అవతరించింది. భారతదేశంలోని తెలంగాణా శాసనసభ నియోజకవర్గంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోకి వస్తాయి. రాజకీయ నేతలు ప్రముఖులు సినీ తారలు సెలబ్రిటీస్ నివాసముండే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు నివాసం ఉంటారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో చతుర్ముఖ పోటీ నెలకొంది. అధికార భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పోటీ చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ క్రికెటర్ మహమ్మద్ అజారుద్దీన్ పోటీ చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి బరిలో నిలువగా ఎంఐఎం అభ్యర్థి సైతం బడిలో ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా హైదరాబాద్ లో పేరు మోసిన వి చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడు. నవీన్ యాదవ్ పోటీలో ఉన్నాడు. దీంతో ఈ నియోజకవర్గంలో చతుర్ముఖ పోటీ కనిపిస్తోంది.

**గతంలో...** 2014 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేసిన మాగంటి గోపీనాథ్ సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి పి విష్ణువర్ధన్ రెడ్డి పై గెలుపొంది ఆ తదుపరి అధికార టీఆర్ఎస్ లో చేరారు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పి. విష్ణువర్ధన్ రెడ్డిపై టిఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ గెలుపొందారు.









# సికింద్రాబాద్ చిక్కేదెవరికి?







హైదరాబాద్ జిల్లా లోని 15 శాసనసభ నియోజకవర్గాలలో సికింద్రాబాద్ శాసనసభ నియోజకవర్గం ఒకటి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్‌లు ఎన్ని నియోజకవర్గ పరిధిలోకి వస్తాయి. వాణిజ్య కేంద్రానికి ప్రత్యేకంగా ఉన్న సికింద్రాబాద్‌లో దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన వారు అధిక శాతం నివాసం ఉంటారు. నియోజకవర్గంలో గెలుపు ఓటములను నిర్ణయించేది క్రిస్టియన్ మైనార్టీ సామాజిక వర్గం. దీంతో ప్రధాన పార్టీలు ఆ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. సికింద్రాబాద్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. అధికార భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే విప్ తీగుళ్ల పద్మారావు గౌడ్ పోటీ చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆదం సంతోష్ కుమార్ పోటీలో ఉన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా మేకల సారంగపాణి బరిలో ఉన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఇక్కడ నివాసం ఉండడంతో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం లో త్రిముఖ పోటీ నెలకొంది.

**గతంలో...** 2018 సార్వత్రిక ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ పోటీ చేయగా బిజెపి అభ్యర్థిగా బండపల్లి చందర్ పోటీలో నిలబడ్డారు. కాంగ్రెస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌పై టీఆర్ఎస్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ గెలుపొందారు.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181**




# పదేళ్ల పాలన జనరంజకం

## గోస పెట్టినోళ్లను తరిమికొట్టండి

- దుష్టపన్నాగాలతో మళ్లీ జనం ముందుకొస్తుండ్రు
- ఓటరులారా తస్మాత్ జాగ్రత్త
- సొంత విచక్షణతో ఓటేయండి
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ప్రస్తుత ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితికి చారిత్రాత్మకమైన విజయాన్ని అందించాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలువునిచ్చారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ద్రోహులకు మధ్య జరుగుతున్న భీషణ పోరాటం ఇది అని ఆయన స్పష్టం చేశారు. కలబొల్లి మాటలతో ప్రజలను మభ్య పెట్టేందుకు వస్తున్న కాంగ్రెస్ వాళ్ళను చిత్తుచిత్తుగా ఓడించాలని అన్నారు. శనివారం ఆయన చేర్యాలలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. తమ పార్టీని ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ ప్రసంగిస్తూ ఎన్నికల్లో ఆషామాషీగా, అలవోకగా చిన్నాయన చెప్పిండనీ,బామ్మర్ది చెప్పిండని ఓటు వేయొద్దని, సొంత విచక్షణతో ఓటుహక్కును వినియోగించాలని పిలువునిచ్చారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సినంత పరిణితి రాలేదు,ఎక్కడైతే వచ్చిందో ఆ దేశాలు బ్రహ్మాండంగా దూసుకుపోతున్నాయన్నారు. మనదగ్గర ఎలక్షన్లు వచ్చినయంటే అన్నీ అబద్ధాలు, అభాండాలు, బద్నాంలు, బట్టకాల్చిమీదేసుడు, లొల్లులు, కొట్లాడుకునుడు, కత్తులుపట్టి పొడుసుడు ఇవన్నీ కళ్లారా చూశాం అని ఆయన పేర్కొన్నారు. అమెరికాలాంటి దేశాల్లో సభలు కూడా జరుగవని ,టీవీల్లోనే మాట్లాడుతరనీ ,పార్టీ పాలసీ చెబుతరని,దానిపైనే ప్రజలు ఓటేస్తరన్నారు. ఆ పరిణితి కొంచెం కొంచెం వస్తున్నప్పటికీ ఇంకా రావాల్సిన అవసరం ఉందన్నారు. అభ్యర్థుల వెనుక పార్టీల చరిత్రను చూడాలని,ఎన్నికల్లో పార్టీకొకరు నిలబడుతరని,ఎట్లయిన 30వ తారీఖున ఓట్లు పడుతయ్,3 తారీఖున లెక్కబెడుతరు,ఆడికి దుకాణం అయిపోతదని అన్నారు. ఇది జనరల్గా మనకు తెలిసిన లెక్క. అసలు లెక్క అది కాదు. ఎన్నిక వస్తే ఏం జరగాలంటే నిలబడ్డ వ్యక్తి గుణం, గణం చూడాల్సిందే. ఎలాంటి వ్యక్తి ? ఏం చేస్తడో చూడాలి. ముఖ్యంగా అభ్యర్థుల వెనుక పార్టీల చరిత్రను చూడాలి. ఆ పార్టీల నడవడిక, దృాఎక్పథాన్ని పరిశీలించాలి. రాష్ట్రం యొక్క ఆర్థిక స్థితి గురించి వాళ్ల అవగాహన ఏంది. వాళ్లకు రాష్ట్రాన్ని అప్పగిస్తే ఎటు తీసుకుపోతరు? ఈ విషయంపై ప్రతి గ్రామంలో చర్చ జరిగితే అది నిజమైన ప్రజాస్వామ్యం. అప్పుడు తెలివితోని ఓటు వేసినట్లవుతుంది. తప్పకుండా తెలివికల్ల ప్రభుత్వం వస్తుంది.రాష్ట్రానికి మంచి జరుగుతుంది. ముఖ్యంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు నేను చెప్పే నాలుగు మాటలను గ్రామాల్లో చర్చ పెట్టాలి. నిజానిజాలు తేల్చాలని కోరుతున్న.ప్రజాస్వామ్యంలో ప్రజల దగ్గర ఉండే ఒకేఒక వజ్రాయుధం ఓటు. అది సామాన్యమైటువంటిది కాదు. ఆషామాషీగా అలవోకగా. మా చిన్నాయన చెప్పిండు, బామ్మర్ది చెప్పిండని ఓటు వేయాల్సింది కాదు. ఐదుసంవత్సరాలు రాష్ట్రం తలరాతను, తద్వారా మనందరి తలరాతను ఓటు మారుస్తుంది. చైతన్యం లేని ప్రజలను చైతన్యవంతం చేయాలి. చైతన్యం ఉన్న యువత వాస్తవాలపై చర్చ పెట్టాలి. అప్పుడు నిజమైన ప్రజాస్వామిక పరిణితి వచ్చే అవకాశం ఉంటుంది. మేలు జరిగే అవకాశం ఉంటుంది అని ముఖ్యమంత్రి అన్నారు.

బీఆర్ఎస్ పార్టీ చరిత్ర మీ అందరి కండ్ల ముందే ఉన్నదనీ,బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ రాష్ట్ర సాధన, ప్రజల హక్కుల కోసం, పని చేస్తున్నది కూడా తెలంగాణ కోసమేనన్నారు. కాంగ్రెస్ చరిత్ర కండ్ల ముందున్నదని బీఆర్ఎస్ మీ ఆశీర్వాదంతో పదేళ్లుగా అధికారంలోకి ఉన్నద న్నారు. అంతకు ముందు కాంగ్రెస్ 50 సంవత్సరాలు అధికారంలో ఉందని ,50 సంవత్సరాల కాలంలో వాళ్లు ఏం చేశారు,పదేళ్లలో బీఆర్ఎస్ నడక ఏంది? అనేదానిపై చర్చించాలన్నారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ కోసమని,కాంగ్రెస్ చరిత్రనేమో ఉన్న తెలంగాణను ముంచిందన్నారు .మన తెలంగాణ మనకే ఉండే. దాన్ని జబర్దస్తీ తీసుకుపోయి తెలంగాణ ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా ఆంధ్రాలో కలిపి 58 ఏళ్లు ఏడిపించారు. 1969 సంవత్సంలో పిట్టల్లా 400 మందిని కాల్చి చంపారు. 2001 మనందరం కలిసి మొదలుపెడితే 2004లో మనతో పొత్తు పెట్టుకుంటమని ముందుకువచ్చారు. తెలంగాణ ఇస్తమని మాట ఇచ్చారు. మరి 2004లో పొత్తుతో ఇక్కడ, ఢిల్లీలో అధికారం వచ్చింది. 2005, 2006లో తెలంగాణ ఇవ్వాల్సి ఉన్నా.. ఇవ్వకుండా ధోఖా చేసింది మనం మొండిగా కొట్లాడం. రాజీపడలేదు అన్నారు.పదేళ్ల తర్వాత తెలంగాణ ఉట్ల ఉన్నదో ఆలోచన చేయాలని,ఎట్లన్న మూవ్మెంట్ను కిందమీద చేయాలని చూశారని ఎమ్మెల్యేలను కొనాలని చూశారని, టీఆర్ఎస్ పార్టీని చీల్చాలని చూశారు అని ముఖ్యమంత్రి తెలియజేశారు. చాలా కుట్రలు చేశారని చివరకు నాకు తిక్కరేగి తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో ఏదో ఒకటి తేలాలని ఆమరణ దీక్షకు దిగితే.. ప్రజలు ఉప్పెనలా ఉద్యమాలు చేస్తే,33 పార్టీలు మద్దతు లేఖలు ఇచ్చిన తర్వాత దిక్కులేదురా అని తెలంగాణ ఇచ్చేందుకు ముందువచ్చారన్నారు. ఇది మీ కండ్ల ముందే జరిగిన చరిత్ర, నేను భారతం, రామయణం చెబుతలేను. ఇవాళ పదేళ్లయ్యింది తెలంగాణ వచ్చి. మీ ఆశీర్వాదంతో ప్రభుత్వం నడుస్తున్నది. మనం ఓ మార్గం వేసుకున్నాం.

# బిజెపితోనే తెలంగాణ అభివృద్ధి

- మానవ సంబంధాలను సైతం చెరిచి వేశారు
- కెసిఆర్ తాగుబోతుల తెలంగాణగా మార్చారు
- అధికారం ఇచ్చి చూడండి అభివృద్ధి చేస్తాం
- ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండలం రాయవరం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఈటల రాజేందర్, గోవా ఎమ్మెల్యే దయానంద్, మండల అధ్యక్షుడు శశిధర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ ఛైర్మన్ గజ్వేల్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చాక బాగుపడింది కేసీఆర్ తప్ప మనమేం కోటీశ్వరం కాలేదు అయింది వారి కుటుంబమే తెలంగాణ ప్రజలు మాత్రం కాలేదన్నారు. నరేంద్ర మోడీ అండతో డబుల్ బెడ్ రూమ్ కట్టిస్తాము, రేషన్ కార్డులు అందిస్తాము, రూపాయి ఖర్చు లేకుండా ఇంగ్లీష్ మీడియం విద్య, పూర్తిస్థాయిలో ఉచితవైద్యం అందిస్తాము. బిజెపి వస్తే పెన్షన్ పోదు ముసలి వాళ్ళిద్దరికీ పెన్షన్ అందిస్తాము. పోతుందని కెసిఆర్ వచ్చి అబద్ధాలు చెబుతున్నారు. కడుపు నొప్పి లేస్తే రాయవరంలో టాబ్లెట్ దొరుకుతుందో లేదో కానీ.. కుతులేస్తే మందు సీసా మాత్రం దొరుకుతుంది. ఎన్ని డబ్బులు వచ్చినా బర్కత్ లేకపోవడానికి కారణం.. వచ్చిన డబ్బులన్నీ బ్రాందీ షాప్ కి పోతున్నాయి. తాగి తాగి సంసారం అప్పులపాలవుతుంది. పనికి పోని ఆడవాళ్లు కూడా చాకిరి చేయాల్సి వస్తుంది. వాళ్లు సంపాదించి వచ్చిన కూలి పైసలు కూడా తాగుబోతు అయినవాడు లాక్కొని పోతున్నాడు. వద్దురా కొడుకా అంటే అవ్వను అయ్యను కొట్టి తాగుతున్నారు. తాగి తాగి లీవర్ కరాబ్ అయితే అదే భార్య భర్తకు వైద్యం చేయించుకోవడం కోసం అష్ట కష్టాలు పడుతుంది. దేశం మొత్తంలోనే అత్యధికంగా తాగే వాళ్ళు ఎక్కడ ఉన్నారు అంటే తెలంగాణలో బెల్ట్ షాపులు బంద్ చేస్తే రైతుబంధు డబ్బులు, కల్యాణ లక్ష్మి డబ్బులు, పెన్షన్లు రావు. ఆర్థిక మంత్రి హరీష్ రావు వస్తారు అడగండి పుస్తెలతాడు కట్టడానికి 2500 కోట్లు, పెన్షన్లకు 11 వేల కోట్లు ఇస్తే తాగి మనం కేసిఆర్ కి ఇచ్చే డబ్బులు 45000 కోట్లు. ఎవరు ఎవరికి ఇస్తున్నారు ఆలోచన చేయండి. నెల రోజులు మనం తాగుడు బందు పెడితే ఖతం అయిపోతుంది. మమ్మల్ని ఆశీర్వదించండి. బాగుచేసే బాధ్యత అప్పగించండని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

## ఈటల రాజేందర్‌పై రాములమ్మ ఫైర్

### బీజేపీని నాశనం చేశారని ఆరోపణ



తెలంగాణ బ్యూరోప్రతినిధి: సీఎం కేసీఆర్ నాటిన ఒక మొక్క బీజేపీ.. ఆ పార్టీని నాశనం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి ఈటల రాజేందర్‌ని ఉద్దేశించి రాములమ్మ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఈటలపై కేసీఆర్ పెట్టిన కేసులు ఏమయ్యాయి?.. బీజేపీ దానికదే నాశనం అయిందని విజయశాంతి అన్నారు. శనివారం నాడు ఆమె గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్‌ని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా మార్చడంతోనే బీజేపీ గ్రాఫ్ పడిపోయింది. బండి సంజయ్‌ని సడెన్‌గా తీసేశారు. బండి సంజయ్‌ని తీసేయవద్దని చెప్పాను.సంజయ్‌ని తీసివేయడం లేదని మాకు చెప్పి సడన్‌గా అధ్యక్ష పదవీ నుంచి తప్పించారు. బీజేపీ తప్పు చేసింది కాబట్టే కాంగ్రెస్ పార్టీలో చేరాను. తెలంగాణ కోసం నా జీవితాన్ని త్యాగం చేశాను. ఉద్యమకారులకు బీజేపీ మాట ఇచ్చింది. కేసీఆర్ అవినీతిపై చర్యలు తీసుకుంటామని బీజేపీ నమ్మకాన్ని ఇచ్చింది కాబట్టే ఆ పార్టీలోకి వెళ్లాను. బీజేపీలోకి వెళ్లి నెలలు, సంవత్సరాలు గడిచినా కేసీఆర్‌పై చర్యలు తీసుకోలేదు. కేసీఆర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదని మోదీనే అడుగుతున్నా. ఆధారాలు ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. మోదీ, షా, నడ్డా తెలంగాణకి వచ్చినప్పుడల్లా కేసీఆర్‌పై ఆరోపణలు చేశారు. కానీ చర్యలు తీసుకోలేదు.మోదీకి మెజారిటీ ఉన్నా కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని విజయశాంతి ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే. బీజేపీ కార్యకర్తలు పిచ్చోళ్లు. బీజేపీ బయటకి మాట్లాడేది ఒకటి. తెర వెనుక జరిగేది ఒకటి. కేసీఆర్ అవినీతిపై కాంగ్రెస్ పోరాడుతోంది. కాళేశ్వరంపై బీజేపీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. కొందరు మీడియా వ్యక్తులు నాపై ఘాటైన హెడ్‌లైన్స్ పెట్టారు. నన్ను తిట్టే హక్కు మీకు ఎక్కడిది. కేసీఆర్ ఇచ్చే డబ్బులకి లొంగిపోయే వ్యక్తిని కాదు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి నాపై మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకి మంచి బుద్ధి రావాలని కోరుకుంటున్నాను. నన్ను విమర్శించే వాళ్లు నోరు అదుపులో పెట్టుకోవాలి. కేసీఆర్ నన్ను సస్పెండ్ చేశారు. నేనే రాజీనామా చేశానని ప్రచారం చేశారు. కేసీఆర్‌ని గద్దె దింపడం కోసం ఎంత దూరమైనా వెళ్తా. ఆనాటి కాంగ్రెస్ నాయకుల్లో కొంతమందిని కేసీఆర్ కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి రావడం చాలా సంతోషంగా ఉంది. మా పార్టీ వాళ్లని కలుసుకోవడం ఆనందంగా ఉంది అని విజయశాంతి అన్నారు.

# ముస్లింల పేదరికానికి కారణం కాంగ్రెస్

- బీఆర్ఎస్ సెక్యులర్ పార్టీ
- కెసిఆర్ హయంలోనే ముస్లింలకు న్యాయం
- 24 గంటల విద్యుత్ బీఆర్ఎస్ తోనే సాధ్యం
- కర్ణాటకలో ఈ హామీలు ఇచ్చి మోసం చేసింది కాంగ్రెస్
- టిఆర్ఎస్ బిజెపి ఒక్కటేనని కాంగ్రెస్ ప్రచారం చేస్తుంది
- అధికారం ముందు ఒక మాట అధికారం తర్వాత మరో మాట
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముస్లింల పేదరికానికి కాంగ్రెస్ కారణమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి హరీష్ రావు అన్నారు. బోధన్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న మంత్రి హరీశ్ రావు ప్రజల ఆశీర్వాదంతో బోధన్ లో షకీల్, రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారు. కేసీఆర్ వచ్చిన తర్వాతనే అభివృాఎద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయి. షకీల్ ఎమ్మెల్యే కాకముందు నిజాం సాగర్ చిట్ట చివరి భూములకు నీళ్లు రావాలంటే కష్టంగా ఉండేది. నేను ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు కెనాల్ లైనింగ్, ఆధునీకరణ కావాలని అడిగితే వందల కోట్ల రూపాయలను మంజూరు చేశాం. బోధన్ కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి ఇరిగేషన్ శాఖా మంత్రిగా ఉండి చేయలేని పనిని ఎమ్మెల్యేగా షకీల్ భాయి చేసి చూపించాడు. తాగు నీళ్లు ఇచ్చి, చిట్టచివరి ఆయకట్టు వరకు నిజాం సాగర్ నీళ్లను పారించాడు. కాంగ్రెస్ హయాంలో చేయలేని బోధన్ – నిజామాబాద్ నాలుగు వరుసల రహదారిని రూ. 30 కోట్లతో షకీల్ భాయి సాధించారు. నవీపేటలో 60 కోట్ల రూపాయలతో పాలిటెక్నిక్ భవనాన్ని బీఆర్ఎస్ హయాంలో నిర్మించుకున్నాం. ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన బాసరకు జాన్కం పేట నుంచి నాలుగు వరుసల రహదారిని 55 కోట్ల రూపాయలతో బీఆర్ఎస్ ప్రభుత్వం అండతో ఎమ్మెల్యే షకీల్ నేతృాఎత్వంలో నిర్మించుకున్నాం. తెలంగాణ రాక ముందు వచ్చిన తర్వాత జరిగిన మార్పును ప్రజలు గమనించాలి. కాంగ్రెస్ మేనిఫెస్టోని నమ్మొద్దు. కర్ణాటకలో ఇలాంటి హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు. అక్కడ కూడా 24 గంటల కరెంట్ ఇస్తామని చెప్పి కేవలం 3 గంటలే ఇస్తున్నారు. కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలు. రేవంత్ రెడ్డి మూడు గంటలు చాలు అంటడు. మూడు గంటల్లో 3 ఎకరాలు పారుతదా? రైతు బంధు, రైతు బీమా, నిరంతర విద్యుత్, ధాన్యం కొనుగోలు చేసింది కేసీఆర్ కాదా.

**కాంగ్రెస్ మాయమాటలకు మోసపోకండి**

కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత 200 పెన్షన్ ని 2 వేలు చేసిండు. ఈ సారి గెలిపిస్తే 5 వేలు చేస్తడు. కారుకు ఓటేస్తే బీజేపీ 1200కి పెంచిన గ్యాస్ సిలిండర్ ని 400కే అందిస్తాం. మహిళల కోసం కేసీఆర్ ప్రత్యేకంగా సౌభాగ్య లక్ష్మి పథకం తెచ్చారు. ప్రతీ మహిళకు ఈ పథకం కింద నెలకు 3 వేలు ఇవ్వనున్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పథకం ప్రారంభించబోతున్నాం. 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీనే ముస్లింల పేదరికానికి కారణం 205 రెసిడెన్షియల్ స్కూళ్లలో లక్ష మంది మైనార్టీ విద్యార్థులు చదువుతున్నారు. 3 వేల మంది విద్యార్థులు ఓవర్సీస్ స్కాలర్ షిప్ పథకం కింద లబ్ది పొంది విదేశాల్లో ఉన్నత చదువులు చదువుతున్నారు. కాంగ్రెస్ ముస్లింలకు పేదరికం ఇస్తే కేసీఆర్ మైనార్టీల ఇంట్లో వెలుగులు నింపుతున్నారు. కాంగ్రెసోళ్లు ముస్లింలను మెకానిక్‌లు, డ్రైవర్లు, కీనర్లు, వెల్డింగ్ పనులకు పరిమితం చేస్తే కేసీఆర్ మాత్రం ఇంజినీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు, ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చుతుండు. బీజేపీని బూచిగా చూపి ముస్లింల ఓట్లు దండుకుంది కాంగ్రెస్ పార్టీ. ముస్లింలు చచ్చినట్టు మాకే ఓట్లేస్తారనే ధీమాతో కాంగ్రెస్ పార్టీ ముస్లింలను ఇన్నేళ్లు పట్టించుకోలేదు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుంది. అదే నిజమైతే అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను బీజేపీకి చెందిన గవర్నర్ గారు ఎందుకు పెండింగులో పెడతారు? కేసీఆర్ ఉన్నంతవరకు తెలంగాణ రాష్ట్రం, బీఆర్ఎస్ పార్టీ సెక్యులర్ గానే ఉంటుందని కరాఖండీగా చెప్తున్నట్లు తెలిపారు.

# రుణమాఫీ బరాబర్ చేస్తం

- ప్రజలు ఫికర్ చేయొద్దు
- కరోనా తోనే కష్టకాలం
- ఎవుసం తెలియని సన్నాసులకు ఓట్లు అడిగే హక్కు లేదు
- మిగిలిన రుణమాఫీ మిత్తితో సహా కట్టించి ఇచ్చే బాధ్యత మాది
- కాంగ్రెస్ పాలనల ఎంతో ఆగమైనం
- ఆ పార్టీ ప్రభుత్వంలో అంతా అరిష్టమే
- మళ్లీ ఆ దుస్థితి తెచ్చుకోవద్దు
- వ్యవస్థ వద్దు ధరణి హద్దు
- మంత్రి కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : ఎవుసం తెలియని సన్నాసులకు ఓట్లు అడిగే హక్కు లేదని రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. తెలంగాణ పార్టీని మరొకసారి ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. రుణమాఫీని కచ్చితంగా నూరు శాతం అమలు చేస్తామని రాష్ట్ర మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి సందేహాలు అవసరం లేదని బరాబర్ గా రుణమాఫీ ని సంపూర్ణంగా అమలు చేయడం అనేది తమ అజెండాలో భాగమేనని శనివారం ఆయన ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పోటీ చేస్తున్న కామారెడ్డి సహా రాష్ట్రంలోని వివిధ ఎన్నికల ప్రచార సభలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగిస్తూ రుణమాఫీ మొత్తం 19 వేల కోట్ల రూపాయలని తెలిపారు. ఇప్పటిదాకా 14 వేల కోట్ల అమలు జరిగిందని, మిగిలిన 5000 కోట్ల ను కూడా రుణమాఫీ ని ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు.

మొత్తం రుణమాఫీ మిగిలిన రుణమాఫీ మిత్తితో సహా కట్టించే బాధ్యత మాది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కరోనాతో రెండేండ్ల పాటు లక్ష కోట్లు నష్టం వచ్చిందని, పిండి కొద్ది రొట్టెలాగా రుణమాఫీ వ్యవహారం తయారైందని,దయచేసి ఎవరూ రందీ పెట్టుకోవద్దు అని పేర్కొన్నారు . రూ. 2 వేల కోట్లు మిత్తి పైసలు కూడా బరాబర్ కట్టించే బాధ్యత మాదనీ స్పష్టం ఎవరి మీద కూడా భారం వేసేది లేదని రుణమాఫీ మొత్తం అమలు చేసి తీరుతామని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్ ఉంటే వార్త.ఇప్పుడు కరెంటు పోతే వార్త. ఇది వాస్తవం. కాంగ్రెసోళ్లు గతంలో ఆరు గంటల కరెంట్ అన్నరు. ఎన్నడూ మూడు గంటలు దాటి ఇవ్వలేదు వ్యవసాయానికి. అర్ధరాత్రి వచ్చే కరెంట్ కోసం బావుల కాడికి పోయి ఆగమైన బతుకులు ఎన్నో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోండి. పాము కాట్లు, తేలు కాట్లు. అర్ధరాత్రి బావుల కాడికి పోతుంటే నక్సలైట్లు అని పోలీసుల్లు కాల్చి చంపిన రోజులను గుర్తుకు తెచ్చుకోండ్రి. కాంగ్రెస్ హయాంలో కేవలం కరెంట్ మాత్రమే కాదు..ఎవుసం మాత్రమే నాశనం కాలేదు.చెరువులో ఎండిపోయాయి. బోర్లలో నీళ్లు ఉండేవి కావు. మంచినీళ్ల కోసం కిలోమీటర్లు నడిచే పరిస్థితి. ఎండిపోయిన వరితో సబ్ స్టేషన్ల వద్ద ధర్నాలు. మద్దతు ధర దొరికేది కాదు.కొనుగోలు కేంద్రాల్లేవు. ఇప్పుడు రోడ్లపై పుట్లకు పుట్లకు వడ్లు పండుతున్నాయి. ఇవాళ ఎక్కడ చూసినా రోడ్లపై ధాన్యపు రాశులు కనబడుతున్నాయి అని కేటీఆర్ తెలిపారు. అసైన్డ్ భూముల మీద కూడా మీకే హక్కులు కల్పిస్తామని, కావాలంటే అమ్ముకోవచ్చు, పిల్లలకు ఇచ్చుకోవచ్చు. కేసీఆర్ గెలిస్తే ప్రతి గ్రామానికి నిధుల వరద వస్తదనీ,ముఖ్యమంత్రే మీ ఎమ్మెల్యే అయిన తర్వాత నిధులకు కొరత ఉండదన్నారు.వడ్డించేటోడు మీ వ్యక్తి అయిన తర్వాత బంతిలో ఎక్కడ కూర్చున్నా మూలుగు బొక్క పడుతదనీ ,ఫాల్తు గాడు వచ్చి చెప్పే ఫాల్తు మాటలు నమ్ముతారా..? గల్లీతో సంబంధం లేనోడికి,ఢిల్లీ మాట వినేటోడి తోటి పనులు అవుతాయా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.కలిసొచ్చే కాలానికి నడిసొచ్చే కొడుకు వస్తరని చెప్తరని,అట్ల ఇవాళ కామారెడ్డికి కేసీఆరే స్వయంగా కదిలి వచ్చిండన్నారు. మరి కామారెడ్డికి కేసీఆర్ వస్తే మీకు ఏం ధోఖా ఉంటదో ఆలోచించండని,అన్ని సౌలత్లు వస్తాయి,అన్ని పనులు జరుగుతాయన్నారు.

# పాతబస్తీలో ప్రత్యక్షమైన మంత్రి కేటీఆర్

- కేటీఆర్ రావడంతో ఎగబడ్డ జనం
- హోటల్లో పలువురిని పలకరించి, ముచ్చటించిన మంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పాతబస్తీ మదీనా చౌరస్తా దగ్గర శాదాబ్ ఓ రెస్టారెంట్లో మంత్రి కేటీఆర్ కనిపించడంతో.. అక్కడకు వచ్చినవారంతా ఒక్కసారిగా షాకయ్యారు. ఎలాంటి హడావుడి లేకుండానే.. ఎలాంటి ప్రోటోకాల్ లేకుండా ఆయన రెస్టారెంట్కు వెళ్లారు. అక్కడకు వెళ్లేంత వరకు సాదా సీదాగా వచ్చిన ఆయనను మెదట ఎవరూ గుర్తుపట్టలేదు.. కాని ఆర్డర్ ఇచ్చే సమయంలో మంత్రిని చూసిన అక్కడివారు ఆశ్చర్యపోయారు. ఎవరైనా మంత్రి వస్తే... మంత్రి వస్తున్నారంటూ కాన్వాయ్తోపాటు.. పోలీసుల హడావుడి ఉంటుంది కాని.. ఇలా సాధారణ పౌరుడిలా వచ్చి బిర్యానీ ఆర్డర్ ఇవ్వడం చూసి షాక్ అయ్యారు. ఆయన బిర్యానీతోపాటు.. పలురకాల హైదరాబాదీ వంటకాల రుచిచూశారు. మంత్రి వచ్చారని తెలుసుకుని ఆయనకు స్పెషల్ డిషెస్ను వడ్డించారు రెస్టారెంట్ యాజమాన్యం. మంత్రి కేటీఆర్ ను చూసిన పలువురు ఆయనను తమ టేబుల్ మీదికి ఆహ్వానించారు. మంత్రి రెండు కుటుంబాలతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడిన మైనార్టీ కుటుంబం హైదరాబాద్ నగరంలో ఉన్న అద్భుతమైన శాంతియుత వాతావరణాన్ని గంగాజమున తేహజీబ్ ను ప్రత్యేకంగా గుర్తు చేశారు. మహారాష్ట్ర నుంచి పర్యటనకు వచ్చిన మరో మైనార్టీ కుటుంబం మంత్రి కేటీఆర్ ని ప్రత్యేకంగా పలకరించారు. తమకు హైదరాబాద్ నగరం ఎంతగానో నచ్చిందని ఒకవైపు సాంప్రదాయ బద్ధమైన ప్రత్యేకతను కొనసాగిస్తూనే మరోవైపు ఆధునికతను సంతరించుకున్నదన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక ఇల్లు కొనుక్కొని ఇక్కడే స్థిరపడాలన్న ఆలోచన తమకు ఇక్కడికి వచ్చిన తర్వాత మొదలైందని తెలిపారు. వారి కుటుంబ సభ్యులతో ముఖ్యంగా వారి పాపతో మంత్రి కాసేపు మాట్లాడారు. హైదరాబాద్ పట్ల ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఆ తర్వాత మరో టేబుల్ పైన ఉన్న హైదరాబాది యువతీ యువకులతో, పలువురు నడివయస్కులతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. మంత్రి కేటీఆర్ 11 గంటల సమయంలో తమతో పాటు సాధారణ వ్యక్తుల హోటల్లో ప్రత్యక్షం అవడంతో వారంతా ఆశ్చర్యాన్ని సంతోషాన్ని వ్యక్తం చేశారు. వారంతా మంత్రి కేటీఆర్ తో ముచ్చటించారు.

# సూర్య సినిమా

# జీబ్రా చిత్రీకరణ పూర్తి




టాలెంటెడ్ హీరో సత్యదేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ కథానాయకులుగా ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న యూనిక్ క్రైమ్ యాక్షన్ ఎంటర్టైనర్ 'జీబ్రా. లక్ ఫేవర్స్ ది బ్రేవ్.. అన్నది ట్యాగ్ లైన్. పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ పతాకాలపై ఎస్ఎన్ రెడ్డి, ఎస్.పద్మజ,బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్, జెన్నిఫర్ పిసినాటో హీరోయిన్లుగా నటిస్తుండగా, ప్రముఖనటులు సత్యరాజ్, సునీల్, గరుడ రామ్, రామరాజు ఇతర కీలక పాత్రలో కనిపించనున్నారు. ఇదివరకు ఎన్నడూ చూడని ఆర్థికనేరాల నేపథ్యంలో యథార్థ సంఘనట స్ఫూర్తితో రూపొందుతున్న ఈ చిత్రం తాజాగా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సత్యదేవ్, డాలీ ధనంజయ తో పాటు చిత్ర యూనిట్ అంతా కేక్ కట్ చేసి ర్రాప్ అప్ పార్టీని సెలబ్రేట్ చేసుకున్నారు. ఇప్పటికే ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రానికి ప్రముఖ సాంకేతిక నిపుణులు పని చేస్తున్నారు.




## డిసెంబర్2న ముత్తు రీరిలీజ్

ఇప్పుడంతా 4 కె రీరిలీజ్ ల ట్రెండ్ నడుస్తుంది. అప్పట్లో ప్రేక్షకాధరణ పొందిన సినిమాలను హీరోల పుట్టిన రోజులకు, సినిమా యానివర్సరీలకు అభిమానులు రీరిలీజ్ చేస్తూ పెద్ద ఎత్తున సందడి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన ముత్తు సినిమాను మళ్లీ విడుదల చేస్తున్నారు ఆయన అభిమానులు. డిసెంబర్ 12 న ఆయన పుట్టిన రోజును పురస్కరించుకొని ముత్తు చిత్రాన్ని డిసెంబర్ 2న గ్రాండ్ గా విడుదల చేస్తున్నారు. తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ, కర్ణాటక నాలుగు ప్రాంతాల్లోని వేలాది థియేటర్లో బ్రహ్మాండంగా ముత్తు విడుదలకు సిద్ధం అయింది. తమిళ తలైవా సూపర్ స్టార్ రజనీకాంత్ కెరియర్లో సూపర్ హిట్ చిత్రాలలో ముత్తు మొదటి వరుసలో ఉంటుంది. కె. ఎస్. రవికుమార్ దర్శకత్వంలో 1995 లో విడుదలైన ముత్తులో రజనీకాంత్ సరసన మీనా హీరోయిన్గా నటించింది. ఎ. ఆర్. రెహమాన్ సంగీత సారథ్యంలో అద్భుతమైన పాటలు నేటికి శ్రోతలను, తలైవా అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. అక్టోబరు 23, 1995 న విడుదలైన ఈ చిత్రం ఆనాడు సూపర్ హిట్ చిత్రంగా నిలవడమే కాకుండా బాక్స్ ఆఫీస్ను కలెక్షన్లతో షేక్ చేసింది. తమిళనాడులోని చాలా థియేటర్లలో 175 రోజులు ఆడి అందరిని ఆశ్చర్యంలో ముచ్చెత్తింది.



## యానిమల్ నుంచి అర్జన్ వైలీ పాట విడుదల

రణ్బీర్ కపూర్, సందీప్ రెడ్డి వంగా మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా ఎంటర్ టైనర్ 'యానిమల్' చార్ట్ బస్టర్ ఆల్బమ్ తో సెన్సేషన్ సృష్టించింది. ఇప్పటికే విడుదలైన అమ్మాయి, నే వేరే, నాన్న నువ్వు నా ప్రాణం పాటలు నేషనల్ వైడ్ గా ట్రెండ్ అవుతూ ప్రశంసలు అందుకున్నాయి. తాజాగా యానిమల్ నుంచి అర్జన్ వైలీ ట్రాక్ ని విడుదల చేశారు. ఈ పాట హీరో రోల్ కి సంబధించిన జర్నీ ని ఒక ఇంటెన్స్ గ్లింప్స్ గా ప్రజెంట్ చేస్తూ అంచనాలు మరింతగా పెంచింది. భూపిందర్ బబ్బల్ కమాండింగ్ వాయిస్ ,లిరిక్స్ మనన్ భరద్వాజ్ అద్భుతమైన కంపోజిషన్తో.. వెర్సటైల్ యాక్టర్ రణబీర్ కపూర్ పాత్ర జర్నీలో ఈ ట్రాక్ చాలా కీలకంగా వుంది.అర్జన్ వైలీ రణబీర్ కపూర్ పాత్ర కాంప్లెక్స్ లేయర్స్ ని ప్రతిబింబించే పవర్ ఫుల్ లిరికల్ జర్నీ.



## గీతా ఆర్ట్స్ సంస్థలో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్పీరియన్స్



రాహుల్ విజయ్, శివాని రాజశేఖర్ లీడ్ రోల్స్లో అర్జున ఫల్గుణ ఫేమ్ తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోట బొమ్మాళి పీఎస్. శ్రీకాంత్, వరలక్ష్మి శరత్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. గీతా ఆర్ట్స్ 2 బ్యానర్పై బన్నీ వాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. నవంబర్ 24న సినిమా విడుదలవుతున్నసందర్భంగా రాహుల్ విజయ్ మీడియా మిత్రులతో ఇలా ముచ్చటించారు. 'మంచి కథ కోసం చూస్తున్న సమయంలో గీతా ఆర్ట్స్ నుంచి కాల్ రావడం ఆశ్చర్యపోయాను. గీతా ఆర్ట్స్ ఆఫీస్కి వెళ్లే వరకు కూడా నమ్మకం కలగలేదు. నాలాంటి అప్ కమింగ్ యాక్టర్కి ఇలాంటి అవకాశం రావడం అదృష్టంగా భావిస్తా. నయట్టు చిత్రంలో నుంచి పాయింట్ మాత్రమే తీసుకొని మిగతాదంతా తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా మార్పులు చేశారు. ఇన్ఫ్లుయెన్స్ అయిపోతాననే భయంతో ఒరిజినల్ వెర్షన్ మొత్తం చూడలేదు. శ్రీకాకుళంలో ఉన్న కోటబొమ్మాలి అనే ఊరిలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఏం జరిగిందనేది మెయిన్ కాన్సెప్ట్. కానిస్టేబుల్ రవి పాత్రలో నటించాను. ఎస్ఐ రామకృష్ణగా శ్రీకాంత్గారు కనిపిస్తారు. దేశంలో ఉన్న రాజకీయ పరిస్థితులను ఇందులో చూడొచ్చు. బయట జరుగుతుంది మాత్రమే చూపించాము. తేజ మార్ని క్లారిటీ ఉన్న దర్శకుడు. స్క్రీన్ ప్లే రేసీగా, సీట్ ఎడ్జ్ థ్రిల్లర్గా ఉంటుంది. చివరి అరగంట చాలా ఎమోషనల్గా కూడా ఉంటుంది. శ్రీకాంత్ గారు అమేజింగ్ హ్యూమన్ బీయింగ్. ప్రతి ఒక్కరితోనూ కలిసిపోతారు. మళ్లీ మళ్లీ ఆయనతో కలిసి పని చేయాలనిపిస్తుంది. వరలక్ష్మి శరత్కుమార్గారు సెట్లో చాలా చిల్గా ఉంటారు. ఆమె చాలా ఇంటెన్స్ పెర్ఫా ర్మర్. లింగిడి లింగిడి సాంగ్కు ఇంత హ్యూజ్ రెస్పాన్స్ వస్తుందని ఊహించలేదు. ఈ పాట వల్లే సినిమాకు మరింత బజ్ వచ్చింది. యూనిక్ పాయింట్ తో బ్యూటిఫుల్ ఎమోషన్స్తో రాబోతున్న కోటబొమ్మాలి చిత్రం ప్రతి ఒక్కరికి నచ్చుతుంది.ఇక గీతా ఆర్ట్స్ సంస్థలో నాన్నగారు అసిస్టెంట్ ఫైటర్గా, ఫైట్ మాస్టర్ గావర్క్ చేశారు.

## స్పార్క్ సక్సెస్లో భాగమైన ప్రతీ ఒక్కరికీ థ్యాంక్స్

విక్రాంత్, మెహరీన్, రుక్సర్ థిల్లాన్ హీరో హీరోయిన్లుగా రూపొందిన చిత్రం స్పార్క్ లైఫ్. విక్రాంత్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించటమే కాకుండా ఈ చిత్రానికి కథ, స్క్రీన్ ప్లే కూడా అందించారు. గురు సోమసుందరం ఈ చిత్రంలో విలన్గా నటించారు. ఇంకా ఈ మూవీలో నాజర్, సుహాసిని మణిరత్నం, వెన్నెల కిషోర్, సత్య, బ్రహ్మాజీ, శ్రీకాంత్ అయ్యంగార్, అన్నపూర్ణమ్మ, చమ్మక్ చంద్ర, రాజా రవీంద్ర తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. డెఫ్ ఫ్రాగ్ ప్రొడక్షన్స్ బ్యానర్పై నవంబర్ 17న స్పార్క్ మూవీ విడుదలైంది. ఈ సందర్భంగా... హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ మాట్లాడుతూ మా స్పార్క్ మూవీ సక్సెస్లో భాగమైన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. హీరో విక్రాంత్కి అభినందనలు ఎక్కువగా వస్తున్నాయి. ఎందుకంటే ఇదొక ఎక్స్పిరిమెంట్ మూవీ. తను హీరోగా నటిస్తూనే సినిమాను డైరెక్ట్ చేశారు. కథ, స్క్రీన్ ప్లే కూడా అందిస్తూ కీలకమైన పాత్రను పోషించారు. తన డేడికేషన్తో విక్రాంత్ ఈ రోల్సను సమర్థవంతంగా పోషించారు. నేను సంధ్య థియేటర్లో ఆడియెన్స్తో కలిసి సినిమా చూశాను. అందరికీ ఓ డిఫరెంట్ ఫీలింగ్ కలిగింది. కొత్త కంటెంట్ను ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి ప్రూవ్ అయ్యింది. పాటలకు హేషం బ్యూటీఫుల్ మ్యూజిక్ ఇచ్చారు.



## సైరన్ టీజర్


జయం రవి కథానాయకుడిగా నటిస్తోన్న తాజా చిత్రం సైరన్. హెమ్ మూవీ మేకర్స్ బ్యానర్పై సుజాత విజయ్ కుమార్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఆంటోని భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. శుక్రవారం ఈ సినిమా టీజర్ను టాలీవుడ్ సక్సెస్ఫుల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విడుదల చేశారు. కోలీవుడ్లో వరుస విజయాలతో సెన్సేషన్ క్రియేట్ చేస్తోన్న జయం రవి మరోసారి సైరన్ వంటి డిఫరెంట్ చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. ఆయన ఇందులో సరికొత్తగా తొలిసారి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్లో కనిపించనున్నారు. సైరన్ సినిమాపై అనౌన్స్మెంట్ రోజు నుంచి ఎక్స్పెక్టేషన్స్ పెరుగుతోంది. సైరన్తో వెళ్లే అంబులెన్స్, జయం రవి సాల్ట్ అండ్ పెప్పర్ లుక్లో ఖైదిగా కనిపించటం క్యూరియాసిటీని పెంచాయి. పెరోల్పై జయం రవి జైలు నుంచి బయటకు వచ్చే సీన్ ద్వారా హీరో క్యారెక్టర్ను రివీల్ చేశారు మేకర్స్.
టీజర్లో ప్రధానంగా రెండు పాత్రల మధ్య నడిచే కథ ఇదని చూపించారు. ఖైది పాత్రలో జయం రవి నటిస్తుండగా, పోలీస్ ఇన్స్పెక్టర్ పాత్రలో కీర్తి సురేష్ నటిస్తున్నారు. సినిమాలో డ్రామా, ట్విస్టులు, టర్నులు చూస్తుంటే ఎక్స్పెక్టేషన్స్ను మరింత పెంచుతున్నాయి.

## మంగళవారం కథ విన్నప్పుడు అన్వేషణ గుర్తొచ్చింది



యువ దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన సినిమా 'మంగళవారం'. 'ఆర్ఎక్స్ 100', 'మహాసముద్రం' చిత్రాల తర్వాత ఆయన తీసిన చిత్రమిది. పాయల్ రాజ్పుత్ ప్రధాన పాత్రలో నటించారు. ఈ చిత్రానికి అజయ్ భూపతి " క్రియేటివ్ వర్క్స్ నిర్మాణ భాగస్వామి. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి రెడ్డి గునుపాటి, సురేష్ వర్మ .ఎంతో కలిసి నిర్మించారు. నందిత శ్వేత, దివ్య పిళ్లై, రవీంద్ర విజయ్, అజయ్ ఘోష్, శ్రీ తేజ్, శ్రవణ్ రెడ్డి సినిమాలో ప్రధాన తారాగణం. నవంబర్ 17న తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలైంది. సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ లభించింది. మంచి వసూళ్లు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం సక్సెస్ మీట్ నిర్వహించారు. అగ్ర నిర్మాత, చిత్రాన్ని నైజాంలో పంపిణీ చేసిన 'దిల్' రాజు మాట్లాడుతూ" మనం చాలా మంది దర్శకులను చూశాం. కొంత మంది దర్శకులు ప్రేక్షకులకు నచ్చేలా తీర్చిదిద్దడానికి ట్రై చేస్తారు. కొందరు తాము అనుకున్నది చెప్పాలని ట్రై చేస్తారు. హిస్టరీలో బాలచందర్ గారు, వంశీ గారు, రామ్ గోపాల్ వర్మ గారు, కృష్ణవంశీ గారు వంటి దర్శకులు తాము అనుకున్న పాయింట్ చెప్పాలని ట్రై చేస్తారు. 'ఆర్ఎక్స్ 100' చూసినప్పుడు అజయ్ భూపతి భలే చేశాడని అనిపించింది. అప్పుడు కొత్త వాళ్ళతో ఒక అద్భుతమైన సక్సెస్ అందుకున్నాడు. 'ఆర్ఎక్స్ 100'తో పేరు తెచ్చుకున్నాడు. రెండో సినిమా 'మహా సముద్రం' తీశాడు. మూడో సినిమా కొత్తవాళ్ళతో చేస్తున్నాడని తెలిసి 'అజయ్... ఏం చేస్తున్నావ్' అని అడిగా. 'మంగళవారం' పోస్టర్ పంపించాడు. అది నాకు ఆసక్తిగా అనిపించింది. 'సార్... మీరు అరగంట టైం ఇస్తే కథ చెబుతా' అన్నాడు. కథ విన్నా. అప్పుడు షూటింగుకు వెళ్లబోతున్నాడు. కొత్తగా ట్రై చేస్తున్నావని చెప్పా. నాకు ఈ కథ విన్నప్పుడు వంశీ గారి 'అన్వేషణ' గుర్తుకు వచ్చింది. ఆ సినిమా ఎలా ఎంజాయ్ చేశానో... కథ విన్నప్పుడు అలా ఎంజాయ్ చేశా. ముందుకు వెళ్ళమని చెప్పా. అప్పుడు స్వాతిగారు ప్రొడ్యూస్ చేస్తున్నారని చెప్పాడు. తాను అనుకున్నది వచ్చే వరకు ఆర్టిస్టులు, టెక్నీషియన్లను వదిలిపెట్టి ఉండదు. కథ నచ్చడంతో నైజాం తీసుకున్నా. ప్రీమియర్లు వేయాలని అనుకున్నట్లు చెప్పారు. 'ముందు నాకు చూపించండి. బావుంటే ఓకే. ఒకవేళ మిస్ ఫైర్ అయితే కష్టం' అన్నాను. బుధవారం ఉదయం షో వేశారు. కథ నాకు తెలిసినా సాధారణ ప్రేక్షకుడిలా చూశా. ఇంటర్వెల్ అవ్వగానే ఆసక్తిగా ఉందని చెప్పా. సెకండాఫ్ ఫస్ట్ 20 నిమిషాలు 'వావ్' అనిపించాడు. 'అరుంధతి' సినిమా ఇక్కడే చూశా. అప్పుడు ఏదైతే ఫీల్ కలిగిందో... అలా అనిపించింది. ప్రీ క్లైమాక్స్ నుంచి ఒక్కో పార్ట్ రివీల్ చేస్తూ వచ్చాడు. ఈ రోజు ప్రేక్షకులు సినిమా బావుందని అనడానికి కారణం క్లైమాక్స్, ఆ ట్విస్టులు. ఈ సినిమా సక్సెస్ క్రెడిట్ దర్శకుడికి ఇవ్వాలి. కొత్తవాళ్లతో, కొత్త నిర్మాతలతో సినిమా చేయడం అంత ఈజీ కాదు. కథ విన్నప్పుడు, సినిమా చూసినప్పుడు ఏం ఫీల్ అయ్యానో... ఇప్పుడు ప్రేక్షకులు చెప్పినప్పుడు కూడా అదే ఫీల్ అయ్యా. తొలి సినిమాతో సక్సెస్ అందుకున్న నిర్మాత స్వాతి గారికి కంగ్రాట్స్. ఈ సినిమా నైజాంలో శుక్రవారం ఉదయం 18 లక్షలు, మ్యాట్నీ 20 లక్షలు, ఈ రోజు ఉదయం 15 లక్షలు, మ్యాట్నీ 25 లక్షల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. మౌత్ టాక్ ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని చెప్పడానికి ఇదే సాక్ష్యం. బలగం, బేబీ, సామజవరగమన, ఇప్పుడీ 'మంగళవారం' విజయాలు ఉదాహరణ. ఇది ఆగే సినిమా కాదు... ఇంకా పెద్ద సినిమా అవుతుంది" అని చెప్పారు. దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ "సినిమా చిత్రీకరణ పూర్తి చేసి, పబ్లిసిటీ స్టార్ట్ చేసినప్పటి నుంచి నాకు 'ఆర్ఎక్స్ 100' వైబ్స్ కనిపించాయి. ట్రైలర్ పెద్ద హిట్ అయ్యింది.

## చే సెన్సార్ పూర్తి



క్యూబా పోరాటయోధుడు చేగువేరా జీవిత చరిత్ర ఆధారంగా తెలుగులో రూపొం దుతున్న మూవీ చే. లాంగ్ లైవ్ అనేది ట్యాగ్ లైన్. నవ ఉదయం సమర్పణలో నేచర్ ఆర్ట్స్ బ్యానర్పై బీఆర్ సభావత్ నాయక్ టైటిల్ రోల్ పోషిస్తూ, దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా సెన్సార్ పూర్తి చేసుకుంది..ఈ చిత్రాన్ని వీక్షించిన సెన్సార్ సభ్యులు యు/ ఎ సర్టిఫికెట్ జారీ చేశారు.. క్యూబా తరువాత ప్రపంచంలోనే తొలిసారి భారతీయ చిత్ర పరిశ్రమలో రూపొందుతున్న చేగు వేరా బయోపిక్ ఇది. సూర్య, బాబు, దేవేంద్ర సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీలో లావణ్య సమీరా, పూల సిద్దేశ్వర్, కార్తీక్ నూనె, వినోద్, పసల ఉమా మహేశ్వర్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. రవిశంకర్ సంగీతం అందిస్తున్నారు. ఇటీవలే చేగువేరా కూతురు డాక్టర్ అలైదా గువేరా ఈమూవీ ఫస్ట్ లుక్కు, లేటేస్ట్గా రిలీజైన టీజర్, ట్రైలర్స్కు మంచి రెస్పాన్స్ వచ్చింది.

## అగ్లీ స్టోరీగా టైటిల్ ఖరారు



లక్కీ మీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్ గారు కొత్త సినిమాలని ప్రేక్షకులకు అందివ్వడంలో మొదటి వరుసలో ఉంటారు. సినిమా చూపిస్త మామ, మేము వయసుకు వచ్చాం, హుషారు లాంటి యూత్ ఫుల్ ఎంటర్ టెయినర్స్ ని నిర్మించిన బెక్కెం వేణుగోపాల్ గారు నూతన దర్శకుడు ప్రణవ స్వరూప్ చెప్పిన కథ నచ్చడంతో రియా జియా ప్రొడక్షన్స్ అనే కొత్త బ్యానర్ తో కలసి ఒక రొమాంటిక్ థ్రిల్లర్ ని నిర్మిస్తున్నారు. అందరికి సుపరిచితుడు అయిన నందు హీరో గా నటించగా ఉయ్యాల జంపాల సినిమా తో తెలుగు తెరకి పరిచయమై సినిమా చూపిస్త మావ లాంటి చిత్రాలతో తన నటనతో తెలుగు ప్రేక్షకుల మెప్పు పొందిన అవికా గోర్ ఈ చిత్రం లో ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఎంతో మంది కొత్త దర్శకులని పరిచయం చేసిన బెక్కెం వేణుగోపాల్ గారు ఈ చిత్రం ద్వారా తెలుగు ప్రేక్షకులకి ప్రణవ స్వరూప్ అనే నూతన దర్శకుడిని పరిచయం చేస్తున్నారు. ఈ కథ గురించి బెక్కెం వేణుగోపాల్ గారు మాట్లాడుతూ ఈ కథ విభిన్నమైన పాత్రలతో ఆద్యంతం ప్రేక్షకులని కట్టిపడేసేలా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఈ రోజు టైటిల్ లాంచ్ జరగగా ఈ చిత్రానికి అగ్లీ స్టోరీ అని టైటిల్ ని నిర్ణయించారు.

## హీరో కార్తీక్ రాజు హస్తినాపురం



యంగ్ హీరో కార్తీక్ రాజు ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. అథర్వ రిలీజ్కు సిద్దంగా ఉండగానే.. మరో చిత్రాన్ని పట్టాలెక్కించారు. అథర్వ ప్రమోషన్స్ చేస్తూ కొత్త ప్రాజెక్టులతో బిజీ అవుతున్నారు. కాసు క్రియేషన్స్ బ్యానర్ మీద కాసు రమేష్ నిర్మిస్తున్న హస్తినాపురం అనే చిత్రంలో కార్తీక్ రాజు నటిస్తున్నారు. ఈ చిత్రానికి రాజా గండ్రోతు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ తాజాగా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. ఫిల్మ్ నగర్ దైవసన్నిధానంలో ఈ మూవీని ప్రారంభించారు. తొలి సన్నివేశానికి భీమనేని శ్రీనివాస రావు క్లాప్ కొట్టగా.. ప్రముఖ నిర్మాత వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ప్రముఖ దర్శకుడు వి.ఎన్.ఆదిత్య స్క్రిప్ట్ అందజేశారు. ఈ మూవీ ప్రారంభోత్సవంలో దర్శక నిర్మాతలు హీరో మాట్లాడారు. తమ ఆనందాన్ని పంచుకున్నారు. నిర్మాత కాసు రమేష్ మాట్లాడుతూ.. కార్తీక్ రాజు వద్ద మేకప్ మెన్, మేనేజర్గా ఉండేవాడ్ని. ఆయన నన్ను నిర్మాతను చేశారు. మా డైరెక్టర్ రాజా వివి వినాయక్ వద్ద అసిస్టెంట్గా పని చేశారు. కథలో దమ్ముంది కాబట్టే నిర్మిస్తున్నాం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.